
Issued on 24—8—1957



THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

DEBATES

OFFICIAL REPORT

THURSDAY, the 8th MARCH, 1956.

VOLUME III — No. 4.

CONTENTS

PRINTED BY DALTON & COMPANY, MADRAS
FOR THE SUPERINTENDENT, GOVERNMENT PRESS,
ANDHRA STATE, KURNOOL.

1957

Price 6 annas.

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

Thursday, the 8th March, 1956.

The House met in the Assembly Hall, Kurnool at half past eight of the clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

I. QUESTIONS AND ANSWERS.

STARRED QUESTIONS.

Starting of VII Form in the Royachoti High School.

468—

* 739 Q.—Sri Y. ADINARAYANA REDDI :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether there are any proposals to start VII Form in the Royachoti High School ; and

(b) if so, when ?

The Hon. Dr. B. GOPALA REDDI :—

(a) The answer is in the negative.

(b) Does not arise.

Refund of irregular recoveries to the teachers.

469—

* 562 Q.—Sri ANAGANI BHAGAVANTHA RAO:—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether any representation was made to the Government through the Special Officer, District Board, Guntur for implementing the G.O. Ms. No. 1085, dated 7th September, 1954 in respect of the refund of irregular recoveries if any, to the teachers ; and

(b) if so, the action taken thereon ?

The Hon. Dr. B. GOPALA REDDI :—

(a) The answer is in the negative.

(b) Does not arise.

SRI A. BHAGAVANTA RAO:—ఇప్పుడు గుంటూరు Special Officer గారికి స్వయముగా Representation, Memorandm పంపించితే దానిమీద నాకు endorsement వచ్చింది. Irregular recoveries గురించి verify చెయ్యగానే మీకు తెలియచేస్తామన్నారు. మీరు ఏమీ లేదంటున్నారు. verify చేసి చెబుతారు.

THE HON. DR. B. GOPALA REDDI:—District Board చేస్తుంది. They are looking into the matter evidently. Therefore there is nothing that we can do at this Stage.

Sub-Treasury in Guntakal.

472—

* 647 Q.—Sri M. RAJARAM :—Will the Hon. the Minister for Revenue be pleased to state :

(a) whether the Government have received any representation recently for opening a sub-treasury in Guntakal, Anantapur District ; and

(b) if so, the action taken thereon ?

The Hon. Sri K. CHANDRAMOULI :—

(a) The answer is in the affirmative.

(b) The matter is separately under the consideration of the Government.

Sri S. NARAYANAPPA :—ఈ విషయము ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారని చెప్పినారు. అయితే ఎంతకాలములో దానిని Finalise చేసి వెంటనే సదుపాయము మంత్రిగారు కలుగచేస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—సాధ్యమైనంత త్వరలో దానిని చెయ్యడానికి ఆలోచనలు జరుగుతున్నవి.

Andhra Veterinary College, Guntur.

473—

* 699 Q.—Sri N. C. SESHADRI :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether there is a proposal to locate the Andhra Veterinary College at Guntur permanently ;

(b) if so, the reasons therefor ; and

(c) the cost of establishing the same on a permanent footing ?

The Hon. Dr. B. GOPALA REDDI :—

(a), (b) and (c) The question of permanent location of the College is under consideration. An estimate of cost can be worked out only after a decision is reached in the matter.

SRI VAVILALA GOPALA KRISHNAYYA :—ఇప్పుడు గుంటూరు twon కు అనుకుని Medical College ఉన్నది. వారికి కూడా మెడికలు సౌకర్యములు కావలెను. కనుక గుంటూరులోనే ఏర్పాటుచేయడము మంచిది.

THE HON. DR. B. GOPALA REDDI :—వెటర్నరీ కాలేజీకే కాదు. అందరికి మెడికలు ఫెసిలిటీసు కావలసినది. వెటర్నరీ కాలేజీ మెడికలు కాలేజీ దగ్గరనే ఉండవలసిన పనిలేదు. Point ఏమిటంటే ఉన్నవారికి ఇవ్వవలెనా, లేనివారికి ఇవ్వవలెనా అని ఆలోచిస్తున్నాము.

SRI PILLALAMARRI VENKATESWARLU :—మీ పాలిసీ వున్నవారికి ఇచ్చేదా లేనివారికి ఇచ్చేదా ?

THE HON. DR. B. GOPALA REDDI :—మా policy లేనివారికి ఇచ్చేదికదా ?

Direct recruitment of District Educational Officers in the Education Department.

474—

* 862 Q,—Sri P. GUNNAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state :

whether the Government propose to introduce direct recruitment of District Educational Officers in Education Department ?

The Hon. Dr. B. GOPALA REDDI :—

The rules in force provide for direct recruitment to the posts of District Educational Officers.

SRI P. GUNNAYYA :—చాలా మంది B.A లు, M.A లు చదువుకున్నవారు యువకులు ఉన్నారు. వారికి Direct గా D.E.O లుగా వెయ్యడానికి ప్రభుత్వము ఆలోచించవలెనని నా ఉద్దేశము.

THE HON. DR. B. GOPALA REDDI :—D.E.Oలు మాత్రే ఏమి. చదువుకున్నవారికి కలక్టరు, డిప్యూటి కలక్టరు ఇవ్వవచ్చును. D.E.O లు అని ఎందుకు అడుగుతున్నారు. ఉన్న Rules ప్రకారము Direct Recruitment చేసుకునే అవకాశము ఉన్నది గాని 1952 సంవత్సరంనుంచి మనము direct recruitment చెయ్యలేదు.

Betterment levy under Nagarjunasagar Project and Tungabhadra Project.

475—

* 646 Q.—Sri P. RAJAGOPAL NAIDU :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

the probable amount of betterment levy that is expected under (1) Nagarjunasagar Project, and (2) Tungabhadra Project ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

Betterment fee of Rs. 4,461·00 lakhs on Nagarjunasagar Project and Rs. 564·82 lakhs on Tungabhadra Project is expected to be realised on the ultimate ayacut of the respective projects. The betterment fee will depend on the market value of the land on the date of completion of the Project, and this cannot be accurately estimated now.

SRI E. AYYAPU REDDI :—In how many years does the Government expect to realise this amount.

THE HON. SRI N. SANJEEVA REDDI :—Let us hope to realise it in 20 years.

SRI S. VEMAYYA :—ఈ Betterment Tax ఎకరానికి ఎంత పడుతుంది.

THE HON. SRI N. SANJEEVA REDDI :—అది ధరలపైన ఆధార పడుతుంది అని చెప్పెను. భూమి ధరనుబట్టి పెరుగుతుంది. ఇప్పుడు చెప్పలేము.

Railway and general roads from Macherla to Nagarjunasagar dam site.

476—

* 600 Q.—Sri M. NAGI REDDI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) the total extent of land acquired from the ryots for constructing the railway road and general road from Macherla to Nagarjunasagar dam site ;

(b) the total amount of compensation and the basis on which it was calculated and paid to the ryots concerned ; and

(c) whether there is any proposal to sanction Government Banzars to the poor ryots whose lands were taken in return to the lands acquired by the Government ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) An extent of 79 acres 19 cent is now covered by acquisition proceedings.

(b) The approximate amount of compensation will be Rs. 48,000 calculated with reference to rules under Land Acquisition Act.

(c) There is no such proposal at present. But any request made by the poor ryots for grant of land in lieu of lands acquired will be considered on merits.

SRI M. NAGI REDDI :—ఈ నాగార్జునసాగరు ప్రాజెక్టులు Railway Road జనరల్ రోడ్డుక్రింద తీసుకున్న భూముల తాలూకు రైతులుగా ఉన్నవాళ్ల పల్లి గ్రామస్థులు వారికి ప్రత్యామ్నాయముగా కండ్లకుండ ఫారెస్టు భూములు ఇవ్వవని అడిగినట్లు తెలుస్తుంది. దాని విషయము ఆలోచిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—పిటుషన్లు పంపితే మెరిట్సుమీద ఎక్జామిను చేస్తారు అని చెప్పేము. పరిశీలన చేస్తున్నారు.

[8th March 1956

SRI M. NAGI REDDI :—ఇప్పుడు వేస్తున్న రైల్వేలైను క్రింద కొన్ని బావులు కూడా మునిగిపోతవి. తొందరగా వెయ్యాలని బావులమీద కూడా రోడ్డు వేస్తున్నారు. బావులకు ఎస్టిమేట్సు తయారుచేసి వాటి cost కట్టకపోతే రేపు బావులు పూడిపోయిన తరువాత తెలియదు. కనుక compensation ఇచ్చేటప్పుడు పేచీ వస్తుంది. కాబట్టి వెంటనే ఆ బావులకు, పొలాలకు estimates తయారు చేయించవలయును. ఇంజనీరింగు Department కు ఆర్డర్లు ఇస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—బావులలో railway line వేస్తారని నాకు తెలియదు. వేసేటప్పుడు తప్పకుండా పరిశీలనచేసి ఇంత ఖరీదని అంచనా వేసిన తరువాతనే వారు తీసుకొంటారు అనుకొంటాను. పూడ్చేసి పది రూపాయిలు ఇస్తే రైతుకు నష్టం కల్గుతుంది. అలాంటిది ఏమైనా ఉంటే న్యాయమైన compensation ఇవ్వాలని, ముందుగా పరిశీలనచేసి దానిని పూడ్చవలసినదిగా చెబుతాము.

Resignation of the Secretary of the Land Reforms Committee.

477—

*573 Q.—Sri VAVILALA GOPALAKRISHNAYYA:—Will the Hon. the Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that Sri Sayana, the Secretary of the Land Reforms Committee has resigned; and

(b) if so, why ?

The Hon. Sri K. CHANDRAMOULI :—

(a) The answer is in the affirmative.

(b) He resigned because of personal reasons.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—శ్రీ సాయనాగారి land reforms policy కిన్నీ Government land reforms policy కిన్నీ వ్యతిరేకం వచ్చిందని వారు ఆస్థానంలో ఉండినట్లయితే తమ విధానాన్ని implement చేస్తారేమో దీంట్లో అనేఉద్దేశంతో వారిని వెళ్ళిపొమ్మని చెప్పినట్లగుపిస్తుంది. అది నిజమా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఆ అభిప్రాయం గౌరవనీయులగు మెంబర్సు ఎవరికైనా వున్నదేమో ? అదిమాత్రం కారణం కాదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—శ్రీ సాయనా గారు land reforms మీద ఒక పుస్తకం వ్రాశారు. ఆ పుస్తకంలో ఉన్నటువంటి policy కిన్ని Government అమలు జరుపబోతున్న policy కి తీవ్రమైన భేధం ఉంది గనుక వారు ఉండడంవల్ల నష్టం వుందనుకొని, వారిని resignation ఇవ్వమని అడిగారని, అందువల్ల విధిలేక ఆయన resignations ఇచ్చారని తెలుస్తున్నది. అది ఎంతవరకు యదార్థం?

THE HON. SRI K. CHANDRAMOULI :—గౌరవనీయ సభ్యులకు దీనికి ఆధారంలేదని చెప్పి గట్టిగా చెప్పుతున్నాను సభ్యులకు. శ్రీ సాయనా గారిని రాజీనామా యివ్వమని గవర్నమెంటు అడగ నేలేదు అడగలేదు.

SRI E. AYYAPU REDDI :—గౌరవసభ్యులు గవర్నమెంటు జరుపబోయే విధానానికీ, శ్రీ సాయనాగారు వ్రాసినటువంటి పుస్తకంలో ఉన్నటువంటి విధానానికి వ్యతిరేకంగా వున్నవని చెప్పుతూ ప్రశ్నించారు. గవర్నమెంటు విధానం అంటూ ఒకటి ఏర్పాటు అయిందా?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇంతవరకు ఆ రిపోర్టు మాత్రం వచ్చింది. అది విచారణలో వుంది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, ఇది జరిగింది popular ministry ఉన్నప్పుడు కాదు. గవర్నరుగారు ఉన్నప్పుడు జరిగింది. అందువల్ల మీకేమన్నా తెలుసునా అని అడుగుతున్నాను. ఇప్పుడున్నటువంటి గవర్నమెంటుకి యిందులో బాధ్యత కూడా లేదని నాకు తెలుసును.

Mr. SPEAKER :—But we cannot dictate an answer to the Government.

THE HON. SRI K. CHANDRAMOULI :—గౌరవసభ్యులు తప్పు అభిప్రాయం చెప్పుతున్నప్పుడు దానిని నమ్మనండీ. దానికి ఎవిడెన్సు చూపించాలి. అదికాక ఈ కమిటీ అధ్యక్షులనుకూడా గవర్నరుగారే స్వయంగా పిలిపించి మాట్లాడారు. వారు గవర్నరుగారు తీసుకొన్న చర్యను చాలా appreciate చేశారు.

SRI G. NARASIMHA MURTY :—గోపాలకృష్ణయ్యగారు చెప్పిన దాంట్లో గవర్నమెంటు విధానానికిన్ని శ్రీ సాయనావ్రాసిన రిపోర్టుకిన్ని వైరుధ్యంగా ఉన్న మూలంగా వారినేమో రిజైను చెయ్యమన్నారు అని చెప్పారు. గవర్నమెంటు ఏమైనా ఒకవిధానం నిర్ణయించుకొన్నట్లు శ్రీ వావిలాలగారికి తెలియపరచారా ?

[8th March 1956

Mr. SPEAKER :—సభ్యులు సభ్యులకు questions వేసుకోడానికి అవకాశంలేదు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Point of order, Sir, ప్రయివేటు మెంబర్సును question చెయ్యటానిక్కి పార్లమెంటు, proceedings లో ఒక అవకాశంవుంది.

MR. SPEAKER :—మనం ఆరూల్సు పెట్టుకోలేదు.

SRI S. VEMAYYA :—వీరు resign చెయ్యడంలో un-conditional గా చేసినట్లే ప్రభుత్వం చెప్తుతుందిప్పుడు.

THE HON. SRI K. CHANDRAMOULI :—Conditions ఏమీలేవే?

SRI PILLALAMARRI VENKATESWARLU :—గవర్నమెంటుకు విధానంఅంటూ ఏమీ లేకపోవడంవల్ల ఈ ప్రశ్నలన్నీ వస్తుంది గనుక, ఉన్నవిధానం ఏమన్నాఉంటే ప్రకటిస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—గవర్నమెంటుకి విధానం అనేది ఉంటూనే వుంటుంటుంది. అయితే అది అవసరంవస్తే ప్రకటిస్తాం. రిపోర్టు వచ్చినతర్వాత దానిని విచారించి ఏదైనాచేస్తాం.

Board of Secondary Education in the State.

478—

* 406 Q.—Sri S. VEMAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) the names of the members of the Board of Secondary Education in the State now ; and

(b) how long the Board will be continued with the present members ?

The Hon. Dr. B. GOPALA REDDI :—

(a) and (b) A* statement is placed on the table of the House.

---

* Vide appendix at page 112 infra.

8th March 1956]

SRI S. VEMAYYA :—ఈ statement లో అందరుకూడా అధికారులుగా కనబడుతున్నారు. అనధికారులను, కొంతమంది విద్యావేత్తలను ఈ కమిటీలో చేర్పించేదానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా?

THE HON. DR. B. GOPALA REDDI .—అనధికారులు యీ బోర్డును దూరంగా ఉంటేనే మంచిదని ప్రభుత్వం యొక్క అభిప్రాయం.

Reduction of the excise duty on country tobacco.

479—

* 611 Q.—Sri M. NAGI REDDI :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government have recommended to the Central Government to reduce the excise duty on the country tobacco ; and

(b) whether the Government have recommended to the Central Government to increase the amount of country tobacco for personal consumption free of excise duty to the tobacco growers ?

The Hon. Dr. B. GOPALA REDDI :—

(a) Yes.

(b) No.

SRI M. NAGI REDDI :—Personal consumption నిమిత్తం వదిలేటటువంటి పొగాకు చాలా తక్కువగా ఉంటుంది. చాలా పెద్దకుటుంబాలుగా ఉన్నట్టి వాళ్లకుకూడాను నూరువౌన్లు మేక్సిమం పెట్టి, ఎవరికిగూడా సాధారణంగా నూరువౌన్లు వదలరు. చాలా తక్కువే వదలుతుంటారు. అందువలన ఆ యింట్లో త్రాగేటటువంటివాళ్ల జనాభానుబట్టి వాళ్లు పండించుకొన్న పొగాకుమీద వాళ్ల స్వంతానికి సరిపోయే పొగాకు పన్నులులేకుండా వదిలేటట్లు ప్రభుత్వం యేమైనా చర్యలు తీసుకొంటుందా ?

THE HON. DR. B. GOPALA REDDI :— Excise duty కట్టి వాళ్ల ఉపయోగానికి వాళ్లు ఎంతకావాలన్నా తీసుకోవచ్చు.

SRI M. NAGI REDDI :—Duty కట్టితే, దానికి ప్రశ్నేవ్రాయాల్సినటువంటి అవుసరంలేదు. ప్రభుత్వం recommend చెయ్యాల్సినటువంటి అవుసరం

కూడాలేదు. కాబట్టి డ్యూటీలులేకుండా వాళ్ల స్వంత ఉపయోగానికి, స్వంతంగా పండించుకొన్నది. త్రాగడానికి అవకాశం కల్పిస్తారా అని ? (No answer).

SRI M. NAGESWARA RAO :—అధ్యక్షా, ఈ మధ్యనే Central Government వారు Expert Committee on Tobacco Excise ని నియమించారు. దాంట్లో personal consumption కు ఎంతకావాలో వివిధ రాష్ట్రాల పరిస్థితులన్నిటినీ గూడా గమనించి ఈ మధ్యనే Questionnaire కూడా తయారు చేసారు. ఆ personal consumption కు యిచ్చే పొగాకుకు exemption ఇప్పటికే ఉన్నది. ఇంకా సరిఅయిన పద్ధతుల్లో దానిని అమలుజరుపాలని కేంద్రం వారు ప్రయత్నిస్తున్నట్లు మన ప్రభుత్వానికి తెలుసునని నా నమ్మకము.

THE HON. Dr. B. GOPALA REDDI :—ప్రభుత్వానికి తెలుసును. మన నాగేశ్వరరావుగారు ఆ కమిటీలో సభ్యుడుగనుక వారికి ఇంకా ఎక్కువ తెలుసును.

Savings due to the integration of Prohibition Department with the Police Department.

480—

* 815 Q.—Sri T. G. THIMMAIAH SETTY :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) the expected amount of saving due to the integration of Prohibition Department with Police Department ; and

(b) whether the Government propose to supply Jeeps to each Circle Inspector of Police for expeditious working in detecting Prohibition cases ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) No saving in expenditure is expected.

(b) The answer is in the negative.

Sri PRAGADA KOTAIAH :—ఈ రెండుశాఖలూ కలపడంతో prohibition department లో ఇంతవరకు sub-inspectors గా పని చేస్తున్నటువంటి వాళ్లను చాలామందిని రివర్టుచేసారని తెలుస్తుంది. అది ఎంతవరకు యదార్థం. దానినిగురించి ప్రభుత్వం మళ్ళా సవరణ చేయడానికి పూనుకొంటుందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—రివర్టు చేసినమాట నిజమే. కాని ఇంతమందిని రివర్టుచేసారని సంఖ్య చెప్పలేను. Prohibition Department లోని Sub-Inspectors ల నందరినీ police sub-inspectors గా తీసుకోలేదు. ఎందుకంటే అక్కడఅంతా acting men గా ఉండిరి. Prohibition department లో ఈ 10 యేండ్లుగా ఎవ్వరికి permanency యివ్వలేదు. అందరిని temporary acting గా, ట్రెయినింగు లేకుండా పెట్టుకొనిఉంది. వాళ్లను పోలీసు డిపార్టుమెంటులో Sub-Inspectors ని చెయ్యడం impossible అవుతుంది మరి. వారికి ట్రైనింగు యివ్వాలి. ఎక్కువ వయస్సువారుండ వచ్చును. ఈలాంటి ఇబ్బందులవల్ల అందరిని తీసుకోలేదు. Fit గా వున్నవాళ్లను suitable గా ఉన్నవాళ్లను తీసుకొన్నారు. మిగిలినవాళ్లనందరిని revert చేసారు. Head-constables గానో మరోరకంగా యేదో సర్దుబాటు చేసినప్పటికి కూడా యింకా మిగిలినారు. వాళ్లను excise department లోనే continue చేస్తున్నాం. మనం Hyderabad కు పోతే అక్కడ excise department ఉంది. కొబట్టి వీళ్లు అక్కడ పనికివస్తారేమో చూస్తాం. ఉద్యోగాలు తీసేసి మాత్రం ఇంటికి ఎవరిని పంపలేదు.

SRI PRAGADA KOTAIAH :—Excise Department లో ఉన్నవారికంటే జూనియర్సునే పోలీసుడిపార్టుమెంటులో Sub-Inspectors గాను circle inspectors గాను contiune చేస్తారు. Police department ఉన్న జూనియర్సుకన్నా ఎక్కువ సర్వీసుఉన్నటువంటి ఈ excise departmen, వారిని revert చేసారనేదే ప్రస్తుత విషయం. కొబట్టి దీనినేమైనా సవరించే దానికి ప్రయత్నంచేస్తారా ? వారికి కావలసినటువంటి ట్రైనింగుకూడా పూర్వమే పొందారంటున్నారు.

THE HON. SRI N. SANJEEVA REDDI :—వారు పోలీసు డిపార్టుమెంటులో ట్రెయినింగు పొందలేదండీ. Police department training వేరు. ప్రొహిబిషన్ డిపార్టుమెంటులో seniors గా ఉండవచ్చునుగానీ, police department test లూ చట్టాలు, వగైరాలన్నీ లేవుగదా వారికి. ఇది అందరికీ తెలిసిన విషయమే. రివెర్టుచేసినా ఎంచేసినావారి pay మాత్రం touch కాదు. వాళ్ల personal pay ఒక్క అణాకూడా తగ్గించకుండా అట్లానే pay చేస్తు న్నాము. ఇది ఎట్లా సర్దుకోవలాఅనేది దీర్ఘంగా ఆలోచించి, ఒకటి రెండు తూరులు Officers అందరు meet అయి ఏదో సర్దుబాటుచేస్తున్నాం. నేను చెప్పినట్లు excise department పద్దు వచ్చినప్పుడు ఈలాంటి అవక తవకలు యేదైనా కొన్నిఉంటె సర్దుకోవడానికి వీలుఅవుతుంది.

SRI P. RAMACHARULU :—అధ్యక్షా, ఈ prohibition gazetted officers 21 మంది పోలీసు డిపార్టుమెంటులో తీసుకోవడానికి వీలులేనటువంటివాళ్లు, రాజీనామా యివ్వమంటే రాజీనామా యివ్వకుండా వుండేటటువంటి వాళ్లు, retire కమ్మంటే retire కాకుండా ఉండేటటువంటివాళ్లు, ఊరికే పని లేకుండాఉండినట్లు నాకు తెలుస్తున్నది. అటువంటి వాళ్లను ఇంకేదైయినా department లో చేర్చుకుంటే ఈ వృథాఖర్చులు పోతుందని నా అభిప్రాయం. ఈ విషయమై government వారిని వేరే డిపార్టుమెంటులో పెట్టి ఖర్చును తగ్గించే దానికి ప్రయత్నంచేస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—రామాచారిగారు చెప్పింది 22 correct గా అవునో కాదో తెలియదు. కొంతమంది మాత్రం సీనియర్ ఆఫీసర్సు ఉన్నారే 50 ఏండ్లుదాటి నటువంటివాండ్లు, వాళ్లను ఈ ప్రొద్దు పోలీసు డిపార్టుమెంటులో తీసుకొని గోడలు దూకమంటే దూకలేరు. ఆ ఉద్దేశంతో ఎవరైనా రిటైరయితే proportionate pension యిచ్చి పంపిస్తామని అనుకున్నాము. రామాచారిగారు సూచించినట్లుగా ఆ ఆఫీసర్లను, Sales tax department లో absorb చేసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తూఉంది, దానికిగాను ప్రభుత్వం ఒక official committee ని యేర్పాటుచేసింది. వీళ్లను ఎట్లా absorb చేయడానికి వీలవుతుంది, ఏ department కు తీసుకోవడానికి వీలుంటుంది, అని ఆ కమిటీ వారు ఆలోచిస్తున్నారు. తప్పకుండా గవర్నమెంటుకు వృథా కాకుండా వీళ్లను ఎక్కడైనా absorb చేసుకోవడం, ఇంకా మిగిలినవారు ఎవరైనాఉంటే future excise department లో absorb చేసుకుంటాము.

THE HON. SRI A. B. NAGESWARA RAO.—గెజటెడ్ ఆఫీసర్సు మిగిలిపోయింది 9 మందే. ఆ 9 మంది excise department లో సూపర్ న్యూమెరరీసుగా ఉన్నారు. 31 వ మార్చిదాకా వారుంటారు. ఈ లోపుగా ప్రభుత్వంవారిని ఏ department లో absorb చేయాలనేది ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

SRI M. RAJARAM :—అధ్యక్షా, ఈ 10 సంవత్సరాలుగా temporary గా పనిచేస్తున్నటువంటి sub-inspectors circle inspectors ను కూడా కొంతమంది ఆ department లో పోదలచుకొన్నారు. వారికేమన్నా పోయేదానికి permission ఇస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—Police department లో తీసుకొన్నవారు అప్పుడే under training లో ఉన్నారు. ట్రైనింగు

జరుగుతుంది వాళ్లకు అలాంటివాళ్లను వేరే department లోకి పంపడం అవసరం. Police department కు పనికిరారనుకొన్న వాళ్లను ఇతర department లకు తీసుకొనడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Sri B. RAMI REDDI :—అధ్యక్షా, ఒక department ను మరొక department తో merge చెయ్యడంవల్ల ఆదాయం ఏమిరాబోతున్నారు. అదనంగా ఖర్చు ఏముంటో సెలవిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—అదనంగా ఖర్చు కూడా లేకుండా జాగ్రత్తగా చూచుకొంటున్నాము.

Sri B. SANKARAIAH :—Prohibition department ను ఈ police department లో తీసుకొన్నందువల్ల గీతకార్మికుల మామూలు పనులు కూడా సాగకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తుంది. అటువంటి representation ప్రభుత్వానికి యేమైనా వచ్చిందా ? వస్తే దానిని గురించి ఏమి ఆలోచించారు.

THE HON. SRI N. SANJEEVA REDDI :—మాకు అలాంటి ఇబ్బందులేమీ తెలియలేదుగానీ ఇబ్బందులులేవే అని శంకరరెడ్డిగారు విచారపడు తున్నట్లు తోస్తుంది.

SRI P. VENKATASUBBAYYA:—ముందు prohibition department లోఉండి ఇప్పుడు police department లో merge చెయ్యడానికి వీల్లే నటువంటి కొంతమందిని ఖాళీగా పెట్టి జీతాలేమైనా యిస్తున్నారాండీ ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఖాళీగా పెట్టడం అనేదిలేదండీ. Excise department లో continue అవుతున్నారు. Excise department లో పనిఉందిగా మరి కొద్దిగా non-prohibition areas agency areas లో ఉన్నవి. తర్వాత యింకా distillery వగైరా కార్యక్రమా లున్నవి. వాళ్లకు తగినంతపని ఉందని నేను చెప్పలేనుగానీ, పనియేమో ఉంది. Regular excise department లో ఉన్నారు.

Casual leave to the village servants in the State.

481—

* 901 Q.—Sri S. VEMAYYA :—Will the Hon. the Minister for Revenue be pleased to state :

whether there is any provision in the existing rules to the effect that the village servants can avail themselves of the casual leave in the State now ?

The Hon. Sri K. CHANDRAMOULI :—

The answer is in the affirmative.

Village officers (including village servants) are permitted to avail of a maximum period of 15 days casual leave in a year provided that not more than 5 days, casual leave is availed of at a time.

SRI S. VEMAYYA :—ప్రస్తుతం village servants కు casual leave అనేక గ్రామాలలో ఇవ్వడంలేదు. సర్క్యులర్లు పంపి అవి అమలుజరిగేట్లు చూస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—గవర్న మెంటు ఆర్డర్లున్నాయి. ఎక్కడైనా complaint ఉంటే తెలియచేస్తే బాగుంటుంది.

SRI M. NAGI REDDI :—అన్ని department లో ఇచ్చినట్లే village officers కు sickleave జీతముమీద సెలవు యివ్వడానికి ఆలోచించారా?

THE HON. Sri K. CHANDRAMOULI :—వాళ్లకు casual leave ఇస్తున్నారా లేదా అనేది ప్రశ్న.

Mr. SPEAKER :—They are not whole time servants.

SRI P. NARASIMHAPPA RAO :—వారు wholetime servants కారుకదా. వారికి casual leave ఇచ్చేఉద్దేశం ఉన్నదా? ఇస్తే wholetime workers మాదిరిగా జీతం ఎక్కువ ఎందుకు ఇవ్వకూడదు?

THE HON. SRI K. CHANDRAMOULI :—Casual leave ఇవ్వవచ్చునని చెప్పాను.

MR. SPEAKER :—వేరేప్రశ్న వేస్తే చెబుతారు.

Power to Rajampet Taluk.

482—

* 369 Q.—Sri P. PARTHASARATHY and Sri P. VENKATASUBBAYYA:—Will the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) when power will be supplied to Rajampet Taluk, Cuddapah ;

8th March 1956]

(b) whether schemes for extension to Chitvel and Obili firkas are ready; and

(c) if so, whether they also could be given power simultaneously?

The Hon. Sri G. LATCHANNA :—

(a) Supply has already been given.

(b) The scheme for extension to Chitvel firka was investigated during the third quarter of 1955–56 and found unremunerative. The scheme for extension of Obili firka will be investigated in the fourth quarter of 1955–56.

(c) Does not arise in view of answer to clause (b).

ఎ. ఇదివరకే సప్లయిచేయడం జరిగింది.

బి. 1955—56 సంవత్సరం మూడో భాగంలో చిట్వేలు ఫిర్కా విస్తరణ పథకం పరిశీలన చేయబడి లాభదాయకం కాదని నిర్ణయించబడింది. పోతే ఓబిలి ఫిర్కా విస్తరణ పథకం 1955—56 నాల్గవ (చివరి) భాగంలో పరిశీలింప బడుతుంది.

సి. బి క్లాజు సమాధానం మూలంగా, యింత ఈ ప్రశ్న ఉదయించదు.

SRI P. VENKATASUBBAYYA :—ఈ ఫిర్కాలకు స్కీము చివరి భాగంలో పరిశీలన చేయబడిందని అన్నారు. నూతన సంవత్సరంలో 2, 3 మాసాలు లోపుగా అమలుచేయడానికి చూస్తారా?

THE HON. SRI G. LATCHANNA :—ఈ స్కీము remunerative గా ఉన్నదని chief engineer గారు అంగీకరించి ప్రభుత్వానికి పంపవలసి యున్నది.

Single Teacher Schools in Anantapur District.

483—

* 484.—Sri N. C. SESHADRI :—Will the Hon. the Chief Minister be pleased to state:

(a) the number of Single Teacher Schools opened in Anantapur District during the period 31st March, 1955 to 1st October, 1955; and

(b) the number of them in Rayadrug taluk?

The Hon. Dr. B. GOPALA REDDI :—

(a) Forty.

(b) Five.

SRI N. C. SESHADRI :—ఈ Single Teachers Schoolsలో Rent Free Quarters, Furniture అంతా Villagers ఇస్తున్నారు. కనీసం Black Boards అయినా District Board నుంచి supply చేయటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

THE HON. DR. B. GOPALA REDDI :—కొంత Government of India వారు grant ఇస్తున్నారు. Furniture క్రింద 200లు—మొత్తం 1000 మించకుండా ఇచ్చే వీలున్నది.

"An equipment grant of Rs. 200 is also given by the Government of India to each of the schools in the first year, subject to the condition that the total grant including the salary to the teacher to be allowed for a school will be limited to Rs. 1,000 a year."

SRI N. C. SESHADRI :—Grant ఉండవచ్చును కాని అనంతపురం జిల్లాలో black boards లేదు, furniture లేదు. ఆ విధంగా ఇవ్వడానికి జిల్లా బోర్డులకు ఆదేశిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ఇచ్చిన grants ను teachers ఉపయోగించడం లేదేమో. దానిని కూడా వాడుకుంటున్నారేమో !

SRI B. SANKARAIAH :—Single Teachers Schools Open చేసే చోట ప్రక్కన ఉండే స్కూల్సులో teachers ను ఉద్యోగులనుంచి తీసివేస్తున్నారు. అది ప్రభుత్వానికి తెలుసా? ఇకముందు single teachors schools పెడితే నిరుద్యోగానికి గురిఅయే teachers ను ఉద్యోగం ఇచ్చేట్లు చూస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ఈ స్కీము ఉద్దేశం Employment Oppor turities కలిగించాలనే, ఎవరిని తీసివేయాలనే ఉద్దేశం కాదు. ఎక్కడైనా నిరుపయోగంగా ఉండేవారిని మరొక దిక్కున పెట్టడానికి తీసివేసి ఉండవచ్చును

Sri S. RANGANATHA MUDALIAR :—We are told that there are two kinds of single teacher schools, one sanctioned by the Government of India and another

sanctioned under the local Government schemes. It is only that the schools coming under the local Government scheme that are required to equip themselves with furniture If so, would the Government be pleased to sanction some amount for these schools ?

The Hon. Dr. B. GOPALA REDDI :—So far as I know the entire scheme is given by the Government of India. In the first year 75 per cent of the grant is given by them. In the second year 50 per cent is given, in the th'rd year 25 per cent and in the fourth year entirely by the State Government. So, the entire scheme is sponsored by the Government of India and I do not think there are any State single teacher schools.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—State క్రింద నిర్వహింపబడే స్కూల్సుకూడా ఉన్నాయి. గుంటూరు జిల్లాలో, ఈ సంవత్సరమే 40 Schools ప్రారంభించారు. state Government ఇచ్చే grants క్రింద, Central Government ఇచ్చిన దాని క్రింద 100 schools రెండూ ఉన్నాయి. state school కు జిల్లాబోర్డుల furniture ఇస్తాయి, Central Government వాటి విషయంలో డబ్బువారిదే; appoint చేయడం మాత్రం వీరిది. ఈ చిక్కు పడుతున్నాము, సమగ్రంగా విచారణ చేస్తారా ?

The Hon. Dr. B. GOPALA REDDI :—I will certainly go into the question.

Tirupathi Devasthanams Committee.

484—

* 775 Q.—Sri Y. ADINARAYANA REDDI, Sri P. GOPALU REDDY and Sri S. NARAYANAPPA :—Will the Hon. the Minister for Revenue be pleased to state :

(a) the number of members in the Tirupathi Devasthanams Committee now ;

(b) the number of vacancies to be filled now ;

(c) whether the Government have any definite policy in nominating these members ;

(d) if so, what the policy is ; and

(e) when the vacancies are going to be filled ?

The Hon. Sri K. CHANDRAMOULI :—

(a) Six

(b) Five

(c) Yes.

(d) The members will be nominated according to the provision in Section 80 (3) (a) of the H. R. and C. E. Act.

(e) The matter is under active consideration of the Government.

SRI A. C. SUBBA REDDI :—వెంకట్రామయ్యగారిని Membersగా వేయవలసి వస్తోందని అందువల్ల ఆలస్యం అవుతోందని అంటున్నారు. ఎంతవరకు నిజం?

THE HON. SRI K. CHANDRAMOULI :—'ersonal Motives attribute చేయడం గౌరవ సభ్యునికి న్యాయం లేదు.

Thungabhadra Hydro Electric Power.

485—

* 475 Q.—Sri N. C. SESHADRI :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) when the first stage of the Thungabhadra Hydro Electric Power would be available for use in this State ; and

(b) the number of Kilowatts of Power that would be available at that stage ?

The Hon. Sri G. LATCHANNA :—(a) The first unit in the first stage is expected to be commissioned by about December, 1956 and three more units by April, 1957.

(b) Each of the above units will have a capacity of 9000 Kilowatts. 80 per cent of the capacity of the units installed as above will be available as and when they are commissioned.

ఎ. మొదటిదేశంలో మొదటి భాగం సుమారు 1956 డిశంబరునాటికి యివ్వబడుతుంది. యింకా మూడు భాగాలు 1957 ఏప్రిల్ నాటికి లభ్యమవుతుంది.

బి. ప్రతి భాగంలోను 9,600 కిలోవాట్ల శక్తి ఉంటుంది. ప్రారంభం జరుగగానే స్థాపితమైన యూనిట్లలో నూటికి 80 వంతుల విద్యుచ్ఛక్తి వినియోగానికి లభ్యమవుతుంది.

SRI N. C. SESHADRI :—మైసూరు ప్రభుత్వానికి ఆంధ్ర ప్రభుత్వానికి ఇది joint venture కనుక ఈ construction లో ఆంధ్ర ప్రభుత్వ ఉద్యోగులు, మైసూరు ప్రభుత్వ ఉద్యోగులు నిష్పత్తి ఏమిటి ? మైసూరు state లో 75 మైళ్ల వరకు Distribution Line వేసే సందర్భంలో ఈ ప్రభుత్వం మైసూరు ప్రభుత్వానికి ఏమైనా compensation ఇస్తుందా ?

THE HON. SRI G. LATCHANNA :—Compensation విషయమై వేరే ప్రశ్న వేయాలని కోరుతున్నాను. ఆంధ్ర ప్రభుత్వ వినియోగం 80 వంతులు; మైసూరు ప్రభుత్వ వినియోగం 20 వంతులు అనే నిష్పత్తిలో ఉద్యోగాలు కూడా.

Veterinary and Livestock Inspectors' Association.

486—

* 532 Q.—Sri M. RAJARAM :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government have received any application from the Director of Animal Husbandry, Andhra, regarding recognition of the Veterinary and Livestock Inspectors' Association ; and

(b) if so, the action taken thereon ?

The Hon. Dr. B. GOPALA REDDI :—

(a) Yes, Sir.

(b) The matter is under consideration.

SRI RAJARAM :—మంత్రిగారు Under Consideration అన్నారు. దానికి ఎంత కాలము పడుతుంది. ఎంత కాలములో వారికి ఆ Registration ఇస్తారో సెలవిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—వారు ఏర్పాటుచేసిన నిబంధనలు కొంత సవరించవలసి ఉన్నది. Registration చేసేదానికి ముందు వాటిని సవరించ మన్నారు. ఆ సవరణలు పూర్తికాగానే registration ఇస్తాము.

Repairs to the Voora Cheruvu in Peddasana.

487—

* 367-G. Q.—Sri P. GUNNAYYA :—Will the Hon. the Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that the Voora Cheruvu in Peddasana, Pathapatnam Taluk which breached 2 years back has not yet been repaired resulting in loss of crops ; and

(b) if so, the steps proposed to be taken thereof ?

The Hon. Sri K. CHANDRAMOULI :—

(a) and (b) An estimate for Rs. 2,470 for closing the breaches of Voora Cheruvu of Peddasana Village has been sanctioned and the work will be completed soon.

పాతపట్టణం తాలూకా పెదసాన గ్రామంలో ఉన్న ఊరచెరువుకు పడిన గండిని పూడ్చడానికి, రు. 2,475 estimate చేయబడ్డది. ఈ పని బహుశః మార్చి ఆఖరులోగా పూర్తి అవుతుంది.

SRI P. GUNNAYYA :—అధ్యక్షా, ఆ చెరువుకు పడిన గండిన పూడ్చడానికి ఈ రు. 2,475 లుతో అందులో సగము మట్టికూడా రాదని ఆ చుట్టుప్రక్క గ్రామస్థులు చెప్పారు. అంగువల్ల దానికి ఇంతే హెచ్చు మొత్తమును ఖర్చుపెట్టాలని కోరుతున్నాను.

THE HON. Sri K. CHANDRAMOULI :—తక్కువ డబ్బుతో గండిని పూడుస్తామంటే వారికి హెచ్చు మొత్తము ఎందుకో అర్థం కావడములేదు.

Pay scales of Public Prosecutors.

470—

* 712 Q.—Sri E. AYYAPU REDDI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) the scales of pay of Public Prosecutors and Assistant Public Prosecutors, Grade I and Grade II ;

(b) whether any representation was received by the Government from the Association of the Assistant Public Prosecutors to enhance their pay ; and

(c) if so, the action taken thereon ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) Assistant Public Prosecutors Grade I Rs. 200—10—300.

Assistant Public Prosecutors Grade II Rs. 150—5—200.

(b) and (c) A representation has been received from the Association of the Assistant Public Prosecutors to enhance their pay and the matter is receiving the attention of the Government.

Revision of the pay and prospects of Assistant Public Prosecutors.

471—

* 800 Q.—Sri S. RANGANATHA MUDALIAR :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether the Government are aware of the recommendation of the Committee of Enquiry appointed by the Composite Madras State that the pay and prospects of Assistant Public Prosecutors Grade I and Grade II should be revised ;

(b) whether the Government are aware that the Madras Government have since revised the scales of pay of Assistant Public Prosecutors in G.O. Ms. No. 2590, dated 23—9—1955 and have sanctioned the following scales of pay :—

Assistant Public Prosecutors, Grade I Rs. 250—10—350.

Assistant Public Prosecutors, Grade II Rs. 175—5—210-250 ; and

(c) whether the Government will be pleased to revise the existing scales of pay of Assistant Public Prosecutors in this State also ?

The Hon. Sri N. SANJEEVA REDDI :—

(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) The matter is receiving the attention of the Government.

II. GOVERNMENT MOTION—

Re : Extension of time for presenting the report of the Select Committee on the Madras Estates Lanp (Andhra Amendment) Bill, 1955.

Mr. SPEAKER :—I have to announce to the House that Sri K. Chandramouli, Minister for Land Revenue and Endowments has sent me the following letter :—

" I am to state that due to unavoidable circumstances the Select Committee on the Madras Estates Land (Andhra Amendment) Bill, 1955 could not finish its labour and submit the report before the time originally fixed for presenting the Report of the Select Committee i.e., 25th February, 1956.

I beg leave to move that the time for presenting the Report may be extended till 15th March, 1956."

The Hon. Sri K. CHANDRAMOULI :—I beg to move that due to unavoidable circumstances the Select Committee on the Madras Estates Land (Andhra Amendment) Bill, 1955 could not finish its labour and submit the report before the time originally fixed for presenting the Report of the Select Committee i.e., 25th February, 1956.

I beg leave to move that the time for presenting the Report may be extended till 15th March, 1956.

గౌరవనీయులైన సభ్యులకు ఢిల్లీ నుంచి వచ్చిన ఉత్తరములవల్ల కొన్ని సందేహాలు రావడమువల్ల ఈ matter అంతా కూడా Law Department వారు పరిశీలన చేయడానికి కొంత అవకాశము ఇవ్వవలసి వచ్చింది. అందువల్ల అనుకున్నంత

త్వరగా ఈ రిపోర్టును శాసనసభ ముందు పెట్టడానికి వీలులేక పోయింది. కొంత గౌరవనీయులైన శాసనసభ్యు లందరిని ఈ రిపోర్టును 15 మార్చిలోపల ఇక్కడ పెట్టడానికి అవకాశము ఇవ్వవలయునని కోరుతున్నాను

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—మరలవాయిదా లేకుండా రిపోర్టును మార్చిలోపల పెట్టేటట్లయితే పరవాలేదు. లేకపోతే మరల ఇప్పుడే ఇంకా ఎక్కువ వాయిదా కోరండి.

THE HON. SRI K. CHANDRAMOULI:—అవసరంలేదండి. మార్చి 15 లోపల తప్పకవస్తుంది.

Mr. SPEAKER :—Is it the pleasure of the House to extend the time granted to the Select Committee on the Madras Estates Land (Andhra Amendment) Bill, 1955 to submit its report to the House till 15th March 1956 ?

I take it that the House grants the permission to submit the report of the Select Committee on or before 15th March, 1956.

The motion was put and carried.

[*Note* :—An (*) asterisk at the commencement of a speech denotes reafion by the member.]

III. GENERAL DISCUSSION ON THE BUDGET FOR THE YEAR, 1956-57—(contd.)

SRI S. BRAHMAYYA :—మాననీయ అధ్యక్షా, మన ముఖ్యమంత్రి గారైన డాక్టరు గోపాలరెడ్డిగారు, ఆర్థిక శాఖామాత్యులుగా ప్రవేశ పెట్టిన యీ 1956-57 బడ్జటును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. బడ్జటును ప్రవేశ పెడుతూ విశాలాంధ్ర వచ్చినట్లయితే ఆంధ్రరాష్ట్రానికి యిదే ఆఖరిబడ్జటు అవుతుందని వారు అన్నారు. వారు శుభం పలికినట్లుగా విశాలాంధ్ర నిర్ణయము అయినట్లుగా భారత ప్రధాని ప్రకటించారు. ఇందుకు వారు అభినంద నీయులు.

ఈ బడ్జటుమీద చాలామంది మాట్లాడినారు. సర్వసాధారణముగా వారి వారి నియోజకవర్గాలలో పనులు కుంటిపడిన కారణముచేత గాని, లేక వారికి జరగ వలసిన పనులన్నీ చురుకుగా జరగని కారణముచేత గాని వాటినన్నింటిని ముఖ్య

Sri S. Brahmayya] [8th March 1956

మంత్రిగారికి, ఆర్థికశాఖా మాత్యులకు తెలియపరచుకోవడం వారియొక్క ధర్మము. ముఖ్యమంత్రిగారు మరోకవిధంగా తలంచకుండా సభ్యులుచేసిన సూచనలన్నింటిని దృష్టిలో ఉంచుకొని రేపు revised బడ్జటులో లేక వచ్చేసంవత్సరమో వీటినన్నింటిని పరిశీలించి వీలయినంతవరకు అమలు పరచుటకు పనులు జరిపించడానికి పూనుకోవడం వారియొక్క విద్యుక్తధర్మము.

నేను ముందు ముఖ్యంగా ఆరోగ్యం, వైద్యం గురించి మాట్లాడబోతున్నాను. బడ్జటులో ఆరోగ్యమునకు 90 లక్షల 82 వేల రూపాయలు, వైద్యమునకు 1 కోటి 8 లక్షల 58 వేల రూపాయలు provision చూపించారు. అయితే ఏలూరు డ్రైనేజి స్కీమును గురించి ఇందులో ఒక్క విషయముకూడ చెప్పలేదు గత బడ్జటు ఉపన్యాసంలో ఆర్థిక పరిస్థితులనుబట్టి ఈ సంవత్సరం డ్రైనేజిస్కీమును తీసుకోవడములేదు అన్నారు.

కాని ఈ సంవత్సరం అమలు అయినాకూడా ఇందులో ఉదహరించలేదు. ఆంధ్రరాష్ట్రంలో ఉన్న 35 మునిసిపాలిటీలలోను ప్రప్రథమంగా ఏలూరు డ్రైనేజి స్కీము అమలు జరపడానికి నిర్ణయము చేయబడింది. అయినప్పటికి విశాఖపట్టణము, బెజవాడ మునిసిపాలిటీలకు గతసంవత్సరము, ఈ సంవత్సరము డ్రైనేజి స్కీములు ఏర్పాటు చేయడానికి నిర్ణయించి ప్రభుత్వం ఏలూరును గురించి ఎందుకు శ్రద్ధచూపించలేదో అర్థంకావడము లేదు. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ఏలూరు డ్రైనేజిస్కీము నిమిత్తం 9 లక్షల రూపాయలు కేటాయించబడినట్లు ఉన్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 50 లక్షలు కేటాయించబడినట్లు ఉన్నది. కాని పనిమాత్రం ఎందుచేత కుంటుపడుతున్నదో తెలియడములేదు. స్థానిక స్వపరిపాలనా శాఖామాత్యులుగారిని అడిగితే నాకు తెలియదు అన్నారు. ఆరోగ్యశాఖా మంత్రిగారు ఇక్కడలేరు. ముఖ్యమంత్రిగారు ఈ బడ్జటును ప్రవేశపెడుతూ కేవలము సెక్రటేరియటులో తయారైన లెక్కలను మాత్రమే మనముందుంచారని అనిపిస్తున్నది. ఎందువల్ల ఏలూరుస్కీము ఆపబడిందో, కనీసం దానికి సంబంధించియున్న M. L. A తో నైనా ఇక్కడ బడ్జటు ప్రతిపాదిస్తూగాని దానివిషయం మాట్లాడకపోవడం నాకు చాలా ఆశ్చర్యంగా ఉన్నది.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—అది ఏస్థితిలో ఉన్నదో చర్చకు సమాధానంచెప్పినప్పుడు గౌరవసభ్యులకు మనవిచేస్తాము.

SRI S. BRAHMAYYA :—చాలా సంతోషం. కేవలం దీనిని మనవి చేయడమే కాకుండా, అమలు పరచడానికి ప్రయత్నం చేయవలసిందని నేను కోరుకున్నాను. మొన్న హైదరాబాదులో భారతప్రధాని కేన్సరు ఆస్పత్రికి ప్రారం

భోత్సవంచేస్తూ, ఇటువంటి బ్రహ్మాండమైన ఆస్పత్రుల నిర్మాణముకంటే రోగోత్పత్తి లేకుండా, preventive medicine కనిపెట్టుట అవసరమని అన్నారు. రోగాలు పుట్టకుండా ఈ డ్రైనేజి స్కీములు అమలు జరపడమువల్ల ప్రజలకు సహాయపడుతాయని నేను మనవిచేస్తున్నాను. కోట్లకొలది డబ్బు ప్రతిసంవత్సరము ఆరోగ్యానికి, వైద్యానికి ఖర్చుపెట్టే విషయములో వీలయినంతవరకు తెలుగు దేశములో డ్రైనేజి స్కీములులేక వెనుకబడిన పట్టణాలలో వీలయినంత త్వరలో ఈ స్కీములను అమలు జరుపవలసిందని నేను మనవి చేస్తున్నాను.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో ఆంధ్రరాష్ట్రమునందు రెండు వైద్య కళాశాలలు ఏర్పాటు కాబోతున్నాయి మొట్టమొదటి దశలో కర్నూలులో ఒక వైద్య కళాశాల స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ద్వితీయ ప్రణాళిక చివరిభాగంలో రెండవ కళాశాల స్థాపించే సందర్భంలో ఏలూరు పట్టణంలో చేయవలసిందని కోరుతున్నాను.

ఈనాడు దాదాపు 35 లక్షలు ఖర్చుపెట్టి ఏలూరులో బ్రహ్మాండమైన భవనాలు కట్టడం జరిగింది. ఈ మధ్య D. M. S గారుకూడా ఏలూరువచ్చి అచటి పరిస్థితులను గమనించి అక్కడ medical college నిర్మాణం జరగాలని note పెట్టినట్లు తెలిసింది. దీనిని ప్రభుత్వంవారు దృష్టిలో ఉంచుకొని ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో చివరిభాగంలోనైనా సరే అక్కడ medical college నిర్మాణం జరిపించాలని నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. విద్యకోసం యీ బడ్జటులో 4 కోట్ల 64 లక్షల రూపాయల చిల్లర provision చూపించారు. ఇది చాలా సంతోషించతగ్గవిషయం. ముందుముందు ప్రాథమిక పాఠశాలలో ప్రాథమికవిద్య గరపుటకు higher grade teachers కాకుండా secondary grade teachers ఉండాలన్నారు. ఇదికూడా చాలా సంతోషించతగ్గ విషయమే. గతసంవత్సరం బడ్జటుపై నేను మాట్లాడాను. కేవలం వెనుకబడినటువంటి జాతులకు, scheduled తెగలకు, మాత్రమే ఉచిత విద్యావిధానం, scholarships యివ్వబడుచున్నవి కాని, నిజంగా ఆర్థికంగా వెనుకబడిన జాతులకు ప్రభుత్వం ఏమీ సహాయం చేయటంలేదని నేను మనవిచేశాను. నాతోపాటు చాలామంది సభ్యులుకూడా మనవిచేసి యున్నారు. ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్థికంగా వెనుకబడ్డ జాతులవారికికూడ కనీసం 3 వ ఫారంవరకైనా ఉచిత విద్యావిధానం అమలు జరిగేటట్లు చూడవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ విషయం ఈ మధ్య ముఖ్యమంత్రిగారితో చెప్పాను

Training College for Physical Education బెజవాడలో వుంది. అది మొదటినుంచి పాలకవర్గంయొక్క చేతిలో ఉంది. వారు ప్రతిసంవత్సరం కూడా అనేక కష్టాలకు గురిఅయి ఆ college ని నడుపుతున్నారు. ఆవిషయం ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించాలి. కనీసం ఒక్కొక్క state కి ఒక్కొక్క వ్యాయామ పాఠశాలని పెట్టడం అవసరం. బెజవాడలో గల కళాశాల అప్పులలో ఉందని ఆ మధ్య ఎవరో శాసనసభ్యులు అన్నారు. ఈ సంవత్సరం నేను అక్కడి పాలకవర్గంలోఉన్న కొంతంచేత మొన్న 21 వ తేదీన జరిగినటువంటి సమావేశానికి హాజరయ్యాను. ఆ కళాశాల ఒక్క దమ్మిడీకూడా లోటులోలేదు. దానికి 40 వేల రూపాయలవరకు furniture వుంది. 10 వేల రూపాయలవరకు library వుంది. ఇంకా యిప్పుడు కొద్దో, గొప్పో డబ్బు మిగల్లోవుంది కాని లోటులోలేదు. ఆ కళాశాలను ప్రభుత్వం తీసుకొన్నట్లయితే సక్రమంగా జరపడానికి వీలుంటుందని పాలకవర్గంమీద గాని, బాధ్యతగల మరికొందరి వ్యక్తులమీద గాని, ఎటువంటి నీలాప నిందలు వేయవలసిన అవుసరం వుండదని, అందులోనూ విశాలాంధ్ర నిర్మాణం జరిగిన తరువాత అటువంటి కళాశాల ఈ పెద్దరాష్ట్రానికి వుండవలసిన అవసరం వున్నదని నేను మనవిచేయుచున్నాను.

(3) నీటిపారుదల గురించి 1 కోటి 4 లక్షల 39 వేల రూపాయలు ప్రభుత్వం వారు బడ్జటులో provision చూపించడమే కాకుండా, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తిగా అన్నిఏర్పాట్లు చేయబడినవని సెలవిచ్చారు. ఇప్పటికి మన ఆంధ్రరాష్ట్రంలో 28 లక్షల 80 వేల ఎకరాల భూమి సాగవుతున్నది. ప్రథమ పంచవర్ష ప్రణాళిక పూర్తయ్యేసరికి 30 లక్షల 65 వేల ఎకరాలు సాగుకువస్తుంది. నాగార్జునసాగర్ నిర్మాణం పూర్తి అయ్యేసరికి అదనంగా యింకో 30 లక్షల ఎకరాలు సాగుఅవుతుంది అన్నారు. చాలా సంతోషించవలసిన విషయమే. ఇంతేకాకుండా 1950-51 సంవత్సరాలలో 40 లక్షలచిల్లర టన్నుల ఉత్పత్తి అయిందనీ, ఈ సంవత్సరం వచ్చేసరికి ఉత్పత్తి ఎక్కువఅయిందనీ అన్నారు. ప్రతిపక్ష సభ్యులుకూడా యిది హర్షించతగ్గ విషయం. నేడు ఆంధ్రరాష్ట్రం ఆహారోత్పత్తి విషయంలో మిన్నగా వుండడమే కాకుండా, ఇతరులకు కూడా సక్రమంగా రవాణా చేసేటటువంటి స్థితిలో ఉన్నదంటే ప్రతిపక్షసభ్యులు, మంత్రులుకూడా సగర్వంగా చెప్పుకోతగిన విషయం. ఇటువంటి పనులను సాధించిన ప్రభుత్వాన్ని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. మనం అభివృద్ధి విషయంలో మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలకుకూడా పోయి చెప్పుకొనేటప్పుడు విద్యుచ్ఛక్తినిబట్టే చెప్పుకోవలసి వుంటుంది. విద్యుచ్ఛక్తి యింతగా వున్నదంటే ఇతర దేశాల్లోకూడా అభివృద్ధి పరిస్థితులు గమనించి సంతోషిస్తారు. మన

ఆంధ్రరాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పెంపొందుచున్నది. ఇప్పుడు ప్రతివారికి సగటున 5 units చొప్పున ఇవ్వబడుచున్నది. 170 గ్రామాలలో ఉన్నటువంటి విద్యుచ్ఛక్తి యిప్పుడు 16 వందల గ్రామాలకు పెరుగుతుందని అన్నారు. ఈ విద్యుచ్ఛక్తిని గురించి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధతీసుకొని వీలైనంత త్వరలో ప్రయివేటు మేనేజిమెంటు క్రిందనున్న విద్యుచ్ఛక్తి సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవలసిందని మనవిచేస్తున్నాను. ఎందుచేతనంటే ప్రయివేటు మేనేజిమెంటు క్రిందనున్నచోట్ల విద్యుచ్ఛక్తి సరిగా సరఫరా కావడంలేదని మున్సిపాలిటీలకుకూడా అనేక కష్టాలు కలుగజేస్తున్నారు. అందుచేత ప్రభుత్వం వీలైనంత త్వరలో ఆర్థికపరిస్థితులను చక్కబెట్టుకొని వాటిని స్వాధీనం చేసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను.

ఇక రోడ్ల విషయం సభ్యులు అందరూ మాట్లాడారు. నేనుకూడా మా ఏలూరు తాలూకాకు సంబంధించిన ఒక చిన్నవిషయం చెబుతున్నాను. మంత్రులు చాలా పర్యాయములు కొల్లేరు excursion కు వస్తూఉంటారు. ఆ కొల్లేరు ఏలూరుకు 5 మైళ్ళ దూరంలో ఉన్నది. చాటపర్రునుంచి 2 మైళ్లు. ఈ మధ్యనే గౌరవనీయులైన చంద్రమౌళిగారు కొల్లేరు చూడడానికి వచ్చారు. ఈ రెండుమైళ్లు నడవడానికి ఎంత కష్టపడాలో ఆయన స్వయంగా చూశారు. Concerned officers తో మాట్లాడి వీలైనంత త్వరలో ఆ రోడ్డును వేయించడం అవసరమని మంత్రిగారిదృష్టికి తీసుకువస్తున్నాను. కాని యింతవరకు పనిమాత్రం జరగలేదు. బాధ్యతగల కలెక్టరులు తమకుగల నిత్యకార్యకలాపాలు చూచుకోవడముతో జరిగిపోతుందిగాని వారిచేతిలో ఉన్నటువంటి District Board roads పరిశీలించడం జరగలేదు. కొల్లేరుకు చాలామంది వస్తుంటారు. వాళ్లంతా అనేకవిధములైన కష్టములు పడవలసి వస్తుంది. ఈ రెండుమైళ్ల రోడ్డు నిర్మాణం వీలైనంతత్వరలో జరిపించవలసినదిగా నేను ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఇక సహకార సంఘాల విషయంలో గతసంవత్సరం బడ్జెటు కాలంలోనే మనవిచేశాను. House mortgage bank నిర్మాణం చేయాలని చెప్పారు. ఇప్పుడు పట్టణంలో urban banks ఉన్నాయి. అవి కేవలం personal security మీదే అప్పులు యివ్వడం జరుగుతోంది. House mortgage మీద మాత్రం వారు అప్పులు యివ్వడంలేదు. అది చాలా అవసరమైనపని. అనేకమంది సామాన్యులుంటారు. వారు వెయ్యిరూపాయలో 15 వందల రూపాయలో తెచ్చుకొని తాత్కాలికంగా అవుసరమును గడుపుకొని తరువాత తీర్చుకోడానికి అవకాశాలు ఏర్పరచాలి.

Sri S. Brahmayya] [8th March 1956

ఆ విషయం సహకారశాఖా మంత్రిగారితో కూడా నేను మనవిచేసియున్నాను. అవి ప్రభుత్వంవారు పరిశీలించి వీలైనంత త్వరలో ప్రతిపట్టణంలోకూడా యీ విధంగా house mortgage schemes అమలుజరిపే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. ఏలూరు drainage స్కీమును గురించి second five year plan revised draft లో 70 వ పేజీలో name of the schemes అనే heading క్రింద ఏలూరు sewage scheme కు 50 లక్షలు కేటాయించబడి ఉన్నది. అదిమాత్రం ఇంతవరకు మరుగునపడి ఉన్నది. అది ఎందువల్ల మరుగున పడి ఉన్నదో గమనించి, బయటకు తీసి అమలు జరిపించవలసిందిగా నేడు మనవి చేస్తున్నాను.

SRI D. VENKATARAMANA REDDI :—అధ్యక్షా, ముఖ్య మంత్రిగారు, అర్థిక మంత్రిగారుఅయిన శ్రీ గోపాలరెడ్డిగారు ప్రవేశపెట్టిన 56-57 సం॥ బడ్జటును నేను support చేస్తున్నాను. అయితే వారికి కొన్ని సూచనలు మీద్వారా చేస్తున్నాను. మొత్తంమీద వైద్యసహాయం తక్కువగావున్న సంగతి మనకు తెలుసు. అయినా తగినటువంటి ప్రోత్సాహం ఇంతవరకు యిచ్చివుండ లేదు పైగా ఇప్పుడు urban area లోనే ఎక్కువగా వైద్యసహాయం జరుగు తోందిగాని పల్లెప్రాంతాలస్థితి ఆలోచించినట్టు కనబడలేదు. urban area లో గవర్నమెంటువారు సహాయం చేయుట మాత్రమేకాక ప్రయివేటుడాక్టర్లు కొంత మంది practice పెట్టడంవల్ల ప్రజలకు ఏదోవిధమైన సహాయం జరగడానికి వీలు న్నది. కాని పల్లెలలో ఒక్కొక్కచోట quack వైద్యంచేత సరియైన వైద్యం లేక అనేకమంది అకాల మరణాలకు గురిఅవుతున్నారు. Maternity centres 40, 50 మైళ్ల దూరంలోగాని లేకపోవడంవల్ల పల్లెలనుండి రహదారీ సౌకర్యములు లేనందువల్ల, ఆపత్కాలములో ఎక్కడికైనా రోగులను తీసుకొని వెళ్లడానికి వీలు లేక పోవడంవల్ల అనేక అకాలమరణాలు సంభవిస్తున్నాయి. ఇప్పుడు కర్నూలు హాస్పిటలును గురించి బడ్జటులో buildings and improvements క్రింద 17 లక్షలు ఖర్చుపెట్టాలని ఉంది. పల్లెలకు వైద్యసహాయము కల్పించి మంచిస్థితికి తీసుకురావడానికి 17 లక్షలు ఖర్చుపెట్టినట్లయితే rural dispensaries అయినా ఒక వెయ్యో, 2 వేలో పెట్టడానికి వీలుంటుంది. ఏకష్టం వచ్చినప్పటికీ పట్టణాలకు వెళ్లడానికి అవకాశాలులేక, రహదార్లులేక అల్లాడుతున్న పల్లెప్రజలకు ఈ బడ్జ టులో ఏమాత్రం సౌకర్యంకలిగించాలని ఆలోచించినట్లు కనిపించదు. National Extension Service విషయంలో చూసినట్లయితే ముఖ్యంగా ప్రధానమంత్రి గారిది నెల్లూరుజిల్లా అయినప్పటికీ ఆ district backward areas అయిన కవి

గిరి, దర్శి, పొదిలి తాలూకాలను బడ్జటులో యింతవరకూ ప్రవేశపెట్టకుండా నెల్లూరు, కోవూరు తాలూకాలలో యీ National Extension Scheme జరుగు తున్నాయంటే యీ అన్యాయం ఏమిటి అనే విషయం అడుగుచున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—కోవూరు తాలూకాలో లేదా?

SRI D. VENKATARAMANA REDDI :—నెల్లూరు తాలూకా కూడా delta area. తక్కిన తాలూకాలన్నిటితోను పోల్చి చూసుకున్నట్లయితే ముందుగా దర్శి, కనిగిరి, పొదిలి కందుకూరు తాలూకాలలో N. E. S అసలు జరగవలసి ఉన్నదిగాని, న్యాయదృష్టితో చూచినప్పుడు మాత్రం నెల్లూరు తాలూకాకు జరుగకూడదు. పలుమార్లు మేము ముఖ్యమంత్రిగారికి విన్నవించుకున్నాము. కాని మాగోడు అరణ్యరోదనంగానే కనబడుతోంది. గాని వెనుకబడినప్రాంతాల అరణ్య విషయమై ప్రభుత్వం ఏమీ శ్రద్ధవహించినట్లు లేదు. పైగా ప్రతి constituency లోని member యొక్క responsibility ఎంతఉన్నదో వాళ్లకు ఎన్నియిబ్బందులున్నాయో ప్రభుత్వం గమనించకుండా ఉండినందువల్ల, నోరు ఉన్నటువంటి వాళ్లకు ఏదో సహాయం జరుగుతోందేగాని తక్కినవాళ్లను గురించి తీసుకున్నట్లు లేదని మాయొక్క జవాబుదారీతో మేము పనులు నిర్వహించలేనట్లు ప్రజలు భావించుట జరుగుతున్నది గాని యిక్కడ మాయొక్కస్థితి, మంచీ చెడ్డా ఆలోచించినట్లు ఎక్కడా కనిపించదు. అందుచేత members యొక్కస్థితి చాలా కష్టంగావుంది.

Planning యొక్క పనులు సరియైన ఉద్దేశ్యాలతో జరుగుతున్నాయా అంటే ప్లానింగు కార్యక్రమాలు అంతటా కూడా uniform గా contributions ఇచ్చినప్పుడుమాత్రము ప్రజలకు సహాయం దొరుకుతుందని చెపుతున్నారు. దానిలో అభివృద్ధి ప్రదేశాలకూ, కాని వాటికి ఒకే పద్ధతి చూపుతూన్నారు. మాకేమి కనబడనందువల్ల ఈ uplands తాలూకాలలో ఏ 25% తగ్గించినపుడు మాత్రమే, వారు కొంత సహాయము చేయగలరు. కాని బడ్జెట్టులో అట్టి అవకాశం చూపలేదు. అందువల్ల కొన్ని కోట్ల ద్రవ్యము planning కు ప్రభుత్వము ఖర్చుచేసి పనులు చేయుచున్నను ఆ సహాయము బీద తాలూకాలకు కలుగక సముద్రములో నీళ్లు ఉండినను, దప్పిక అయినప్పుడు త్రాగడానికి వీలులేనట్లు, uplands తాలూకా ప్రజలు ప్రభుత్వం యివ్వమనే సగము మొత్తం యివ్వలేనందున పనులు చేసుకోలేకుండా ఉండడమును, ప్రభుత్వము ఖర్చుచేసే కోట్లాది ద్రవ్యము సగం యివ్వగలిగిన అభివృద్ధి అయినచోట

Sri D. Venkataramana Reddi] [8th March 1956

ఉపయోగపడుచున్నది. ఇట్లాంటి స్థితిలో ప్రభుత్వము Central Government కు uplands list తయారు చేసి ఇచ్చి, అక్కడ ఇచ్చేటటువంటి planning పనులలో 25 % సహాయము ప్రజలు ఇచ్చుకోనేటట్టు చేసినప్పటికి అది గూడ ఇవ్వడం వారికి కష్టంగానే ఉంటుంది. అందువలనను work of labour చూపించమంటున్నారు. వారి తిండికే వారు వెతుక్కోలేక చచ్చేటటువంటివారు, planning కార్యక్రమాలలో labour చేయడానికి వచ్చేందుకు కూడా సాహసించరు. దయచేసి అట్లాంటి సదుపాయాలు ఏమైన చేసి backward area ను గూడ యితర ప్రదేశాలతో బాటు సమానత్వం చేయడానికి తోడ్పడవలసిందని నా ప్రార్థన.

మన budget లో ఎప్పుడు లోటు అనే చెప్తూ ఉంటారు. ఎప్పుడూ ఇటువంటి త్యాగాలు చేసి భూములు పంచిపెట్టాలని సర్వసంపదలు ఒకే స్థాయిలో ఉండాలని చెప్పేటటువంటి రోజులలో ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. Departments పెరుగుతున్నాయి. Departments లో అనేక విధాలైనటువంటి additional staff తీసుకువచ్చి దానికి దీనికి జత కూర్చడం జరుగుతుంది. Office లలో సంవత్సరాల తరబడిగా జాప్యము జరుగుతోంది. ప్రజలు చెప్పుకుంటుంటే వినకపోయినా, M. L. A., తాలూకాలో గాని, District Office లో గాని ప్రజల మనవులను గురించి కదలించినపుడు గూడా ఇంకా staff చాలని కారణముచేత ఈమాదిరిగా ఆలస్యము జరుగుతోంది అని అంటున్నారు. పోయిన budget సమావేశములో అనేకమంది సోదరసభ్యుల ఆఫీసులలో జరుగుచున్న జాప్యాన్ని తొలగించవలసిందని చెప్పినప్పటికి కూడా దానికేమి అలనా పాలనా లేకుండా ఉన్నది. ఇటువంటి పరిస్థితులు లేకుండా చేయడానికి ప్రభుత్వమువారు పూనుకోవలెనని తెలియచేస్తున్నాను. Government స్వాధీనముచేసుకున్నటువంటి జమీందారీ area లో ఉండేటటువంటి గ్రామాధికారులు మామూలుగా రైత్వారీ villages లో ఉండేటటువంటి గ్రామాధికారులకంటే ఎక్కువ కష్టపడుతున్నారు. ఈ లెక్కలు తయారు చేయడంలో మరియొక పద్ధతి వచ్చినది గనుక ఆ ప్రకారం చేయవలెనని అనవసరమైన పనలు కల్పించి తాలూకా అధికారులు అంటున్నారు. పైగా ప్రతి department కు గ్రామాధికారి సహాయము చేయవలసి ఉన్నాడు. అతనికి జీతము హెచ్చు చేయమని అడిగేటప్పటికి, పైగా నిన్నను ఎవరో సభ్యులు గూడ అడిగినప్పుడు ప్రధాన మంత్రి గారు జీతం చాలనటువంటి గ్రామాధికారులు రాజీనామా ఇవ్వకూడదా అని అన్నారు. జీతం చాలదని వాళ్లయొక్క grievences వాళ్లు చెప్పుకొన్నప్పుడు రాజీనామా ఇవ్వరాదా అని అంటే, అన్ని departments లోను వారికి జీతం చాలలేదనే అంటున్నారు, కాబట్టి వాళ్లందరు కూడా రాజీనామా ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అంటున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—అందరికి అదే సమాధానము.

SRI D. VENKATARAMANA REDDI :—అందరు మానుకొన్నప్పుడు మనం కూడా ఏమి చెయ్యడానికి వీలు ఉండదు. ఈ అవకాశం నాకు కలిగించినందుకు అధ్యక్షులవారికి నేను కృతజ్ఞుడను.

SRI B. RATHNASABAPATHI :—అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారి budget ఉపన్యాసాన్ని మేము అభినందించడానికి అవకాశం కలిగించనందుకు చింతిస్తున్నాము. కాని కొంతమంది కాంగ్రెసు వ్యక్తులు ముఖ్యంగా మంతెన వెంకటరాజుగారి ఉపన్యాసానికి అభినందనలు అర్పించవలసిన అవకాశం కలిగింది. ముఖ్యమంత్రిగారి ఉపన్యాసంకన్న వారి ఆశయాలకు దోహదముచ్చేటటువంటి ఉపన్యాసము మంతెన వెంకటరాజుగారు చేశారని అభిప్రాయపడుతున్నాము. విద్యావంతులు, విజ్ఞానవంతులు, కవులు, కళావంతులు అయినటువంటి ముఖ్య మంత్రిగారు ఇటువంటి సరసమైనటువంటి budget ఉపన్యాసముచేస్తారని నిజంగా నేను ఎప్పుడూ అనుకోలేదు. (Interruption కళాకారులు వారు) వారు చేసినటువంటి budget ఉపన్యాసము కేవలం బ్రిటిషువారు తయారు చేసినటువంటి budget manual పై ఆధారపడి ఉన్నది. కాని ఆ నాటికి ఈనాటికి రోజులు మారినా వారి పద్ధతులు మానవేదను చింతిస్తున్నాను. ఆరోజులలో వారు చేసినటువంటి budget ఉపన్యాసము కేవలము వారి పరిపాలనము సుస్థిరము చేసుకోవడాని, వారి పరిపాలనా ఖర్చులకు, వాళ్ల అధికారాలను నిలబెట్టుకొనడానికి సమన్వయమయ్యేటట్లు budget ను తయారుచేస్తూవచ్చారు. అంతే కాకుండా వాళ్లు దేశంలో ప్రజావసరాలను తీర్చడానికి కావలసినంత డబ్బు వాళ్ల దేశంలో లేకపోవటం వల్ల ఇక్కడనుంచి తీసుకొని పోయి అక్కడ ఖర్చుపెట్టుకోడానికి వీలుగా వాళ్లు మన దేశంలో డబ్బుకు సంబంధించిన budget ను తయారుచేస్తూ వచ్చారు. ప్రభుత్వాలు మారినా ఆ manual నే ఈరోజుకూడా ఆధారంగా చేసుకొని మన ముఖ్య మంత్రిగారు budget ఉపన్యాసాన్ని తయారు చేశారు. అంతకంటె వేరే ఏమీలేదు. ఆశయాలు మారినాయని చెపుతున్నారు ఆవడినుంచి అమృతసర్ కు socialist సమాజ వ్యవస్థ మారిపోయింది. ఆవడిలో చేసినటువంటి socialist తీర్మానానికి, అమృతసర్ లో చేసిన socialist తీర్మానానికి చాలా తేడా ఉన్నది. Social pattern of society ని గాక, social structure of society స్థాపించాలనే ఆశయం నెరవేర్చుకొన్నారు. కాని budget ఉపన్యాసంలో ఇటువంటి సమాజవ్యవస్థను స్థాపించడానికి దోహదము ఇచ్చే సూచనలేమీ కన్పించడం లేదు. కేవలం పార్లమెంటులో చేసినటువంటి తీర్మానాలవల్ల Nationalisation of Banks, Insurance, estate duty,

Sri B. Rathnasabhapathy] [8th March 1956

debt duty ఇవన్నీ కూడా మన రాష్ట్రంలో అమలు జరుపుతారని సూచన చేసినంత మాత్రాన సోషలిస్టుసమాజ స్థాపనకు మీరు ప్రయత్నం చేసినట్లు చెప్పడానికి అవ కాశంలేదు. వీటిని కొన్ని దేశాలలో capitalist ప్రభుత్వాలుకూడా చేస్తున్నాయి. Socialist ప్రభుత్వాలు చేయవలసినవి ఇవే కాదు. ఇంకా ఉన్నాయి. ఈ విషయంలో మంతెన వెంకటరాజుగారు కొన్ని సలహాలు ఇచ్చారు. అవి మాత్రమే socialist సమాజాన్ని స్థాపించడానికి దోహదమిస్తున్నాయని చెప్పలేము. అందులో ఒకటిమాత్రం ముఖ్యంగా దోహదం ఇస్తుందని అనుకుంటాను. కేవలం మేము సలహాలు ఇస్తే ఆ సలహాలను అంగీకరించడానికి మీకు ఎన్నో ఇబ్బందులు కలుగవచ్చు. కాని మేము ఇచ్చినటువంటి సలహాలు అంగీకరించడానికి sentimental గా మీకు objection గా ఉండవచ్చు. కాని మీ పార్టీ సభ్యులు ఇచ్చినటువంటి సలహాలైనా అమలు జరిపితే కొంతవరకు మా ఆశయం నెరవేర్చుకోడానికి అవకాశం ఉంటుందని సలహా యిస్తున్నాను. మొట్టమొదట వారు transport, mines ఇవన్నీ కూడా nationalise చేయమన్నారు. వాటివల్ల మీ ఆశయం సిద్ధిస్తుందని చెప్పలేము. కాని మీ వైఖరిలో, మీరు అవలంబిస్తున్న మార్గాలలో, పద్ధతులలో, హృదయంలో కూడా మార్పు రావాలి. మీరు చేసేటటువంటి పనులలో కూడా చైతన్యం కన్పించాలి. సోషలిస్టు సమాజానికికూడా ప్రజాచైతన్యం అవసరం. అది మీరు ఖచ్చితంగా అలవర్చుకోవాలని వారు తెలియజేశారు. అందుకుగాను వారికి నేను ధన్యవాదాలర్పిస్తున్నాను. కాని మీరు అలా నడచుకోనంతవరకు మీ ఆశయసిద్ధిని దోహదము ఇస్తుందనికూడా మాకు నమ్మకములేదు. తరువాత Chief Minister గారు తమ ఉపన్యాసంలో కొన్ని విషయాల గురించి తెలియజేశారు. Chief Minister గారు చేసినటువంటి budget ఉపన్యాసంలో ముఖ్యంగా agricultural prices గురించి తెలియచేశారు. April, May నెలలో ధాన్యము ధరలు తగ్గిపోయాయని తెలియజేశాను. అది నిజమే. దానిని గురించి పోయినసారి budget ఉపన్యాసంలో నేను కూడా తెలియజేశాను. December నెలలో ధరలు పెరిగాయని ఈలోపుగా మీరు ఒక Supporting policy ని తీసుకువచ్చారని తెలుస్తున్నది. Coarse variety of rice, maund 1 కి 7 రూపాయల చొప్పున ధర నిర్ణయించి దానికంటే తక్కువ ధర అయితే మీ agents ద్వారా కొనుగోలుచేసి ఆ ధరను అదివరకే స్థిరీకరణచేశామనే ఉద్దేశ్యములో మీరు తెలియజేశారు. April, May నెలలో coarse variety of rice పంట పండి కోతలు అవుతాయి అప్పుడు market లో ఈ ధాన్యము ఎక్కువగా ఉండడము కన్పిస్తున్నది. అప్పుడు ధర చాలా తక్కువగా ఉంటుంది. ఈ supporting policy ని, December లోనో, జనవరిలోనో తీసుకువచ్చారు. అప్పటికింకా రైతు surplus ధాన్యాన్ని అమ్మకం చేయకుండా

అక్కడ పెట్టుకుంటాడా అని అడుగుతున్నాను. రైతు ప్రతి రోజు కూడా డబ్బుకు కష్టపడుతూంటాడని మనకు తెలుసు. April, May నెలలలో పంటలు అవుతాయి. అప్పుడు ఉన్నటువంటి ధరకు రైతు ధాన్యాన్ని అమ్ముకోవడం మనం చూస్తున్నాము. ధరలు ఎంత తక్కువైనా వాళ్ల దగ్గర ఉన్నటువంటి surplus ధాన్యమంతా అమ్మకము చేసుకుంటారు. December నాటికి coarse varieties of rice అమ్మకానికి కొంచెముకూడా ఉండదు. అప్పుడు మీరు supporting policy ని తీసుకొస్తున్నారు. అందువల్ల రైతుల దగ్గర surplus ధాన్యము లేకపోవడంవల్ల, demand ఎక్కువ కావడము, దానివల్ల price ఎక్కువకావడం జరుగుతోంది. గాని surplus ఉండి ధరలు ఎక్కువైతే మీ purchasing agents కొనుగోలు చేయవలసిన అవకాశం లేదని మీరు తెలియజేశారు. అది పొరపాటని చెప్పుతున్నాను. పంటలు పండి కోరామణిఅయి ధాన్యము రైతు ఇంటికి వచ్చినపుడు వాళ్లకు ధరలు స్థిరీకరణచేస్తే అప్పుడు supporting policy ఉపయోగపడుతుంది గాని వాళ్లదగ్గర surplus produce లేనప్పుడు supporting policy ని తీసుకు వచ్చారు. సమయముకాని సమయములో యిటువంటి ineffective policies తీసుకవచ్చి మేమేదో రైతులకు సహాయము చేస్తున్నామని అనడం మంచిది కాదని తెలియచేస్తున్నాను.

కనుక ఇటువంటి Ineffective Policy ను, అవసరం లేనటువంటి policiesను తీసుకువచ్చి ఏదో మేము రైతులకు చేస్తున్నాము అంటె, అది మంచిదికాదని నేను మనవిచేస్తున్నాను అంతేకాదు, ఈ రోజు Imperial Maund ఏడు రూపాయలు లెక్కను మీరు ధర నిర్ణయించారు. 1954 సంవత్సరం డిసెంబరునాటికి, 1955 సంవత్సరం డిసెంబరునాటికి ధరలు పెరగాయని కూడ మీరు తెలియజేశారు. కాని, ఇక్కడ మీరు Supply చేసినటువంటి Hand Book of Andhra Statistics అనే పుస్తకాన్ని చూచినట్లయితే, అందులో ఈ ధర 1953-54 లో 10.6 రూపాయలు ఉన్నది, 1952-53 లో 9.51 రూపాయలు ఉన్నది. 1951-52 లో 9.2 రూపాయలు ఉన్నది. కాబట్టి ఈ విధంగా ఏ సంవత్సరం ధర చూచినా, ఆ ధరకు ఈవేళ ధరకు సంబంధంలేకుండా ఉన్నది. ఈ ఏడురూపాయలు ధర రైతులకు ఏ విధముగా ఉపయోగపడుతుందో తెలియజేయలేదు. అసలు ఏడురూపాయలంటే, వాళ్ల కొనుగోలు వస్తువుల ధరలకు, వాళ్లకు రావలసినటువంటి ధరలకు సంబంధంలేదు. కనుక ఇది చాలా తక్కువగా నిర్ణయించారని తెలియజేస్తున్నాను. తరువాత ఇప్పుడు మీరు Supporting policy కూడ ఒకే రకమైన ధాన్యానికే నిర్ణయించారు. రైతు పండించేది ఒక paddy మాత్రమే కాదు, చాలా ధాన్యాలు పండిస్తున్నాడు. జొన్న, సజ్జ, రాగి, ఇటు

Sri B. Rathnasabhapathy] [8th March 1956

వంటివన్నీ పండిస్తున్నాడు. అంతే కాకుండా, వరిలో కూడ ఎన్నో రకాలున్నాయి. ఇప్పుడు జనవరిలో కారామణి అయ్యే ధాన్యమంతా, Superior Quality దే ఎక్కువ produce అవుతుందని నేను తెలియజేస్తున్నాను. దేశములో Coarse variety కంటే superior quality నే ఎక్కువ పండిస్తున్నారు. రైతు గ్రామాలలో అమ్మకంచేసేటటువంటి ధరలకు Market లో అమ్ముడుపోయే టటువంటి ధరలకు చాలా Difference ఉన్నది. మధ్య వర్తకులున్నారు. వాళ్లు ధాన్యాన్ని చాలా తక్కువ ధరలకుకొని, Board చేసి మంచి ధరలకు వచ్చేవరకు వాటిని market లో పెట్టకుండా ఉన్నారు. అందువలన ఎక్కువ ధరలకు అమ్మవలెనని, ఆ speculation తో, marketకు పోయే ధాన్యాన్ని వీరు withold చేస్తున్నారు. అందువల్లనే market లో మనకు ఈ రోజు ధర ఎక్కువగా కనిపిస్తున్నది. ఆ ధరను ఆధారం చేసుకొని, రైతుకు ఇపుడు మంచి ధరలు వస్తున్నాయని, అందువల్ల ఇప్పుడు ఏమి Supporting policy తీసుకురావలసిన అవసరం లేదని భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. అది పొరబాటు అంటున్నాను. గ్రామాలలో ఈనాడు ధరలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆ తక్కువ ధరలకు రైతు విధిలేక అమ్మవలసి వస్తున్నది. Trader యొక్క speculation వల్ల, ధరలు ఎక్కువ అయ్యే వరకు మార్కెట్ లో పెట్టకుండా hoard చేయడంవల్ల ఈనాడు మీకు market లో ధరలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కనుక మనము ఈ విధంగా Piece-Meal గా ఒకే ధాన్యానికి supporting policy ని తీసుకొనివస్తూ, మిగతా ధాన్యాలకు తీసుకురాకపోవడంవల్ల రైతుకు చాలా ఇబ్బందులు కలుగుతాయి. అది ఒక్కటేకాదు మీరు గమనించ వలసింది. మీరు supporting policy తీసుకు వచ్చేటప్పుడు ఆలోచించవలసిన Factors చాలా ఉన్నాయి. రైతులు కొనుగోలు చేసేటటువంటి వస్తువుల ధరలు, రైతు ఏయే పంటలు పండిస్తున్నాడో ఆ పంటల యొక్క ధరలు, ఈ రెంటిని consider చేస్తూ, వాటికి వీటికి ఒక parity తీసుకురావలసిన అవసరము ఎంతో ఉన్నదని మీకు తెలియజేస్తున్నాను. అంతేగాని, ఈ విధంగా piece-meal గా policy చేయడంవల్ల చాలా ఇబ్బందులు కలుగుతాయని మీకు తెలియజేస్తున్నాను.

తరువాత, ముఖ్యమంత్రిగారు తమ speech లో ఎక్కువగా Second Five Year Plan గురించి తెలియజేశారు. అందులో వారి ఆశయాలు National Income ను 25 per cent increase చేయడము, 80 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమని తెలియజేశారు. Second Five Year Plan పూర్తి అయ్యేలోపుగా దేశం మొత్తమీద 80 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమంటే నాకు కొంచెము అనుమానంగా ఉన్నది. ఇప్పుడు రెండవ పంచవర్ష ప్రణాళికకు 4,800 కోట్ల రూపా

యలు ఖర్చు పెట్టవలెనని ఉద్దేశించారు. ఈ 4,800 కోట్లరూపాయల రెండవ పంచవర్ష ప్రణాళిక అంత్యానికి 80 లక్షల మందికి ఉద్యోగము దొరుకుతుందని అన్నారు. ఈ ఉద్యోగాలు Seasonal, Direct, Private Sectors లోను, Public Sectors లోను కలుగజేస్తారన్నమాట. దాని మూలకంగా మన ఆంధ్ర దేశములో 2.56 లక్షలు ఉద్యోగాలలో చేరతారా ? ఇది సాధ్యమవుతుందా అని నాకు అనుమానంగా ఉన్నది. First Five Year Plan లో రెండువేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. మన ఆంధ్ర దేశములో 65 కోట్ల రూపాయల వరకు ఖర్చు పెడుతున్నాము - మనకు కొంత అనుభవం కలిగింది. కనుక First Five Year Plan లో రెండువేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినప్పుడు, ఎంత మందికి ఉద్యోగాలు కల్పించామో చూడవలసియుంటుంది. మీ లెక్క ప్రకారం, First Five Year Plan అంత్యమయ్యే లోపుగా seasonal, direct, public and private sectors లో 35 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించవలసియుండినది. కాని మనము అది సాధించినట్లు కన్పడదు. First Five Year Plan progress report లో మనకు అటువంటి Figures ఏమి కన్పించలేదు. Central Government వారు ఇచ్చిన ఆ progress report లో, seasonal employ ment, లోను, direct employment లోను; public sectors లోను, private sectors లోను, ఏ 5, 6 లక్షల మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించినట్లు తెలుస్తున్నది. కాబట్టి ఈ Second Five Year Plan లో 80 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలి అనుకొంటూన్నప్పుడు అదే విధంగా, అదే proportionలో, first five year plan లో ఎందుకు ఉద్యోగాలు కల్పించలేక పోయామనేది ఆలోచన చేశారా ? దానికి కారణాలు ఏమిటో కనుకొన్నారా ? ఆ defects correct చేయడానికి మీరేమి ఆలోచన చేశారో తెలియజేయలేదు. ఈ 80 లక్షలలో, కొన్ని గవర్నమెంటు ఉద్యోగాలు ఉండవచ్చు. వాటిని లెక్కచేసి, ఎంత మందికి ఇవ్వగలుగుతామని చెప్పడం సులభసాధ్యమేమో గాని, private sectors లోను, seasonal indirect employment లోను ఏ విధంగా మీరు ఈ target ను fulfil చేయగలుగుతారనేది మీ budget speech లో ఎక్కడ కన్పించలేదు. ముఖ్యమంత్రిగారి ఉపన్యాసము, Major portion, రెండవ పంచవర్ష ప్రణాళిక మీద ఆధారపడి ఉన్నది గనుక 80 లక్షల మందికి దేశము మొత్తంమీద అయితే మన ఆంధ్ర దేశములో 2.56 లక్షల మందికి ఏ విధముగా మీరు ఉద్యోగాలు కల్పిస్తున్నదిన్నీ మీ అనుభవము రీత్యా తెలియజేయక పోయి నందుకు విచారిస్తున్నాను. తరువాత Development గురించి చెప్పారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో, మొదటి పంచవర్ష ప్రణాళికలో మాదిరి గానే Irrigation పైన ఎక్కువగా ఖర్చు పెడు

Sri B. Rathnasabhapathy] [8th March 1956

తున్నామని చెప్పారు, ఎందుకంటే, మన ఆంధ్ర దేశములో ఉన్నటువంటి water resources లో ఈ రోజు మనము 15 per cent మాత్రమే ఉపయోగించుకొంటున్నాము. మిగతా 85 per cent అట్లాగే ఉండిపోయింది. దాన్ని వినియోగించి మన భూస్థితిని కూడ అభివృద్ధి పెంచడం మంచిదే Industrial Development విషయంలో ఏవో కొన్ని factories పెట్టబోతున్నామని, Paper Mills అభివృద్ధి చేయబోతున్నామని చెప్పారు. అంతవరకు మంచిదే. కాని industrial development గురించి మనము ఆలోచన చేసేటప్పుడు, దానిని వెంటనే employment potential కూడ అభివృద్ధిచేయవలసిన అవసరమున్నది. ఇప్పుడు First Five Year Plan లో industries పైన ఎక్కువ insist చేయబోతున్నారని ఉన్నది. Industries ఎక్కువ చేయడంలో వాళ్ల యొక్క ముఖ్యోద్దేశము employment potential ను అభివృద్ధి చేయడమే గనుక ఈ industrial development మనము చేసేటప్పుడు, ఏ మాత్రము employment potential కూడ అభివృద్ధి అవుతుందని కూడ మనము ఆలోచన చేయాలి. మనకు వచ్చిన లెక్కల ప్రకారం, 1949 నుంచి 1953 వరకు industrial development 28 per cent పెరిగింది. కాని దానికి proportionate గా employment potential పెరిగిందా అని నేను ప్రశిస్తున్నాను. 1940 నుంచి 1953 వరకు Industrial development 28 per cent పెరిగితే, employment potential 4 per cent మాత్రమే పెరిగింది. దీనికి కారణాలు ఏమిటి ? ఎందువల్ల మనము employment provide చేయలేక పోయినాము ? ఈ కారణాలన్ని ఆలోచించి, మీరు గడించునటువంటి అనుభవాన్ని సమీక్షచేస్తూ, ఆలోపాలను correct చేస్తారని నేను ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri M. NAGESWARA RAO :—అధ్యక్షా, ఆరితేరిన ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టినటువంటి ఈ ఆదాయవ్యయ పట్టిక చాలా ప్రశంసనీయమైనదని విపులముగా పరిశీలించిన మీదట ప్రతి ఒక్క సభ్యునికి తోస్తుందని నా ఉద్దేశము. దక్షిణా పథములో ఆర్థికశాకామాత్యులుగా బహుశా వీరు చేసినంత కాలము ఎవరుచేసి ఉండదని నా నమ్మకము. 1945 మొదలుకొని ఈ రోజువరకు చరిత్ర తీసుకుంటే, R. K. షన్ముఖంగాని, జాన్ మత్తాయిగాని, చింతామణి దేశ్ ముఖ్ గాని, వారు ప్రత్యేకంగా కాంగ్రెస్‌కు సంబంధించక పోయినప్పటికి, వారికి ఆర్థిక స్థితినిగురించి ఉన్న వివేకాన్నిబట్టి వారిని కేంద్ర ప్రభుత్వములో కూడ ఆర్థిక మంత్రులుగా తీసుకొన్నటువంటి విషయము అందరికి తెలిసినటువంటిదే.

ఆ సమయములో Finance Department ను గురించి మనకు ఒక్క చిక్కు గూడ ఏర్పడింది. మనము ఉమ్మడి మద్రాసు రాష్ట్రమునుంచి వచ్చేసమయములో

యిక్కడ మనకు finance department కు సరియైన కార్యవర్గ ఎవరూ లేరే అనే ఒక ఆవేదనతో ప్రారంభమై మనము యిక్కడికి వచ్చాము. ఈ విషయము కూడ సభ్యులందరికీ తెలుసును. ఇప్పుడు మన ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు ప్రవేశపెట్టిన బడ్జటును చూచి చాలామంది సభ్యులు రకరకాలుగా, యిది ఏదో తల గడిచినంత పెద్ద పుస్తకమును తయారుచేసియున్నారని విమర్శించడముకూడ జరిగింది. అయితే గత మూడు సంవత్సరముల బడ్జటును అవగాహన చేసుకుంటే నేగాని క్రిందటి సంవత్సరము బడ్జటు ఆదాయవ్యయము ఎంత అది పోగా ఎంతమిగిలింది, తరువాత సంవత్సరము ఆదాయవ్యయములు ఎంత, దానిలో ఎంతమిగిలింది, అనే విషయములు ముందు బడ్జటులుగూడ చూస్తేనేగదా, యీ సంవత్సరపు బడ్జటు యొక్క విషయములు పూర్తిగా బోధపడగలవు? ఇంత పెద్ద పుస్తకమును తయారు చేశారు, యిందులోని విషయాలు అర్థముకాలేదని విమర్శిస్తే న్యాయముకాదు. ఒక సంవత్సరముయొక్క అనుభవమును చూస్తేనేగాని తరువాత సంవత్సరముయొక్క పరిస్థితులు బోధపడవు. క్రిందటి సంవత్సరపు అనుభవాన్నిబట్టి, యీ సంవత్సరపు బడ్జటు తయారుచేయగలిగారనే సంగతి గుర్తించాలి. ఈ విషయముకూడ చాలా మంది సభ్యులకు తెలుసుననుకుంటాను. కేంద్రప్రభుత్వముగూడ యీ బడ్జటులను తయారుచేసే నూతన విధానము, యిది ఏవిధముగా తయారుచేస్తే, ప్రజలకు, సభ్యులకు సులువుగా బోధపడుతుంది, దారిలో పోయేవాడు ఎవరు యీ బడ్జటు చూచినా, సులువుగా బోధపడేమార్గము ఏమిటి, యీ బడ్జటు ఎట్లా తయారు చేయాలి, దీనికి మార్గాలు ఏమిటి, అనేవిషయాలు కేంద్రప్రభుత్వమువారి పరిశీలనలో యిదివరకే ఉంటున్నవి. అమెరికా, ఇంగ్లండు మొదలైన యితర విదేశాలలో గూడ, యీ బడ్జటు తయారీ, పార్లమెంటరీ విధానములో ముందంజవేసే ప్రభుత్వాలుకూడ, యీ రోజువరకుగూడ బడ్జటుఅనేది ఏ రూపములో ఉండాలనేది తెలుసుకోలేక పోతున్నారు. ఏది ఏమైనప్పటికినీ మనకు ఆంధ్రరాష్ట్రము యేర్పడి కొద్దికాలమే అయినది. ఈ స్వల్పకాలములో మన ప్రభుత్వముయొక్క ఆర్థిక శాఖమంత్రి సాధించిన విషయాలుఅన్నీ మనకుతెలుసు. కాని బడ్జటును ప్రతి సభ్యుడు విమర్శించకపోతే, తన నియోజకవర్గములోని ప్రజలు యేమనుకుంటారో నన్న ఉద్దేశ్యముతో విమర్శిస్తున్నట్లుగా కన్పిస్తున్నది. ఈ విషయము చాలామంది సభ్యులుకూడ విమర్శిస్తూచెప్పారు. ఇది వాస్తవమైతే, అయియుండవచ్చు. కాని ప్రభుత్వము తలపెట్టే ప్రతి సంస్కరణకు ఆదాయవ్యయమునకు ప్రతిశాసనసభ్యుడు ఎంతబాధ్యుడో, వివేకముగల ప్రతి ఆంధ్రుడుకూడఅంతే బాధ్యుడుఅనే విషయము ఆంధ్ర ప్రజానీకానికి తెలుసును. ఈ విషయము మన రాష్ట్రములోని ప్రజానీకము నకేకాదు,. యావద్భారత దేశములోని ప్రజానీకమునకంతటికినీ తెలుసును. మన

అర్థికమంత్రిగారు రాబోయే సంవత్సరపు బడ్జటును ప్రతిపాదిస్తూ ఒక విషయము చెప్పారు. వారు చెప్పడములో బావితరాలవారు మనలను దూషిస్తారు, అది మనలను ఆభియాసము పెట్టుతుందని అన్నారు. ప్రభుత్వము విద్యాసంస్కరణలు ప్రవేశ బెట్టుతున్నారు. అందులో ప్రైవేటు విద్యార్థులకు 11 సంవత్సరాల వయస్సు దాటితేనేగాని ఫస్టుఫారములో చేర్చటానికి వీలులేదనిన్నీ, III form లో చేర్చటానికి అంతకంటె వీలులేదనిన్నీ, యీ సంస్కరణ ఒక్క మన ఆంధ్రదేశానికి మాత్రమేనని తెలుస్తున్నది. ఈ మధ్య మనరాష్ట్రపు సర్వీసు కమిషనువారుకూడ విద్యార్థులందరినీ గురించి ఒకవిధమైన న్యూతనను తెలియపరచినందున నేను యీ శాసనసభలోనే ఒక Adjournment motion నుగూడ ప్రతిపాదించిన విషయము సభ్యులందరికీ తెలుసును. అటువంటివారికి సరియైన సమాధానము చెప్పలేకపోవటానికి కారణము మన నూతన విద్యావిధానము ఆ స్థితిలో ఉండడమేనని అంటున్నాను, పదుకొండు సంవత్సరముల వయస్సువస్తేగాని I form లో చేరటానికి వీలులేదనిఅంటే; అప్పటికి యింకా 15 రోజులకుగాని ఆవయస్సు పూర్తికానివారు హార్డన్ కాలేజిలో స్తే చేరటానికి దరఖాస్తులు call for చేసినప్పుడు, దరఖాస్తులు పంపుకునే విద్యార్థులు పదకొండు సంవత్సరాల వయస్సుకు తగ్గకుండావుండేవారు పన్నెండు సంవత్సరాల వయస్సుకు మించనివారు దరకొస్తులు పంపుకోవాలి, అని కోరుతూ పైగా వారికి S. S. L. C. standard ఉండాలి, అని కోరితే, అప్పుడు యీలాంటి అర్హతలేనివారైనారు. అర్హతగలవారికైనా ఆ sandard లేనందువల్ల competition పరీక్షలో తప్పిపోయినారన్నే సంగతి అందరికీ తెలుసును. ఇకపోతే ముఖ్యమంత్రిగారు, యితర మంత్రులు, శాసనసభ్యులు, వివేకముగల ప్రతి ఆంధ్రుడుకూడ మనలో I. A. S., I. F. S., I. A. A. S., I. T. S. పరీక్షలువుంటే, అందులో ఒక్కదానిలోకైనా ఉత్తర్ణుడైవచ్చినవాడు ఒక్కడు గూడలేదని చెబుతున్నారు. దీనికితోడు ఇప్పుడు ప్రభుత్వము ప్రవేశ బెట్టి నూతన విద్యావిధానముకూడ మరింత అధ్వాన్నముగా తోడ్పడుటకు అవకాశము కలిగించుచున్నది. నూతన విద్యావిధానమువల్ల 16, 17 సంవత్సరాల వయస్సు వచ్చేటప్పటికి, S. S. L. C పూర్తికావడం 22, 23 సంవత్సరాలకుగాని ఏ విద్యార్థికిఅయినను Post-graduate course complete కానేరదు. అప్పటికి I. A. S వగైరా పరీక్షలకు కూర్చోవాలంటే, ఏ విద్యార్థికైనను యింకను ఏ ఒకటి రెండు సంవత్సరాలో మిగులు వుండివుంటే, ప్రతి సంవత్సరము యీ I. A. S వగైరా పరీక్షలు ప్రభుత్వము పెట్టుతారనే నమ్మకము ఎక్కడ? అప్పుడు ఆ విద్యార్థికి మిగిలివున్న ఒకటి, రెండు సంవత్సరాలలో, ఆ పరీక్షకు కూర్చోటానికి అతనికి అవకాశము లేకపోవచ్చు. అలాంటప్పుడు, ఆ విద్యార్థి ఎంత ప్రవీణుడైనను, అతను I.A.S. వగైరా

పరీక్షలకు కూర్చోటానికి అవకాశములేక ఊరకఉండి పోవలసివస్తుంది. చివరికి అతను I. A. S వగైరా పరీక్షప్యాసుఅయి, ఉన్నత ఉద్యోగము సంపాదించుకోలేని పరిస్థితి యేర్పడుతుంది. అతివృష్టి, అనావృష్టిఅని Registered documentsలో వ్రాసేమాదిరిగా, ఒకవేళ తప్పేవాడికే ఆ పరీక్షలకు కూర్చోటానికి అవకాశము కలగవచ్చునేమోగాని, ప్యాసుఅయ్యేవాడికి అవకాశములేక పోవచ్చును, లేదా ఒకవేళ అతనికి అవకాశమువున్ననూ జబ్బుచేయవచ్చును. ఆ కారణముచేత కూడా అవకాశము లేకుండా పోవచ్చును. బాగాచదివి అన్నివిధాలుగా ప్యాసుఅయ్యేవాడు, ప్యాసుఅయినప్పటికినీ, అయిదు Optionals పెట్టుతారనిన్ని, ఆ అయిదింటిలో Post graduate గా ఉన్నవాడుగాని, మామూలుగా చదుకున్నవాడుగాని M. A. ప్యాసుఅయిన తరువాత కనీసము రెండు మూడు సంవత్సరాలలో ప్రత్యేకమైన కృషిచేయవలసిందేకాని, సాధారణ పరిస్థితులలో చదువుకుని తయారై ఆ పరీక్షలలో నెగ్గటానికి సాధ్యపడదు. కాబట్టి యీ పదకొండు సంవత్సరాలు అనేదివుంటే, భావితరాలవారు దూషిస్తారు, ఎత్తిపొడుస్తారుకూడా, అనే మాట అడ్డువస్తుందని ఆర్థికమంత్రిగారు చెప్పారు. ఆ విధముగా దూషించడము వారిని ఒక్కరినేకాదు; కేంద్రమువారుకూడ దూషించబడుతారు. ఎందువల్లనంటే, యిది యావద్భారత దేశమునకు సంబంధించిన విషయము. కాబట్టి మన ప్రణాళికలోనూ, కేంద్రప్రభుత్వమువారి ప్రణాళికలలోను, ఏదైనా వ్యత్యాసము ఉంటుందేమో చూచి, దాన్ని సవరించటానికి ప్రయత్నించవలసిందని మనవి చేస్తున్నాను.

రెండవది, ఈ మధ్యనే పొగాకు విషయములో Purchase tax అనేది వేశామని మంత్రిగారు చెప్పారు. పైగా యిది ఒక సంవత్సరమునకు మాత్రమేనని యీ సంవత్సరము దీనియొక్క ఫలితములను చూచుకొని, వచ్చేసంవత్సరము, దీనిని యింతటితో ఆపడమో. లేక మరొక సంవత్సరానికిగాని, లేక శాశ్వతముగా ఉండేటట్లుగాని పొడిగించడమో చూద్దామనికూడ రెవిన్యూమంత్రిగారు చెప్పారు ప్రథమ సంవత్సరము కాబట్టి approximate గా లెక్కచూచి యీ Purchase Tax కట్టుతారనుకోండి. అది కట్టినతరువాత పొగాకు కొంటారు. కొనిన ఒకనెల తరువాత లెక్కచూస్తే, యీ Purchase tax వల్ల పుట్టి ఒకటింటికి సుమారు 30, 35 రూపాయలదాకా అదనముగా పడేటట్లుగా ఉంటుందని తేలుతుంది. దాని మీద వ్యాపారస్థులందరు యీ Purchase tax అనే నెపముమీదగాని, లేక మరొకనెపముమీదగాని, మాకు లాభాలు తగ్గుతున్నవి, కాబట్టి ప్రతి సంవత్సరము జనవరినెల చివరగాని, ఫిబ్రవరినెల మధ్యగానిచూస్తే, పుట్టికి 100, లేక 150 రూపాయలు యీ Purchase tax వల్ల ధరపడిపోయిందనే నెపము చూపించి, యీ tax పనికిరాదు అని అనవచ్చు. కాబట్టి ఆర్థికమంత్రిగారు తన యితర సోదర

Sri M. Nageswara Rao] [8th March 1956

మంత్రులతోగూడ సంప్రదించి యీ విషయములో ఒక సమగ్రమైన నిర్ణయమునకు రావలసిన అవసరమువున్నది. ఈ పొగాకును చేసేటప్పుడు tax వేయడమో, లేక Purchasing చేసేటప్పుడు మొదటసారిగానే tax వేయడమో, లేకపోతే మన దేశమునుంచి విదేశాలకు వెళ్లేటప్పుడు యీ tax వేయడమో, యిందులో యేదిచేస్తే ప్రభుత్వానికి అర్థికఆదాయము ఖచ్చితముగా వస్తుందోచూచి, ఆలోచించి చేయవలసిన విషయములని మనవి చేస్తున్నాను.

ఇక మూడవ విషయము ఒకటి ఉన్నది. అందులో ఒకటిమాత్రమే చాలా విచిత్రముగా ఉన్నది. ఒక ఉద్యమాన్ని ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో మన అర్థికశాఖమంత్రి గోపాలరెడ్డిగారు లేవదీశారు. దానికి Women's Welfare Department అని అన్నారు, బహుశా భారతదేశములో ముఖ్యంగా దక్షిణాపథములో మొట్టమొదట యీ Women's Welfare Department ను ఆనాడు మద్రాసు ప్రభుత్వములో వారు అర్థికశాఖమంత్రిగా ఉన్నప్పుడు start చేయించారు. దానికి దకొన్ని లక్షలుగూడ కేటాయించారు. కాని యిక్కడ బడ్జటును బాగుగా పరిశీలించిచూస్తే, మహిళాలోకానికి గోపాలరెడ్డిగారు అన్యాయము చేయరు, చాలావరకు మహిళా పక్షపాత్రుడు అని పేరుగూడ గడించినవారైనప్పుడు యిక్కడగూడ మహిళాశాఖకు ఏ మాత్రముగూడ డబ్బు వినియోగించక పోవడము చాలా హాశ్యాస్పదముగా ఉన్నది. (Laughter).

తరువాత మనలను యిప్పుడు మాత్రము అంటుజాతిలాగు, రాహుకేతువులని అనుకుంటారో, లేకపోతే జరాసంధులని అనుకుంటారోగాని, యిందులోవున్న మంచి చెడులు ఎవరికీ అర్థముకావడములేదు గాని భారతదేశములో ప్రవేశపెట్టబడిన మద్యపాన నిషేధము మనలను ఏ రకంగా బాధిస్తున్నదో మన కందరి తెలుసు. ఈ మద్యపాన నిషేదమువల్ల ప్రభుత్వముపైన ఎవరికైనా విశ్వాసముఉంటే, అది ఎందుకు ఉండకూడదు అని అంటాను ? నేను యీ ప్రభుత్వాన్ని సృష్టించాను. యీ స్వరాజ్యమును నేను సాధించాను, యివి సాధించినది నేనేనని అనుకునే కాంగ్రెసువారు ఎవరైనా తనకు ఆత్మగౌరవము ఉన్నదా లేదా అనేది ఒకసారి పరీక్ష చేసుకునిచూస్తే మాత్రము, పల్లకుగా బజారులో ఉపన్యాసము చేయటానికి ముందంజ వేయలేని పరిస్థితిమాత్రము తప్పకుండా వస్తుంది కారణము యేమిటంటే గ్రామాలలో కరణము, మునసబులు యీ యిద్దరుఉంటేనే ప్రభుత్వము ఉన్నట్లు, ఇదిగో యిక్కడ వేపచెట్టుఉన్నది అని కరణముగాని, మునసబుగాని వ్రాస్తే దానికి జమఖర్చులు ఏ లండన్‌లోనో ఉన్నవి అనిచెప్పిన రోజులు మనకు గతములో

ఉంటూవచ్చినవి. ఆ విధముగానే గ్రామములోని కరణము, మునసబు, వెట్టిలు, పోలీసులు, యింకను ఆ గ్రామములోఉండే పెత్తందార్లు అందరికీకూడ కలిసి, ఎవరైనా కల్లుతాగినట్లయితే అదితప్పు, సారాయికొస్తే తప్పుఅని తెలిసినప్పటికిని, అక్కడ ఏయాభైయో, నూరో రూపాయలు ఖర్చుచేస్తే, అప్పుడు ప్రభుత్వమే లేదు సరికదా, ఏ నేరముఅయినా చేయవచ్చు నూరురూపాయల ఖర్చుతో మనము ఎంతపనిఅయినా చేసుకోగలుగులాము అనేది అపోహపోలేదు. ప్రభుత్వము తరఫున పనిఉంటే, ఆరోహ అవరోహణలు ఎంతకృషి చేసినప్పటికిని, మామూలు మాన వునికి ప్రభుత్వముపైన విశ్వాసముమాత్రము పూర్తిగా తుడిచి వేయటానికి పనికివచ్చే యీ పరిస్థితులలో మనము అందరముకూడాకలిసి ఎంతో కృషిచేయవలసియున్నది. ఈ రాబోవు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోనే మనకు కేంద్రప్రభుత్వమువారు చక్కటి సూచనలు యిచ్చారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద ప్రభుత్వం తల పెట్టిబోయే అభివృద్ధి కార్యక్రమాలు private agencies కు యిచ్చేటట్లయితే, అందులో విద్యార్థులుకూడ ఎంతోకృషి చేస్తారనికూడ తెలుస్తున్నది. ఈ సందర్భం మన ముఖ్యమంత్రిగారికిగూడ తెలుసును. వెనుక శాసనసభ్యుడుగాఉన్న రామి రెడ్డిగారు చనిపోయినప్పుడు నేను దుగ్గిరాల నియోజకవర్గపు Bye-elections లో వున్న వల్లభాపురము వగైరా గ్రామాలలో మన నాయకులందరువచ్చి ఉపన్యా సాలుచేస్తే, విద్యార్థులందరు చాలా ఆవేశపరులై కుండలన్నీ బద్దలుకొట్టారు. ఆ సమయములో పోలీసువారు సరియైన మద్దతు యివ్వనవసరము లేకుండా గ్రామ ములోవున్న పెత్తనందార్లకే మద్దతు యివ్వడమువల్ల, విద్యార్థులయొక్క ఆవేశము లను, అల్లర్లను అణచివేయగలిగారు. మొన్న ప్లానింగు కమిషనువారుకూడ యీ అభివృద్ధి కార్యక్రమములు private agencies కు, యువకులకు, విద్యార్థులకు అప్పజెప్పి వారికి సరియైన మద్దతు, సహకారము గ్రామస్థులయిస్తే, యీ పనులు సక్రమంగాను తొందరగాను నెరవేరగలవనికూడ సలహాయిచ్చారు. కాబట్టి యీ పనులుఅన్ని విద్యార్థులద్వారానే, వారిని ఎక్కువగా ప్రోత్సహించి, చేయిస్తే, తొందరలో పనులు నెరవేరగలవని నా నమ్మకము.

అధ్యక్షులవారు గంటకొట్టుతున్నారు. టైముఅయిందని అంటున్నారు. నాకు మాట్లాడటానికి యింకా ఎన్నోసంగతులు వున్నవి. ఏదో సామెతచెప్పినట్లు, పంక్తి భోజనమునకు ముందు వెట్టిమాటలకు వెనుక, పోవాలి అన్నట్లుగా, భోజనము నకు ముందుపోయి కూర్చున్నవాడికి అన్ని పిండివంటలతో సహాచేరినవట. చివరికి పోయినవాడికి ఏవీ లేకుండా పోయినవి. అలాగే వెనుకపోయిన వెట్టికి మిగిలిన చిన్నమాటనే తీసుకుని బయలుదేరినాడట. అట్లాగే ముందు మాట్లాడటానికి chance వచ్చినవారికి 15 నిమిషములు, చివరకు మాట్లాడినవారికి అయిదు నిమిష

Sri M. Nageswara Rao] [8th March 1956

ములు ఆ విధముగా time దొరికినది. ఏదో పానుగంటివారి జంగాలశాస్త్రి మాదిరిగా నేను అరుతాపులదాగా ఎన్నో సంగతులు వ్రాసుకుని వచ్చాను. అది జేబులోనుంచి బైటకు తీసేటప్పటికే నాకు యిచ్చినటైము కాస్తా అయిపోయింది. అవకాశము చాలనందులకు చింతిస్తూ, నేను విరమిస్తున్నాను.

SRI V. KODANDARAMA REDDI:—అధ్యక్షా, ఈ రోజు ప్రవేశ పెట్టబడిన బడ్జెటు ఎక్కువ సంతోషకరంగా లేనప్పటికీ, మనం నిరుత్సాహపడవలసిన అవసరంలేదు. ఏ మంటే ఇతర రాష్ట్రాలలో కూడా లోటుబడ్జెటులే ప్రవేశ పెట్టబడినవి. వాటితో పోల్చిచూస్తే మనకు 3 కోట్ల చిల్లరలోటు మాత్రమే కనబడుతోంది. ఈ లోటును భర్తీచేసుకోడానికి మనకు ఎక్కువ అవకాశా లున్నాయి. ప్రభుత్వంవారు ఈ లోటునుగురించి ఆలోచిస్తూ కూర్చోకుండా, ఇతర విధాలైన పన్నులువేసి అవసరమైన అభివృద్ధి పథకాలను చేపడితే, ప్రజలకు కొంత వరకైనా మేలుచేసే వారవుతారు. ఈ బడ్జెటు ఉపన్యాసాలలో సభ్యులందరూ తమ తమ నియోజకవర్గాల ఇబ్బందులను గురించి చెప్పారు. ఈ ఇబ్బందులన్నీ ఒక సంవత్సరంలో తీర్చాలంటే ప్రభుత్వానికి చాలా కష్టమే. ఇప్పుడు ప్రభుత్వం ఏమి చేస్తోందంటే Major Irrigation, Electricity Scheme లు జనసామాన్యానికి ఉపయోగపడేటట్లు చేయడానికి చూస్తున్నారు. కాని శాసన సభ్యులు వారి వారి నియోజకవర్గాలకు పోయారంటే చిన్న చిన్న పనులు చేయించమని అక్కడ ప్రజలడుగుతారు. ఏదైనా గ్రామానికి పోయామంటే ఒక బావి త్రవ్వించ మంటారు. ఇంకొక గ్రామం వారు చిన్న రోడ్డువేయించ మంటారు. ఇవన్నీ కూడా అక్కడ ప్రజలకు ఆ సభ్యులుచేస్తే తప్ప ప్రజల దృష్టిలోవారు శాసన సభ్యులని అనిపించుకోడానికి వీలు లేకుండా ఉంటుంది. ఈ విషయం కాంగ్రెసుపార్టీ మీటింగులలో కూడా మంత్రులకుచెప్పి ఉన్నాం. ఇది క్రొత్త పథకంగా కనపడవచ్చు. కొంత ఆశ్చర్యంగా కూడా ఉండవచ్చు. ఈ పథకాన్ని ఒక సంవత్సరం అమలులో పెడితే దాని ఫలితం మనం చూడడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు ప్రతిజిల్లాలో కూడా మన గవర్నమెంటువారికి అక్కడున్న కలక్టర్లే ఏజంట్లు. ప్రతి జిల్లా కలక్టర్ల స్వాధీనంలో 10 లక్షలో, 20 లక్షలోపెట్టి ఆయా నియోజకవర్గాలలో సభ్యులు చిన్న చిన్న పనులు చేయించమని కోరినప్పుడు-అనగా ఏదైనా Minor Irrigation పని కాని, ఒక బావికాని, ఒక Road కాని—కోరినప్పుడు కలక్టర్లకు full powers ఇచ్చి అప్పటి కప్పుడే వారు ఆ పనులు నెరవేర్చేటట్లుచేస్తే, ఆ సభ్యులు వారి నియోజకవర్గాలలోవారి బాధ్యతలు నెరవేర్చడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వంవారికి మనవి చేస్తున్నాను. ఇది మనం ఆచరణలోపెట్టి నట్లయితే ఇతర

రాష్ట్రాలకు మార్గదర్శకుల మవుతాం. ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధపుచ్చుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ బడ్జెటులో major irrigation, electricity పనులకు ఎక్కువ ద్రవ్యం కేటాయించారు. మనకు ముఖ్యమైనది ఆరోగ్యం. ఈ రోజు గౌరవ సభ్యులు రమణారెడ్డిగారు బ్రహ్మయ్యగారు చెప్పినట్లు వైద్య సహాయ విషయంలో మన బడ్జెటు చూస్తే నిరాధారంగా ఉన్నాం. ఇప్పుడు Kurnool Hospital కు Capital Expenditure గా ఎన్నో లక్షలు ఖర్చు పెడుతున్నాం. ఇటువంటి ఖర్చులో సగం ద్రవ్యం గ్రామాలలో వైద్య సహాయంకోసం ఖర్చు పెట్టడం ఉచితమని నా అభిప్రాయం. ఇక రహదార్ల విషయంలో జిల్లాబోర్డుల పరిస్థితి ప్రభుత్వానికీ తెలిసిన విషయమే. జిల్లాబోర్డులకువచ్చే ఆదాయం చాలా తగ్గిపోయింది. నాటి పరిస్థితి చాలా హీనంగా ఉంది. ఈ బడ్జెటులో రోడ్లకు 11 లక్షలు చూపించారు. ఈ 11 లక్షలూ ఒక జిల్లాలో, ఒక తాలూకాకు కూడా చాలదని నా భావం. ఈ రోడ్ల యొక్క దుస్థితి గమనించి జిల్లాబోర్డుల నుండి ఇవన్నీ ప్రభుత్వం స్వాధీనం చేసుకుని వాటిని బాగుచేయవలసిందని నా యొక్క మనవి. ఇప్పుడు గవర్నమెంటువారు రైతులమీద పన్నులు వేయుటకు direct taxation పద్ధతి అవలంబిస్తున్నారు. ఈ direct taxation పద్ధతి చాలా వఱకూ తగ్గించుకునే మార్గం చూడాలి. Indirect taxation పద్ధతులు ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని యోచించడం మంచిది. ఏ tax పడ్డా రైతుల మీదే ఆ భారం పడుతుందనే విషయం అందరూ ఎరిగినదే. అది రైతులు భరించక తప్పదు. రైతులమీద వెయ్యడం కాకుండా ఇతర మార్గాలు సభ్యులు అప్పుడప్పుడు చెబుతూ ఉన్నారు. ఈ బడ్జెటు సమావేశంలో కూడా చెప్పారు. Bus Transport ని గురించి మాట్లాడుతూ, Bus Routes Auction వేయవలసిందని ఎన్నాళ్ళనుంచో చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు దాని విషయమై ఒక కమిటీ వేస్తాను, దానికి మీ రందరి అభిప్రాయం అనుకూలంగా ఉంటే చేస్తానని సెలవిచ్చారు. వేలం వేయడం అంటే చాలా గౌరవహీనంగా పైకి కనపడవచ్చును. కాని దీనివల్ల ఎవరికీ ఇబ్బందిలేదు. దీనివల్ల నష్టంలేదు. ప్రభుత్వానికి ఆదాయానికి మంచి మార్గం నిన్న గోపాలకృష్ణారెడ్డిగారు చెప్పారు. మా జిల్లాలో Mica Mines ఎక్కువగా ఉన్నవి. ఆ micaకు గవర్నమెంటువారికి royalty చెల్లిస్తున్నారు. ఈ royalty ఏ 30 సంవత్సరాలో 40 సంవత్సరాల క్రిందటనో mines కు బొత్తిగా విలువ లేనప్పుడు నిర్ణయించారు. ఇప్పుడు mica ధర నూటికి నూరింతలుపైని పెరిగింది. ఈ royalty అట్లాగే ఉంచడం ఏమిటి, ఈ విషయం ప్రభుత్వ దృష్టికి ఎందుకు తీసుకుపోలేదని ఆ mica తీసేవాళ్లే చెబుతున్నారు. దీనికి Legislation అవసరంలేదు. Administrative Order లో ఈ royalty పెంచడానికి అవకాశం ఉంది. ఈ విషయం యోచించ

Sri V. Kothandarama Reddi] [8th March 1956

మని నా సలహా. ప్రధాన మంత్రిగారి ఉపన్యాసంలో నెల్లూరుజిల్లాలో Monsoon చాలా అనుకూలంగా ఉందని చెప్పారు Ceded Districts లో కూడా వర్షాలు బాగా పడ్డాయి. Circar జిల్లాలలో కూడా కొన్ని చోట్ల floods వల్ల పంటలు పాడైనప్పటికీ మిగిలిన చోట్ల బాగా పండిందన్నారు. నెల్లూరుజిల్లాలో నాకు తెలిసి నంతవరకూ గూడూరు, కొవ్వూరు, నెల్లూరు, కావలి తాలూకాలలో మెట్ట ధాన్యం పండించే చోట్లగాక, వరిధాన్యం పండించేచోట వర్షాలు చాలా తక్కువై పైరు నష్టపడినవి. పూర్తిగా పోవడం అంటే సర్కారు లెఖల ప్రకారం నాలుగణాల ఫలితంకంటె తక్కువగా ఫలితం కరణం వ్రాసాడంటేకాని remission ఇవ్వరు. పరిస్థితులు గమనించి నాలుగణాలు ఫలితం వ్రాసినప్పటికీ కావలి, నెల్లూరు తాలూకాలలో remission ఇస్తే గౌరవంగా ఉంటుంది. ఈ విషయమై కలక్టర్లకు ఉత్తరవులు ఇవ్వవలసిందని మనవి చేస్తున్నాను. నిన్న శంకరయ్యగారు కూడా చెప్పారు. మా జిల్లాలో కొన్ని చెరువు తట్టు భూములలో Grow More Food Campaign రోజులలో సాగుబడిచేయడం, వాళ్లను అందులోనుంచి evict చేయడానికి ప్రయత్నిస్తూ ఉండడంవల్ల చాలా ఆందోళనగా ఉంది. ఈ విషయమై ప్రభుత్వంవారు serious గా ఆలోచించి ఏదో ఒక పద్ధతి చెయ్యాలి. వీళ్లు సాగు బడి చేయకుండా పోవడమో, చేస్తే దాన్ని ఆమోదించడమో ఏదో ఒక పద్ధతిచేస్తే బాగుంటుంది. ఇప్పుడు Non-Gazetted servants ముఖ్యంగా ప్రభుత్వానికి వెన్నెముక వంటివారు. Non-gazetted service వారే పనంతా చేస్తారు. పెద్దవారు notes మీద క్రింద దస్కతు పెడతారుగాని తక్కిన పనంతా non-gazetted service వారే చెయ్యాలి. ముఖ్యంగా సెక్రటేరియట్ సర్వీసు. Kurnool లో Secretariat Service లో Graduate అయితే కాని recruit చెయ్యరు. ఆ graduate యొక్క జీతం 51 రూపాయిలు. వారు ఆ జీతంలో కర్నూలులో పని చేయగలరా అని ప్రభుత్వం యోచించాలి. ప్రభుత్వానికి financical position విషయంలో బాధాకరంగా ఉండవచ్చు. Indirect పద్ధతులలో taxes వేస్తే సంతోషకరంగా ప్రజలు ఇస్తారు. ప్రభుత్వం ఈ విషయాలు ఆచరణలోపెట్టినప్పుడు మేము కూడా ప్రజలకునచ్చ చెప్పడానికి అవకాశం ఉంటుంది.

(At this stage, Mr. Deputy Speaker occupied the Chair.)

SRI B. RAMA REDDI :—గౌరవ ఉపాధ్యక్షా, మన మేధావంతులు శాంతిప్రియులు, కళాప్రియులు, కళావంతులు, అంటే తప్పుపట్టారు. అయితే కళావంతులు మేధావంతులు రెండూ ఒకటే, అని నా అభిప్రాయము. అటువంటి మన ముఖ్యమంత్రిగారైన గోపాలరెడ్డిగారు ప్రవేశపెట్టిన ఆయవ్యయపట్టిక కేవలము నూటికి నూరుపాళ్లు అభినందనయోగ్యము కాకపోయినా అభిసంశనపాత్రం మాత్రం కాదు అని మనవిచేసికుంటున్నాను. బహుశః ఇది త్రిశంకుస్వర్గం అనుకొనవచ్చును. కాని ఈ పద్ధతే మంచిదని ముఖ్యమంత్రిగారు సెలవిచ్చేరు. వారు సూచించిన విషయాలను తీసుకొంటాము. నన్నయ, తిక్కన, బమ్మెరపోతన అల్లసాని పెద్దన, రామరాజభూషణుడు మొదలైన మహా మహుల పాదరేణువులచే పవిత్రమైన తెలుగుభూమి ఏకఖండంగా ఉండాలని అన్నారు. అంటే తెలుగుభాష అంత ప్రధానముగా పరిగణింపబడేదని అనుకుంటాను. అటువంటి తెలుగుభాషను ఉన్నతస్థాయికి తీసుకొనివచ్చే ఏర్పాటుఏమైనా ఈ బడ్జటులో ఉన్నదాఅంటే ఏమీ గోచరింపడములేదు. వారు విద్యావిధానము విషయమైచేసిన సూచనలుబట్టి అది అధ్వాన్నస్థితికి వస్తుందేమోనని నేను భావిస్తున్నాను. ప్రైవేటు స్కూల్సునుండి వచ్చేవారికి 2వ ఫారముకంటే ఎక్కువ క్లాసులో ప్రవేశించే అర్హతలేదని వారు అన్నారు. శాంతినికేతనములో గురుకులవాసం శిక్ష పొందిన, డాక్టరుఅయినట్టి శ్రీ గోపాలరెడ్డిగారివంటివారు ప్రైవేట్ స్కూల్సు విద్యాభివృద్ధిని గమనించకుండా పోవడము కొంచెము శోచనీయముగా ఉన్నది. ఈనాడు ప్రత్యేకవిద్యలో ఆరితేరిన ఉపాధ్యాయులకు విద్య వచ్చునా అని పదేపదే చెప్పినాకూడా మంచిదని అనుకొంటున్నాను. అటువంటి వారివద్ద శిక్షణపొందిన విద్యార్థులు అయిదుసంవత్సరాల తర్వాతకూడా ఏ విధముగా పనికివస్తారో నాకు అర్థంకావడములేదు.

THE HON. Dr. B. GOPALA REDDI :—All india policy గా S. S. L. C కి ఇన్నిసంవత్సరాలు ఉండవలెనని కాలేజీకి వచ్చినప్పటికి ఇంత ఉండాలని inter-university board, educational ministers conference లో ప్యాసుచేసినారు. ఏమో కొత్తగా ఏదో అన్వేషించింది, Einstein పనిచేసింది కాదు.

Sri B. RAMI REDDI :—విద్యావిధానములో ప్రాథమిక విద్యలో ఉపాధ్యాయులుగా ఉండేవారు మన తెలుగుభాషలోఉన్నట్టి అమరం, ఆంధ్రనామ సంగ్రహంలో కించిత్తయినా ప్రవేశము ఉన్నవారు లేనేలేరు. ఒకవేళ higher grade నుంచి సెకండరీగ్రేడు ఉపాధ్యాయులను పెట్టినాకూడా

Sri B. Rami Reddi] [8th March 1956

వారికి తెలుగులో ఎంత ప్రవేశములేదు అని చెప్పితే తప్పదేమో. సాధారణముగా మనము ఆర్థికముగా బైటకు రావలెను అని ప్రయత్నము చేసినా నైతికాభివృద్ధి లేనిదేశము, నైతికాభివృద్ధి కానటువంటివి ఏనాడూ వృద్ధిపొందవని మనవి చేస్తున్నాను. కావుననే నైతికాభివృద్ధిని యివ్వవలసిన, యివ్వగలిగిన ఉపాధ్యాయ వృత్తిని గౌరవప్రదముగా చెయ్యవలెననే, అవసరము ఎంతయినా ఉన్నదని మనవిచేస్తున్నాను. నైతికాభివృద్ధి రావలెననిఅంటే మనస్సు సంతృప్తికరముగా ఉండవలెను. అప్పుడే వారికి నైతికాభివృద్ధిమీద మనస్సు పోతుంది. ఈనాడు ఉపాధ్యాయుల స్థితిచూస్తే బహుశః ఆర్థికలోపమువల్ల కష్టాలు వుండవచ్చును. ఎక్కువగా ఉపాధ్యాయులుగా ఉన్నారు. ఒక్కొక్కరికు ఒకరూపాయి యిచ్చినాకూడా ఎక్కువ కావచ్చును. అది నిజమేఅయినా నైతికాభివృద్ధిని పెంపొందింపచేసే విధానముతో ఖర్చు ఎక్కువ చెయ్యవలెను. దేశములో అనవసర ఖర్చులు కొంత తగ్గించినా మంచిదేమో. ప్రాథమిక విద్యావిధానములో వుంచి విద్యాప్రవేశము గల్గినవారిని ఏర్పాటుచేసి వారికి సక్రమమయిన జీతాలుయిచ్చి, వారిమనస్సు సంతృప్తిపరచి భావిపౌరులను నైతికప్రవర్తనలో అభివృద్ధి పొందేటట్లుచేస్తే దేశము మంచి పురోభివృద్ధి చెందుతుందని మనవిచేస్తున్నాను.

రెండవ విషయము. కడుపుకాలేవాడు ఎప్పుడుకూడా మన ఉపన్యాసాలవల్ల బాగుపడడు. కడుపు కాలకుండాఉండే మార్గము ఏదైనా చూడవలెను. ఉపాధ్యాయులు శిక్షణకు బాధ్యులు, పోలీసులు రక్షణకు బాధ్యులు. ఈ శిక్షణకు రక్షణకు బాధ్యులైన వారిద్దరిని ఒకవిధమైన ఆత్మ సంతృప్తికరమైన మార్గములో ఒక స్థాయికితెచ్చి వారిని విడిచిపెట్టితే వారు యిద్దరు మనదేశాన్ని అభివృద్ధికి తీసుకు వచ్చిననాడే మనదేశం బాగుబడుతుంది. మనప్రజలు బాగుపడతారు. మనం ఆనాడే గౌరవముగా తలయెత్తుకొని తిరుగుతాము. ఈ విషయములో కొంతశ్రద్ధ వహించవలెనని ప్రాధేయపూర్వకముగా మనవిచేసికొంటున్నాను.

నీటివనరుల విషయములో వారు మన పెద్దపెద్ద ప్రాజెక్టులకు ప్రాధాన్యము యిచ్చినారు గాని మైనరు ఇర్రిగేషను ప్రాజెక్టులను చాలా చిన్నచూపు చూచినట్లుగా ఉన్నది. వెనుకటి ప్రభుత్వంవేసిన వాటినే సాగిస్తున్నారు. వారిహయాములో మైనరు ఇర్రిగేషను పనులకు ఆదరణ చూపించలేదు. గొప్పగొప్ప ప్రణాళికలవల్లనే అభివృద్ధికాదు. వెనుకబడిన ప్రాంతములోను, రాయలసీమలోను, సర్కారుస్సలోను ఉన్నవారికి మైనరు ఇర్రిగేషను ప్రాజెక్టులవల్ల ఎక్కువ లాభము ఉంటుంది. ఉదాహరణకు మా తాలూకాలో కొండవాగులు, 50, 60, 70 వేలు ఖర్చుపెడితే, 2(0, 300 ఎకరాలను మార్చగలవి వున్నవి. తాలూకాకు 12, 13

లక్షలు పెడితే ప్రతి తాలూకానూ సస్యశ్యామలంచేసి గోదావరి డెల్టాతో సమానం చెయ్యగల అవకాశాలు ఉన్నవి. ఇటువంటివాటిని చిన్నచూపుగా చూస్తే మంచిది కాదు. పెద్ద, చిన్న రెండూ వృద్ధికి వచ్చిననాడే దేశం ఒకస్థాయిలో వుంటుంది. కాని గొప్ప గొప్ప ప్రాజెక్టులు కట్టుకున్నంత మాత్రముచేత దేశాన్ని సర్వతో ముఖాభివృద్ధికి తెచ్చినట్లు మనం అనుకునేదానికి వీలులేదు కాబట్టి ఈ మైనరు ఇర్రిగేషను ప్రాజెక్టులను ముఖ్యముగా వెనుకబడిన ప్రాంతాలలో మంచిదృష్టితో చూడాలని మనవిచేస్తున్నాను.

ప్రభుత్వానికి మాయని మచ్చగా పరిగణించబడేది బిక్షక సమస్య. సాధారణముగా నేను చూస్తున్నాను. నంద్యాలలో. కర్నూలులో బస్సులో కూర్చుంటున్నామంటే మహాప్రభో ఎప్పుడురా బస్సు విడిచిపోయేది అనేపరిస్థితులలో చూడవలసి వస్తుంది. వారు బిడ్డలను చంకపెట్టుకొని, గుడ్డి, కుంటి, వికలాంగులువచ్చి బాధిస్తారు. బొట్టు యివ్వడానికి అర్హత లేదు. ఇవ్వకపోతే మనస్సు వప్పదు. ఏమీ చెయ్యలేని పరిస్థితులలో ఉన్నాము. కాబట్టి యీయొక్క బడ్జటులో బిక్షకనిర్మూలనకు, దేశానికి మాయని మచ్చగాఉన్న బిక్షక సమస్యకై ఎలాంటి provision లేకపోవడము కొంతవరకు బాధాకరముగా ఉన్నది. దానినిగూర్చి సహృదయముతో పరిశీలించవలెనని ముఖ్యమంత్రిగారిని నేను ప్రార్థిస్తున్నాను.

దేశము ఆర్థికముగా లోటుగావుంటే మనము ఏవిధమయిన పనులు చెయ్యలేము. Taxes వేసినట్లయితే నష్టములేదు. దేశానికి లాభము వస్తుందా అని కొంచెము చూడవలెను తండ్రి బిడ్డకు, గుర్రం బండిఇచ్చి కట్టుకొని బ్రతకమని యిస్తాడు. గాని గుర్రం ముందా, బండిముందా అని ఆలోచించుకొనవలసిన బాధ్యత మనది. రైతులమీద పన్నులు వెయ్యవచ్చును. అభివృద్ధిపన్నులు వెయ్యడములో పునఃపరిశీలన చెయ్యవలెను. రైతు రాజ్యానికి మూలాధారం. అట్టిరైతు అసంతృప్తికి, అశక్తతకు లోనుకాకుండాచేసి పన్నులువేసి దేశాభివృద్ధినీ, ఆర్థికాభివృద్ధిని బాగు చేసేట్లు చెయ్యవలెనని ప్రార్థిస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు ఉపాధ్యక్షుల వారికి ధన్యవాదాలు అర్పిస్తూ ఒక విధముగా ఇది సమర్థనీయముగానే ఉన్నదని చెబుతూ విరమిస్తున్నాను.

Sri T. JIYYAR DAS :—ఉపాధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు ప్రసాదించిన బడ్జటు ప్రసన్నంగానే ఉన్నది. అయితే దానిలో భ్రమ ప్రమాదాలు లేకపోలేదు. కారణము వారు లలిత కళోపాసకులు. వారికి బడ్జటు చేసేపని కూడా కట్టిపెట్టడంవల్ల అది ఇంద్రజాల మహేంద్రజాలం కూడుకొన్నట్టిదిగా తయారయినది. ఆ కారణమువల్ల కొంచెము విద్యకే లోటుతీసుకొని వచ్చారు. విద్యలో

వారా నాలుగు ఏ విధములైన సంస్కరణలను సూచించారు. సూచిస్తూ పాతకవులను ప్రస్తుతించేరు వారు. ఆ కవులలో ముఖ్యులు బమ్మెర పోతన, నన్నయ, తిక్కన, అల్లసాని పెద్దన, రామరాజ్య భూషణులగురించి చెప్పినపుడు నిజముగా ప్రతిసభ్యుడు పులకాంకితుడు కాకమానడు. అంటే వారు ఒకవిధమైన తెలుగుతనాన్ని, నూతనమైన తెలుగుతనాన్ని మనకు ప్రసాదించి వెళ్ళేరని ఆ తెలుగు సంపదను మనము రక్షించాలి. సంస్కృత సహచర్యంలేనిదే ఈ తెలుగు భాయోష సర్వాంగ సుందరంకాదు అని వారి గ్రంధాలలోనే చిత్రించి వెళ్ళేరు. మనము ఎప్పుడైనా మరుస్తామనే భ్రమతో అటువంటి సంస్కృతాన్ని ఐచ్ఛికముగాచేసి హిందినిమాత్రము నిర్బంధముగా చేసినారు. ఎవరికి అవసరము. ఇది సంస్కరణ అనిపించుకోదు ఏమో, లేకపోతే ఇతరులుచేసిన విమర్శకు జంకేరేమో. అదిమాత్రము చాలా ప్రమాదం తెస్తూంది. వారు జంకిఉండవచ్చును. వారు తెలుగును ప్రసాదించినట్లుకాదని వారు పూర్వకవుల ప్రస్తుతించినట్లుకాదు అని మనవిచేస్తున్నాను.

ప్రాథమికవిద్యను గురించి ఒకసంస్కరణ తెచ్చేరు. రాబోయేసంవత్సరములో సెకండరీ ఉపాధ్యాయులనుపెట్టి మనకు విద్యగరపిస్తారట. ఈ సెకండరీ ఉపాధ్యాయులు ఎంతమందికి తీరు తెన్ను కల్గిన తెలుగు వచ్చునో డిపార్టుమెంటు ద్వారా భోగట్టాచేస్తే బాగుంటుంది. కేవలం ప్రధానామాత్యులు కోరుకున్న నన్నయ తిక్కన వ్రాసిన భారతము మొదటిపేజినుంచి చివరజీవరకు చదువుకున్న పంతుళ్ళు ఎంతమంది ఉన్నారు? ఆమాత్రమైనా రానిదే సరిఅయిన తెలుగుకాదని మనవిచేస్తున్నాను.

ఇక వారుచెప్పేది; ఉపాధ్యాయులను manufacture చేసే ట్రైనింగు కళాశాలలో intermediate అంటే యాతనా తరగతి, అటు తెలుగూరాదూ ఇటు ఇంగ్లీషురాదు—పరీక్షలో ఉత్తీర్ణులుఅయినవారిని చేర్చడమో లేకపోతే S.S.L.C లో మంచిమార్కులు వచ్చినవారిని చేర్పించి వారందరిని ఒకేసంవత్సరములో తయారుచేసి మనకు ప్రసాదిస్తారని అంటున్నారు. విద్యాబోధన అనేది ఒక తపసిచర్య. సాధారణముగా, విద్య బోధనచేస్తే జరిగేపనికాదు. శిశువు మనస్తత్వాన్ని కనుగొని వారితో ప్రేమపూర్వకముగా వారికివుండే మనప్రవృత్తులను పైకితీసుకువచ్చేది ఉపాధ్యాయవృత్తి. ఒక సంవత్సరములో ఇదంతా ఎలాగ తీసుకువస్తాడో నాకేమీ అర్థంకాలేదు. ఈ సంస్కరణ విఘాతుక చర్యగా ఉంటుందేమోనని మనవి చేస్తున్నాను.

ఇక వయఃపరిమితి విషయము. ఈ సంవత్సరం 7 వ ఫారములో వచ్చేసంవత్సరం 8క్లటవ ఫారంలో వచ్చేసంవత్సరం చదువుకోసేవానికి 10 సంవత్సరముల

వయస్సు ఉండాలని అంటే ఒ. S. L. C కి వచ్చేనాటికి 16 సంవత్సరముల వయస్సుండాలని ప్రభుత్వసూచన. పూర్వం మన శంకరాచార్యులు, 16 సంవత్సరాలకే భాష్యాన్ని వ్రాశారు.

THE HON. DR. B. GOPALA REDDI :—University కి రాలేదే? ఇంట్లోఉండి యిష్టంవచ్చినట్లు చదువుకోవచ్చు.

SRI T. JIYYAR DASS :—తిరిగి ఒకవేళ దురదృష్టవశాత్తు ఆది శంకరుడువచ్చి మన S. S. L. C క్లాసులో చేరుతానంటే మనం అభ్యంతరం పెట్టవలసిందే. లేదా వారు చెప్పినటువంటి కవులలో " నూనూగు మీసాల నూత్నయవ్వనమందు రచియించితి మరుత్తరాట్చరిత్ర " అని శ్రీనాథుడు వ్రాసారు. ఈ కర్నూలు పాఠశాలకువచ్చి " S. S. L. C క్లాసులో ప్రవేశిస్తాం " అంటే మనము ప్రవేశమివ్వము. మొన్న నే మన సభా ప్రాంగణములో ఒక చిన్న బాలుడు గీతాశాస్త్రాన్ని తాత్పర్యసహితంగా మనకు చెప్పాడు. ఆ అబ్బాయి I st form లో చేరాలంటే సాధ్యంకాదన్నమాట! నేను మనవి చేసేదేమిటంటే ఇవికావు పరీక్షలు. ఒకతరగతిలో చేరడానికి బుద్ధియొక్క పాటవము, మనస్సుయొక్క ప్రశాంతత, మేధస్సుయొక్క కుశలత ఈ మూడూ పరీక్షించినట్లయితే అది నిజమయిన పరీక్షఅవుతుంది. దానినే సైకాలిజీ టెస్టు అంటారు, లేకపోతే ఇంటలిజెన్సుటెస్టు అంటారు. మీరు అభిమానించేటటువంటి విదేశశాస్త్రాలు మున్నగునవేవియినా ప్రమాణంగా తీసుకొని, ఈవయః పరిమితిని నిబంధనగా ప్రవేశపరిస్తే నిజంగా గొడ్డలిపెట్టే అని ఒక సోదరుడుచెప్పిన దానితో ఏకీభవిస్తూ ఆ సూత్రాన్ని తొలగించాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఏది ఎట్లాచేసినను ప్రయివేటుగా వచ్చేటటువంటి వాళ్లకుమాత్రం ఈ సూచనలు పెట్టారు. ప్రయివేటంటే యేమిటి ? గురువూ, శిష్యుడూ సన్నిహితంగా ఒక్కరోజులో ఎక్కువకాలం సహచర్యం చేసేటటువంటిపద్ధతే ప్రయివేటుపద్ధతి. అదే నేనప్పుడప్పుడూ చెప్పుతున్న గురుకుల పద్ధతి. బహుశా, ఉపముఖ్యమంత్రి, ముఖ్యమంత్రిగార్ల బిడ్డలుకూడా ఈ శాసనంలోనుంచి విముక్తులుకాలేరు. వారి ఇంట్లో ఇప్పటికీ అబ్బాయిలకు ప్రైవేటు చెప్పించుకొంటూయున్నారు. మా పిల్లలకుగూడా చెప్పించుకుంటూనే ఉంటాము. ఉపముఖ్యమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు, ఒకరేమో శాంతినికేతనంలో చదివారు, ఒకరేమో బుక్షివేలిలో చదివారు. అయితే మీ బిడ్డలకుకూడా ఇటువంటి ప్రసాదం, ఈయొక్క మంత్రులు ఎందుకుపెట్టకూడదో నేను ఈ సభాముఖాన మీకు మనవి జేస్తున్నాను. అయితే ఇప్పటి పాఠశాలల సంగతిని చెప్పుతున్నాను. 40 మంది విద్యార్థు

Sri T. Jiyyar Das] [8th March 1956

లతో ఒక క్లాసుఉంటున్నది. దానికి ఒక ఉపాధ్యాయుడు వస్తాడు. 30 లేక 40 నిముషాలపాటు మల్లెమీద మిరియాలు జల్లినట్లు, ఏదో పాఠంచెప్పి వెళ్ళిపోతున్నాడు. Subject కు ఒక పంతులు వచ్చి ఏ పాఠాన్నో చెప్పి వెళ్లుతుంటారు. 24 గంటలలో 50 గంటలసేపు ఈ విద్యార్థులు ఉపాధ్యాయుల క్రిందయుండేది మిగతా 19 గంటలు ఎవరిదగ్గర ఉంటారో అది దేవునికి తెలియాల్సిందే! 19 గంటలు ఇతర వాతావరణంలోఉండి ఇతర Environment లో ఉంటే ఇంకేమి చదువొస్తుంది ? రాదని నేను మనవిచేస్తున్నాను. అందువల్ల ప్రభుత్వం Budget లో సంకల్పించినటువంటి 1,000 ప్రాథమిక పాఠశాలలను 60 మాధ్యమిక పాఠశాలలను, 25 ఉన్నత పాఠశాలలను గురుకులాలుచేస్తే నిజమైన విద్యాగరపిన వారవుతారు. పుణ్యం కట్టుకొన్నవారవుతారు. మాకు తెలుగుతెన్ను కల్గినటువంటి తెలుగువిద్యను చెప్పించినటువంటి వారవుతారు. అందుచేత 6 సంవత్సరముల ప్రాయంగల బాలురకు గురుకులాలను ప్రవేశపెట్టించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

అప్పుడు ప్రధానామాత్యులు ప్రస్తుతించినటువంటి, పూర్వకవులుదిద్ది మెరుగులు పెట్టినటువంటి తెలుగుదనం మాకు ఉగ్గుపాలతో పట్టించినట్లవుతుందని సభాముఖంగా మనవిజేస్తున్నాను. అయితే మన పిల్లలకు మనం ఆశించినటువంటి Socialistic pattern of society 25 సంవత్సరములకుగానీ రూపురేఖరాదని ఒక జ్యోతిషం చెప్పారు. ఈనాడు చాల గురుకులాలను ప్రారంభించినట్లయితే, ఆనాటికి మా పిల్లలకు సరిఅయిన ఒకభాషవచ్చును. మేము తెలుగువాళ్ళము. మాకు తెలుగు భాషయున్నదని చెప్పేటటువంటి అవకాశం మీరిచ్చిన వారవుతారు. అంతేకాక మీరు వైద్యవిద్యనుకూడా మరుగుపరచారు. వైద్యవిద్యలో ఆయుర్వేద వైద్యమనేది ఒక ప్రధానమైనటువంటి విషయం. ఆ వైద్యాన్నికూడా మీరు మరుగుపరచారు. దీనిమీద బహుశా మీకు అభిమానం లేకపోవచ్చు. అయితే ఇప్పటికి మీరు శాసనాలు చేస్తున్నరోజులలో నేగాక, అప్పిచ్చువాడు, వైద్యుడు లేనటువంటి గ్రామంలో ఉండకూడదని అనుశాసించిన రోజులలోగూడ మేము గ్రామాలలో ఉన్నాము. ఈరోజు ప్రజారాజ్యాన్ని చేస్తునటువంటి మనం గ్రామాలకు కావలసిన ఆరోగ్య సౌకర్యాల విషయాన్ని ఈ బడ్జెటులో ప్రస్తావించక పోవడం చాల విచారకరమైన విషయం దాన్ని లోకమార్గాంతరం మీకు సూచిస్తున్నాను. ప్రభుత్వం ఈ కర్నూలు పట్టణంలో నిర్మించ తలచినటువంటి, (బహుశా విదేశ వైద్యకళాశాల అనుకుంటాం. ఆయుర్వేద వైద్యంకాదు.) విదేశ వైద్య కళాశాల భవన నిర్మాణానికి ఏర్పాటుచేసిన 17, 10 లక్షల ధనాన్ని ఆయుర్వేద నిపుణులు సిఫార్సుచేసిన ప్రకారం కేంద్ర ఆయుర్వేద కళాశాల నిర్మాణానికి యేర్పాటుచేస్తే ప్రభుత్వానికి తరతరాలుగా కృతజ్ఞులుగా ఉంటాము,

రహదారుల విషయమై ఒకమాట చెప్పి విరమించుకొంటాను. ఈ రహదారుల విషయంలో క్రిందటి Budget సమావేశంలోగూడా చెప్పాను. ఆంధ్ర రాష్ట్రం మొత్తంమీద రెండేమైళ్ళదూరం గాంధీమహాత్ముడు పాదచారియై వెళ్ళాడని మీకు మనవిచేశాను. ఆ రెండుమైళ్ళుమాత్రం రోడ్డువేయకుండా ఉంచారు. చుట్టు ప్రక్కల రోడ్లువేసుకొన్నారు. ఆ రెండుమైళ్ళు దూరంమాత్రం మీరు రోడ్డు వేయాలని నేను కోరుతున్నాను. ఇటువంటి పనికే స్వర్గీయ మావులెంకరుగారు 75 లక్షల రూపాయలు పూజ్యబాపుజీయొక్క పదచిహ్నములయొక్క జ్ఞాపకార్థం స్మారక నిధినుంచి కేటాయించారు. అలాగే మనంకూడా ఈ రెండుమైళ్ళదూరానికి కొంత డబ్బు కేటాయించి, మవులెంకర్ గారు చూపిన మార్గాన్ని అనుసరిస్తారని ఆశిస్తూ ఇంతటితో సెలవుతీసుకొంటున్నాను.

SRI N. VENKAYYA :—ఉపాధ్యక్షా, లోటులేని Budget ఉండాలని ప్రధాన మంత్రిగారి ఉద్దేశంతో నేను ఏకీభవిస్తున్నాను. ఆంధ్రదేశమూ ఆంధ్రరాష్ట్రమూ చాలా ఆర్థిక సౌష్ఠవంతో ముందుకు నడవాలనే మా కోరిక. అయితే ఇంకా ఇదివరకు విధించిన పన్నులేగాక, మరికొన్ని పన్నులు అధికంగావేస్తేనే గాని, ఆ ఆర్థికసౌష్ఠవము, లోటులేని Budget సమకూరుతుందా, లేక మరొక విధానం అవలంబించడానికి అవకాశంఉన్నదా అని దీర్ఘంగా ఆలోచించవలిసి ఉంటుందని నేను కోరుతున్నాను ఇందుకుగాను మన ప్రభుత్వవ్యయం కొంత తగ్గించుకొంటే ప్రజల విశ్వాసాన్ని కొంత పొందడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. కేంద్రప్రభుత్వం తన వ్యయాన్ని, ఏ విధంగా తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుందో పరిశీలించడానికి ఒకకమిటీనివేసి ఖర్చుతగ్గించుకోడానికి ప్రయత్నంచేస్తోంది. మన ప్రభుత్వనడకలో, వ్యయంలో చాలా దుబారాఉన్నదని ప్రజల్లో అభిప్రాయమున్నది. ఆ అభిప్రాయాన్ని పోగొట్టుకొనడానికైనా దుబారా వ్యయాన్ని తగ్గించుకోవడానికైనా మన ప్రభుత్వం ఒకకమిటీని వేయడానికి మంత్రిగారు ఎందుకు సూచించలేదో నేను ఊహించలేకుండా ఉన్నాను. మన కాగితాలు చాలా ఆలస్యంగా నడుస్తున్నాయి అనే విషయంకూడా తెలిసినదే. ప్రభుత్వంలో ఒక అంతస్థునుండి మరొక అంతస్థుకు వెళ్ళాలంటే ఎన్నోరోజులు ప్రయాణం జరగాల్సి ఉంటుంది. ఒక ఫైలు, ఒక కాగితం, మొదట్నుంచీ చివర వరకూ వెళ్ళాలంటే కొన్నిమాసాలు, సంవత్సరాలుకూడా పట్టుతున్న విషయం స్పష్టమే. అయితే దానివలన ఆ కాగితాలు ఏదైనా సౌష్ఠవంగా, శక్తివంతంగా, తగినంత రూల్సును అనుసరించిగానీ లేకపోతే ఇతర విధాలుగాగానీ సక్రమంగా దిద్దబడుతుందా అంటే, మొదట Officers దానిమీద ఏమివ్రాస్తారో అదే ఆఖరువరకు

Sri N. Venkayya] [8th March 1956

కూడానువెళ్ళి తుదకు మంత్రిగారుకూడా సంతకం చేయడం జరుగుతోంది. ఈలాంటి పరిస్థితులలో ఇన్ని ఆఫీసుల్లో ప్రతి కాగితము నడవాల్సిన అవుసరమేమిటి. ఇప్పుడు రెవిన్యూబోర్డువంటి exeprt లు బాగా పరిశీలించిన అనంతరం ఇంకా ఇక్కడ Secretariat లో గుమస్తాలనుంచి Superintendent, Superintendent నుంచి Assistant secretary, Assistant secretary నుండి Deputy secretary తరువాత Secretary మినిస్టరుగారివరకూ పరిశీలించవలసిన అవుసరమేమిటి ? పోనీ వారు సరిగా పరిశీలన చేయలేరంటారా. రెవిన్యూబోర్డును రద్దు చేసుకొని తను Office ద్వారానే సరిగ్గా పరిశీలన చేయించవచ్చు. కాబట్టి ఈలాగే ఇంకా ప్రాంతీయ ఆఫీసులు ఎన్నో ఉంటున్నాయి.

ఈ ప్రాంతీయ ఆఫీసులు కొన్ని కాగితాలనైనా పైకి రాకుండా పరిష్కారం చేస్తున్నాయి అంటే అట్లాచేసే బదులు జిల్లా ఆఫీసులు కొన్ని కాగితాలు పరిష్కారం చేసి మిగతావి ప్రభుత్వంవారే వేరుగా పరిష్కారం చేయవచ్చును. వీటన్నింటిని పరిశీలించి అదనంగా ప్రభుత్వానికి ఏఏ శాఖలలో ఎంతెంత దుబారా అవుతోందో చూసి అదనంగా ఉండే ఉద్యోగులను తగ్గించడానికి ప్రయత్నించేస్తే కొంత డబ్బు మిగులవచ్చును కొన్ని పనులు కూడా తప్పుతాయని మనవి చేస్తున్నాను దీనివల్ల నిరుద్యోగ సమస్య ఉత్పన్నం అవుతుందని భయపడవచ్చును. నిరుద్యోగులుగా ఉండే వారికి పారిశ్రామికంగా కాని, వ్యవసాయకంగా గాని ఇతర విధాలుగా కాని వృత్తులు చూపించడానికి ప్రయత్నించేస్తే మంచిదికాని ఇతర బాధలతో అనేక విధాలుగా బండ చాకిరీచేసే వారిమీద అదనపు పన్నులువేసి ఆదాయం రాబట్టి వారికి వృత్తులు చూపించి ఉద్యోగస్థులను అదనంగా ఉంచడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఉన్నవారిని తొలగించడం సమస్యకాదా అంటే వారిని క్రమేణా భర్తీ చేసుకోవచ్చును. అందువల్ల సిబ్బంది తగ్గింపుకు కృషి చేయాలని కోరుతున్నాను. అందువల్ల ఇబ్బందులు వస్తాయి, విమర్శలు వస్తాయి అని అను కుంటే ఇన్ని పన్నులు వేసి ప్రజలలో విమర్శలకు గురి అవుతున్న మంత్రిగారు-ఇన్ని విమర్శలకు తావు ఇస్తున్న వారు-భయపడతారని అనుకోను. ఏ విమర్శలకైనా జంకక అనవసరమైన సిబ్బంది తగ్గింపుకు ప్రయత్నం చేస్తారని నమ్ముతున్నాను. ఇతర విధాల మనం కొంత రాబడి చేసుకోవచ్చును. మద్యపానం ఎలా విచ్చలవిడిగా వుంటుందో అనేక విధాల సూచించారు. నీరా మద్యపానం కాదని ఉత్తమ ఆహారం అని చెబుతున్నారు. నీరా తయారుచేయడానికి Licences ఇచ్చి కొంత మొత్తం రాబట్టుకుంటే లోటును భర్తీ చేసుకోడానికి వీలు ఉంటుందేమో ఆలోచించాలని కోరుతున్నాను. డాల్డావచ్చి కుటీర పరిశ్రమ అయిన నేతి పరిశ్రమను నాశనం చేస్తున్నది. నేయికల్తీ అవుతోందని బాధపడుతున్నారు. డాల్డాను వాడుకొన

డానికి తెలిసినవారు ప్రయత్నం చేయడంలేదు. తెలియని చోట్ల హోటళ్ళలో మాత్రమే ఉపయోగిస్తున్నారు. నేతి పరిశ్రమ నాశనం కాకుండా డాల్డా మీద రూపాయికి 0-4-0 sales tax విధించడం మార్గమని మనవిచేస్తున్నాను.

[At this stage Mr. Speaker resumed the chair.]

Sri R. B. RAMAKRISHNA RAJU :—అధ్యక్షా మహాశయా, ఈ బడ్జెటు చర్చవింటుంటే ఎవరికైనా ఒక విషయం బలంగా మనస్సుకు తట్టక మానదు. ఈ discussion కు ఏర్పాటుచేసిన కాలపరిమితి చాలదు. పూర్వం మనకు స్వతంత్రం రాకముందు ఉండే Council లో మూడు దినాలు ఉండేది. 1946 లో శాసనసభలు ఆరంభమైనపుడు మూడు దినాలు పెట్టారు. పూర్వం members తక్కువ. వారు చెప్పే విషయాలు తక్కువ. చేయ'లిగిన పనులు ఏమీలేవు. అందు వల్ల రెండు రోజులైనా మూడు రోజులయినా బాధలేకుండా ఉండేది. 1946 సంవత్సరంలో సభలు విస్తరింపచేసిన తరువాత members జాస్తి అయిన తరువాత మూడు రోజులు చాలదు; మరొక రోజు ఎక్కువ చేయాలని స్పీకరుగా ఉన్నవారు, chair man గా ఉన్నవారు వ్రాసి మరొక రోజు తెప్పించారు. ఇప్పుడు సభ మరల విస్తరింప చేయబడింది. మెంబర్లకు అవకాశం ఉన్నదా, ఏమైనా చెప్పడానికి. సాధారణంగా ప్రభుత్వాన్ని గురించి పరిపాలనను గురించి లోపాలను గురించి వారి వారి ప్రాంతాలకు కావలసిన సౌకర్యాలు గురించి చెప్పవలసిన సమయం ఇదితప్ప మరొకటి లేదు.

THE HON. DR. B. GOPALA REDDI :—డిమాండ్ల మీద చెప్ప వచ్చును.

SRI R. B. RAMAKRISHNA RAJU :—డిమాండ్లమీద మాట్లాడే వాళ్లు కొంచెం జాస్తిగా చక్కగా చదువుకొని ఆ సబ్జక్టులను గురించి చెప్పవలసింది. సామాన్యంగా మాట్లాడే వారందరూ సింహావలోకనం చేస్తూ మాకు అదికావాలి, ఇది కావాలి అని మాట్లాడుతారు. అంతేకాని ఒక విషయాన్ని ఆ మూలాగ్రంగా చదువుకుని దానిని గురించి ప్రత్యేకంగా చెప్పకలిగిన శక్తి సామర్థ్యాలు కలిగినవారు తక్కువగా ఉంటారని నా అభిప్రాయం General Discussion Time మనకు చాలదు. ఇతర దేశాలలో ఏ ప్రకారం జరుగుతుందో చూద్దాము. ఇంగ్లాండు తీసికొని చూస్తే వాళ్లు Financial year ఆరంభమైన తరువాత Budget Speech జరుగుతోంది

"Soon after the financial year, the Chancellor of the Exchequer opens his budget in the Committee of ways and means."

Sri R. B. Ramakrishna Raju] [8th March 1956

ఇది August వరకు జరుగుతుంది. General discussion కావలసిన దానికి కారణం ఏమిటంటే,

"Various considerations—such as the undesirability of framing estimates too long in advance of the year to which they relate, and the fact that the House of Commons has come to use the discussion of estimates primarily as an opportunity for the criticism of administration, and wishes therefore to keep them 'open' till near the end of the session—combine to make it impossible to dispose of the estimates before the beginning of the financial year."

31వ మార్చి లోపల దానిని పూర్తిచేయడానికి సాధ్యంకాదు కాబట్టి Vote of Account తీసికొని ఏప్రెలు మొదలుకొని ఆగస్టు వరకు విధానంగా డిమాండ్లమీద మాట్లాడుకుంటూ అందరికి అవకాశం ఇచ్చి general discussion పూర్తిచేస్తారు ఆ దేశంలో, దానిని ఇక్కడ అన్వయం చేయాలని ఇక్కడ చూసిన దానినిబట్టి అనుభవంవల్ల తోస్తోంది. ఇంతమంది వచ్చినారు. ఎక్కడెక్కడనుంచో ఎంతో కష్టపడి వోట్లు తీసికొని వచ్చినారు. వారు ఎంతో చేస్తారని Constituency లో ఉండేవారు ఎదురుచూస్తున్నారు వీరికి 5 నిముషాలు 2 నిముషాలు time ఇస్తే ఏమి చెబుతారు ? చేస్తారా లేదా అనేది మరొక విషయం. చేసేవారు ఇక్కడ కూర్చున్నవారు. చెప్పడానికే అవకాశం లేకపోతే వచ్చిన దానికి ఏమి ఫలం అనే నిరుత్సాహం అందరికి ఉంటుంది. మా నిరుత్సాహం అట్లా ఉంచండి, మేము Opposition వారము, మేము చెబితే వాళ్లు తీసికుంటే తీసికుంటారు; లేకపోతే లేదు. తీసికోవాలని నిర్బంధంచేసే హక్కు మాకులేదు. వారి పార్టీవారే 148 మంది ఉన్నారు. వారు చెప్పేది వినవలసిన బాధ్యత వీరికి ఉన్నది. చెప్పవలసిన బాధ్యత వారికి ఉన్నది. అటువంటి వారికి 15 నిముషాలు లేకపోతే ఏ విధంగా చర్చ జరుగుతుంది? ఏమి లాభం ? ఇంత ఖర్చుచేసిన దానివల్ల ఏమి లాభం ? ఇంత బాధపడిన దానివల్ల లాభం ఏమిటి ? 200 మంది ఉన్నాము. 15 నిముషాలు చొప్పున ఇస్తే 50 గంటలవుతుంది.

THE HON. DR. B. GOPALA REDDI :—పార్లమెంటులో ఎంత మంది మాట్లాడుతారు 5 సంవత్సరాలలో ? 600 మందిలో 100 మందికన్న ఎక్కువ మంది మాట్లాడరు.

8th March 1956]

SRI R. B. RAMAKRISHNA RAJU :—ఒక సారే మనం 100 మంది మాట్లాడుతున్నాము. మాట్లాడవద్దని చెబుతారా? చెప్పగలరా? 50 మందికన్న పైన మాట్లాడడానికి లేదని resolution చేస్తారా? మాట్లాడాలి అంటున్నారు. మాట్లాడుతున్నారు. ఏమి చేస్తాము? దానికి ఏమైనా ఉపాయం కనిపెట్టకపోతే ఎట్లా?

The Hon. Dr. B. GOPALA REDDI :—At any time of the discussion, not more than 100 speakers will be on their legs.

SRI R. B. RAMAKRISHNA RAJU :—200 మందికి 50 గంటలు ఉండడానికి 16 గంటలు ఇస్తున్నాము. చాలా మందికి చాలా నిరుత్సాహంగా ఉన్నది. బడ్జెటు discussion లో పాల్గొనడానికి ఇష్టం లేకుండా ఉన్నారు. చెప్పడానికే అవకాశం లేకుండా ఉంటే బాధాకరంగా ఉన్నదనే సంగతి గవర్నమెంటువారికి, తమకు తెలియచేస్తున్నాను. ఈ విషయం గవర్నమెంటు గమనించి ఏ విధంగా అయినా general discussion పొడిగించడానికి ప్రయత్న చేస్తే బాగుంటుంది నా ఉద్దేశం కూడా అక్కడ ఉండే procedure మనం adopt చేస్తే మంచిదని తోస్తుంది. రూల్సు కమిటీలో నేను ఉన్నాను. కట్ట కడపట మీటింగుకు నేను రాలేక పోయాను. అందుచేత ఈ సవరణ అక్కడ పెట్టడానికి వీలులేక పోయింది. ఇది మన చేతులలో పని. సవరించుకుంటే సవరించుకోవచ్చును. Vote on account తీసుకోవచ్చును. మార్చి 31 తరువాత రెండు మూడు నెలలు గవర్నమెంటు జరగడానికి Budget Estimates తీర్మానం కాకుండా ఉండేవరకు మాకు ఈ 2,3 నెలలకు ఖర్చు ఇంత కావాలని చెప్పండి; తీసికొనండి, రెండు మూడు నెలలు చర్చించి తీర్మానించి budget, Consolidated Fund, Appropriation Bill చేసిన తరువాత అంతా legalise అవుతుంది. ఆ ప్రకారం చేసుకుంటే మంచిదని అనుకుంటున్నాను. ప్రభుత్వంవారు ఒకటి చెప్పవచ్చును. ఆ దేశంలో ఏప్రెలుమంచి ఆగష్టువరకు మంచికాలం, అతి శీతలం కాకుండా, అతిఉష్ణం కాకుండా. సమశీతోష్ణస్థితి గలిగిన కాలము. వారు కూర్చోగలరు. మనం ఏప్రెలునుంచి ఆగష్టువరకు కూర్చుంటే మాడి పోతామే! మనం ఎట్లా అనవచ్చును. అటువంటి విషయాలు మనం యోచించవలసిన అవసరం ఉన్నది. 31వ మార్చి మనం financial year కు ఎందుకు పెట్టుకున్నాము? 31వ డిసెంబరు ఎందుకు పెట్టుకో కూడదు? మార్పించండి—మీరు చేయగలరు ఈ పని

THE HON. DR. B. GOPALA REDDI :—మొన్నవరకు హైదరాబాదులో fasli కి fasli కి budget ఉండేది. ఇప్పుడు వారు April కు చేసినారు.

SRI R. B. RAMAKRISHNA RAJU :—మనం హైదరాబాదు పోతున్నాము. అక్కడ జూన్, జూలైలు బాగుంటాయి. వర్షాలువస్తాయి. విశేషంగా కష్టంగా కూడా ఉండదు. బడ్జెటు discussion లో 15 నిముషాలైనా ఇస్తే చాలా బాగుంటుంది అని—మీరు చేసినా చేయకపోయినా—మనవి చేస్తున్నాను. దానినిగురించి ఏమి చేస్తారో ఎదురు చూస్తుంటాము.

లోటుబడ్జటు అని చాలావిమర్శలు వస్తున్నవి. బడ్జటులో ఎంతలోటువుంటే అంత అభివృద్ధిసూచకమని నా అభిప్రాయము. బడ్జటులో కొన్ని ఖర్చులు తీసివేసి లోటులేకుండా చేయవచ్చును. అది చాలా సులభంకూడా. ఆదాయము లేకపోయినాకూడా, మనం అప్పుచేసుకోవలసిన పరిస్థితులలో ఉన్నాకూడా మనం దేశానికి కావలసిన పనులు విధిగా చేయవలసి ఉన్నది. అట్లా మేము చేస్తున్నాము. మేము చేసినదానిని మీరు ఆమోదించండి, మాకు ఇంకా బలం కలుగచేయండి, మేము అప్పుచేసిఅయినాసరే దేశానికి కావలసినపనులు చేస్తాము అని చెప్పడంలో అర్థంవున్నది. ఆ ప్రకారంగా లోటుబడ్జటు తయారుచేసినా నేను ఆర్థిక మంత్రిగారిని తప్పుపట్టను. ఇప్పుడు మనం 3 కోట్లు అప్పుతెచ్చినా, 5 కోట్లు తెచ్చినా 10 కోట్లుతెచ్చినా మనం దానిని తీర్చుకోవలసినదే. ఇకముందు కేవలం మనం దేని క్రింద ఖర్చుచేస్తున్నాము అనేది ఆలోచించాలి. మనకు రిజర్వు బ్యాంకువారు అప్పు ఇస్తారు. గోపాలరెడ్డిగారు ఉన్నంతవరకు మనకేమీ భయములేదు. వారు పొదుపుగా వ్యవహారంచేసేవారు అని చెప్పి వారికితెలుసు. కాబట్టి మనకు వారు అప్పుయిస్తారు. ఇప్పుడు కేంద్రప్రభుత్వంవారు 15 కోట్లు రూపాయలు అప్పు యిస్తున్నారు. ఇంకొక 10 కోట్లు యివ్వమంటే యివ్వకుండాపోరు. మన ప్రభుత్వం యొక్క పరపతి అక్కడ: బాగాఉన్నది. అందువల్ల మనకు అప్పుయిచ్చేవాళ్ళువున్నారు. ముందు మనము చేస్తున్నటువంటి అదనపు ఖర్చులవల్ల అభివృద్ధిచేయాలని చూస్తున్నాము గదా. ఎంతవరకు వృద్ధిచెందింది, ఎంత చెందాలి అనే విషయమును మనము యోచించుకోవాలి. ముఖ్యముగా మనకు రాబోయే సంవత్సరములో రెండవ పంచవర్ష ప్రణాళికక్రింద 200, లేక 250 కోట్ల రూపాయలు వస్తుందని, దీనికింతఅని, దానికిఇంతఅని ఖర్చుచేసుకుందామని, గ్రామాలకు కావలసిన సౌకర్యాల కొరకు ప్రతిజిల్లాకు 1 కోటిరూపాయలు కేటాయించుకుందుకురని 11 కోట్ల రూపాయలు, 11 జిల్లాలకు కేటాయించబడుతుందని, గ్రామాలు అన్నీ అభివృద్ధిచెందుతా

యనే ఆశతో ఉన్నాము. ఈ మొత్తముఅంతాకూడా ఇప్పుడు బాగా తగ్గిపోయి, 200 కోట్లకుగాను 116 కోట్లు అయింది. ఇందులో వచ్చేసంవత్సరానికి ప్రభుత్వం 19½ కోట్లు ఖర్చు చేయబోతున్నదని వారు మనకు లెక్కలుయిచ్చారు. అందులో 4 కోట్లు రెవెన్యూ ఖాతా క్రింద 13 కోట్లకు కొంచెము హెచ్చుతక్కువగా capital account క్రింద ఖర్చు పెట్టబోతున్నారు. ఆడబ్బు ముఖ్యంగా గ్రామాలకు ఖర్చు అవుతుంది. దానివల్లమన ప్రభుత్వము గ్రామాలయొక్క అభివృద్ధికి ప్రయత్నము చేస్తున్నది. అదే సంగతిని మనం గుర్తించుకోవాలి. రెండవ పంచవర్ష ప్రణాళికలో ఉన్న విశేషము ఏమిటంటే, మనము గ్రామములను పునాదిగా చేసుకొన్నాము. అందువల్ల మనం గ్రామాలను లెక్కలోకి తీసుకున్నాము. ఏఏ గ్రామానికి ఏమి కావాలని లెక్కలు మనం తయారుచేశాము. కాబట్టి ప్రతిగ్రామానికి కావలసిన సౌకర్యాలు మేము చేస్తాము అనేదిఉంటే ఉద్దేశ్యంతోనే ఇంత తయారు చేయబడ్డది. నేను జమీందారీ ఎస్టేటులనుంచి వచ్చినవాడిని. మా గ్రామాలు యేస్థితిలోవున్నాయో నాకు తెలుసు. గవర్నమెంటు తీసుకొన్నటువంటి జమీందారీగ్రామాలు ఏపరిస్థితిలో ఉన్నవనే విషయమును గమనించి ఏపనిఅయినా చేయాలని. అటువంటి సందర్భములో ఈ 4 కోట్ల రూపాయలు కమ్యూనిటీ డెవలప్‌మెంటుక్రింద 1 కోటి 35 లక్షల రూపాయలు ఉండి, మిగిలిన వన్నీ లక్షలలోనే వున్నాయి. Education కు 46 లక్షలు, Medical కు 10 లక్షలూ, Public Health కు 73 లక్షలు, Agriculture కు 55 లక్షలు Industries కు 23 లక్షలు కేటాయించారు. సివిల్‌వర్క్సు క్రింద 8 లక్షలు అన్నారు బహుశ రోడ్లు అన్నీకూడా సివిల్‌వర్క్సు క్రిందకు వస్తాయి. గ్రామరోడ్లకుగాని, సివిల్‌వర్క్సుకు గాని రాష్ట్రం మొత్తంమీద 8 లక్షలు మొత్తాన్ని కేటాయించినట్లయితే ఎన్నిరోడ్లు వేయగలరు? ఈనాడు విశాఖపట్టణం, శ్రీకాకుళం, కడప, కర్నూలు, చిత్తూరు ప్రాంతాలన్నీకూడా దారులు డొంకలు లేకుండా అడవులలోవున్న గ్రామాలు. రోడ్లువేసేందుకు సంవత్సరానికి 8 లక్షలు పెట్టుకొని ఈ 11 జిల్లాలలో ఏమి వేయగలము? కాబట్టి మీరు ప్రత్యేకించినటువంటి రెండవ పంచవర్ష ప్రణాళికవల్ల గ్రామాలకు ఉపయోగించేటటువంటి రహదార్ల సౌకర్యాలు చేయడానికి ఏమైనా ప్రయత్నం చేయడానికి వీలున్నది కాబట్టి, ఈ మొత్తంకన్నా యింకా యెక్కువ కేటాయించమని మనవిచేస్తున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—అభినందిస్తారు.

Sri R. B. RAMAKRISHNA RAJU :—ముఖ్యంగా గ్రామగ్రామానికి రోడ్లులేని గ్రామగ్రామానికి స్కూళ్ళుపెట్టి, గ్రామగ్రామానికి వైద్యసౌకర్యాలు

Sri R. B. Ramakrishna Raju] [8th March 1956

చేసివుంటే మేము తప్పకుండా అభినందించేవారము. అధికపన్నువేస్తే ఇవ్వగలము అని మేము చెబుతున్నాము. మనకు రెండవ పంచవర్ష ప్రణాళిక వస్తున్నది. మనకు ప్రభుత్వంఅనేది ఒకటి ఉన్నదని గ్రామాలలో తెలియాలి. ఏ గ్రామానికి మనంపోయినా "మన గ్రామానికి స్కూలువచ్చింది, రోడ్డువచ్చింది, వైద్యసౌకర్యం కలిగింది" అనే మార్పులు గ్రామాలలో రావాలి. ఆ విధంగా దీనిని పరిశీలించి గ్రామాలకు ఎక్కువ కేటాయించ కోర్తాను.

విద్యకు 5 సంవత్సరములకు 7 కోట్ల 60 లక్షలు అని అంచనావేసి, ఈసంవత్సరము 46 లక్షలు మాత్రమే దానిక్రింద ఖర్చుచేస్తాము అన్నారు. ఈ నూతన సంవత్సరంలో విద్యాశాఖపద్దుకు సంబంధించిన విషయాలన్నీ బడ్జటు మెమోరాండంలో ఇచ్చిఉన్నారు. (129 వ పేజీలో) మొత్తం 19,58,000 సుమారు ఖర్చు పెడుతున్నారు. దానిని చూచినట్లయితే గ్రామాలకు ఇది ఎంతవరకు ఉపయోగపడుతుంది అనేది మనకు తెలియదు. గవర్నమెంటు ట్రైనింగు కాలేజి రాజమండ్రి నెల్లూరులకు 1 లక్ష 72 వేలు, కాకివాడ, అనంతపురం ఇంజనీరింగు కాలేజీలకు 3 లక్షల 85 వేలు, యూనివర్సిటీ క్రింద 8 లక్షల 75 వేలు, నేషనల్ కాడెట్ కోర్ క్రింద 1 లక్ష రూపాయలు కేటాయించారు. మిగిలినది, లక్షా, 40 వేలని 2(వేలు అని, 30 వేలుఅని పన్నులు కాబట్టే ఈ విద్యాశాఖ పద్దుక్రింద కొత్తఖర్చు పెట్టబోయేవాటికి 19 లక్షలలో, 14 లక్షల రూపాయల పెద్దవాటిక్రింద పోతే యింకా 5 లక్షలు మిగులుతుంది. ఈ 5 లక్షలతో 11 జిల్లాలలో విద్యాభివృద్ధి ఏమి చేయబోతారో నాకు తెలియడము లేదు. దీంట్లోఉన్న details ప్రకారం గ్రామాభివృద్ధికి ఎక్కువగా కేటాయించినట్లు నాకు కన్పించడంలేదు.

గ్రామాల్లో మేము Plans వేసినప్పుడు 10 గ్రామాలకు ఒక హాస్పిటలు పెడతామని, Health centres పెడతామనికూడా చెప్పారు. ఈ విషయమై మేము చాలా ఆశతోవున్నాము. తీరా బడ్జట్ లోచూస్తే వీటన్నిటికీ Provision యివ్వబడలేదు. ఇటువంటి సందర్భంలో 1956-57 లో గ్రామాల్లో యే విధమైనటువంటి అభిప్రాయం మనమీద వుంటుందో తెలియదు.

" Under Education, provision has been made for a grant of Rs. 8·75 lakhs to the Andhra University towards the cost of the new Engineering College opened in the current year and Rs. 3·0 lakhs for opening new higher elementary schools, middle schools and basic schools."

అని ముఖ్యమంత్రిగారి వుపన్యాసములో ఉన్నది. 11 జిల్లాలలో 3 లక్షలు పెట్టి New Higher Elementary Schools, Middle schools Basic schools ఏర్పాటు చేయదలచినట్లుకూడా చెప్పారు.

Engineering కళాశాల కాకినాడ, అనంతపూరులలో వున్నాయి. కాబట్టి "Education" పద్దుక్రింద ప్రభుత్వం చూపినటువంటి Provision చాలా తక్కువగా నున్నది. ఇంక Agriculture విషయం తీసుకొందాము. మనదేశానికి Agriculture చాలా ముఖ్యమైనది. అది మనకు ప్రాణప్రదమైన సంగతి అందరికీ తెలుసు. అగ్రికల్చర్ విషయం చూసినట్లయితే చాలా పరితాపం గావుంది. Agriculture లో "Capital outlay on Agriculture" పద్దుకుగాను 21 లక్షల రూపాయలు కేటాయించారు.

"Capital Outlay on schemes of Agricultural Improvement and Research.

Agriculture—Grow More Food—Scheme for the supply of oil engines and electric motors to agriculturists under the hire purchase system ... Rs. 5·50 lakhs.

Agriculture—Grow More Food—Scheme for the supply of tractors to agriculturists under hire purchase system. Rs. 15·00 lakhs.

Food production—Sinking of filter point tube wells during 1956-57 ... Rs. 6·31 lakhs.

Engines and Electric Motors అనే పద్దుక్రింద మొత్తం 5½ లక్షలు కేటాయించారు. గ్రామాదుల్లో ఎవరికైనా Engine కావాలంటే తాను ఒప్పుకోవడమే కాకుండా మరో యిద్దరిని జామీను తీసుకువెళ్లవలసివున్నది. ఒక గ్రామంలో 10 మందికి Electric Motor కావలసివుంటే ఆ పదిమందికీ 20 మంది తోడు వుండాలి, ఆ 20 మందికి మీరు యివ్వరు. ఎవరైతే ఒకనికి జామీనుయిస్తాడో వాడు తీసుకోడానికి వీలులేదని చెప్తున్నారు. రూల్సు నేను చూడలేదు. Agriculture officers ను అడిగితే ఎవరైతే ఒకనికి జామీనుయిస్తాడో వాడు తీసుకోడానికి

వీలు లేదంటాడు. ఈ విధంగా గ్రామాలలో ఒకనికి యిద్దరు జామీనుయిస్తే ఆ యిద్దరికీ Engines యివ్వరు. నాకు యింజను కావాలంటే, ఆయన జామీను లేకుండా ఎందుకు యివ్వరో నాకు అర్థం కాకుండా ఉంది. జామీనివ్వమని ఒకరిని నేనెందుకు అడగాలి? జామీను యివ్వడంమాత్రం ఏమి న్యాయం? జామీను యివ్వనంటే నాగతి ఏమికావాలి? యెద్దులకోసమని యిచ్చేటప్పుడు, భూముల కోసం యిచ్చేటప్పుడు మా భూములు తాకట్లు పెట్టుకొనియిస్తారు. నేను అప్పు తీసుకుంటే మళ్ళీ తీర్చడానికి శక్తివుందా లేదా అనేదిమాత్రం మీరు విచారించండి నా ఆస్తిమీద నాకు అప్పుయివ్వండి. నాకేమీ ఆక్షేపణలేదు. ఈ విధంగా యిద్దరు జామీనువుంటేగాని యిచ్చుటకు వీలులేదనడంలో మాకు చాలానిరుత్సాహంగావుంది. జామీను యివ్వడానికి గ్రామాల్లో మనుష్యులు దొరకరు. Tractors కు గాను 15 లక్షలు ఎందుకుపెట్టేరు? ఈ Tractors మన దేశంలో ఎంత ఉపయోగకరంగా వున్నాయి? వీటివల్ల మనకువచ్చే లాభముఏమిటి? ప్రతిజిల్లాలోనూ ఒక Farm పెట్టాలన్నాడు దానికి యింతయనిచెప్పి కేటాయించమన్నాను. అది చేయలేదు. Tractors కి మాత్రం 15 లక్షలు పెట్టారు. నేను విన్నంతవరకు ఎవ్వడయితే Tractors అప్పుకి తీసుకొన్నాడో వాడు దివాళాఅయిపోయి tractors మళ్ళీ వాపసు చేశాడు. గవర్నమెంటునే తీసుకోమంటున్నాడు. లేకపోతే ఎవరికో అమ్మేస్తున్నాడు. ఈ విధంగా అనేకమంది తీసుకొని వాపసు చేశేశారు. అటువంటి దానికి ప్రభుత్వంవారు 15 లక్షలు ఎందుకు పెట్టారో తెలియదు.

THE HON. Dr. B. GOPALA REDDI :—అప్పుగా యిస్తున్నారు కదండీ!

SRI R. B. RAMAKRISHNA RAJU :—ఔను, అప్పేనండీ. అప్పు తీసుకొని మీకు తీర్చలేకుండా, Tractors వల్ల ఉపయోగం లేకుండా దానిని నెత్తి మీద పెట్టుకొని అప్పుతీర్చలేక మీ దగ్గరకేవచ్చి "నాయనా యిదిగో మీ బండి" తీసుకోమని మిమ్మల్నే అడుగుతున్నారు. మొన్న నేను ఒక శిఫార్సును గురించి D.A.O. దగ్గరకువెళ్ళి అప్పుగా engine తెచ్చాను. ఆ అప్పుతీర్చుట నాకు సాధ్యం కాదు. మీ Engine మీరు తీసుకోండిఅంటే నావల్ల కాదన్నారువారు. ఈ Tractors కి యింత ప్రాధాన్యం యివ్వకుండా యీ 15 లక్షలుపెట్టి ఒక్కొక్క జిల్లాలో ఒక Farm పెట్టకూడదా? అలా Farms పెట్టి రైతుల కుపయోగించే విధంగాచేస్తే బాగుంటుందని నా అభిప్రాయం

Loans and advances పద్దుక్రిందనే Filter points విషయము కూడా చెప్పారు. అది 8,75 వేలు-అది నదీప్రాంతంలో వుండేవారికి అనుకూలంగా

వుంటుందేమో ! ఇప్పుడుమా మెట్ట జిల్లాలకు వేలంవేస్తారు. నేను ఈ విషయము గురించి Planning Committee లో చెప్పాను. మనం ఏవిధంగాఅయితే ఒక చెరువు త్రవ్వి దానివల్ల కొన్ని ఎకరాలభూమి సాగుచేయడానికి అవకాశం కలిపిస్తున్నామో ఆ విధంగానే మెట్ట ప్రదేశాల్లో లోతుగా గవర్నమెంటువారు బావులు త్రవ్వించి, అందులోంచి నీరుపంపుచేసి చెరువులోంచి యే విధంగా ప్రవహించడానికి సాధ్యమయ్యేటట్లు చేస్తున్నామో అదేవిధంగా నీరు పారించినట్లయితే కొన్ని ఎకరాలు సాగుచేయడానికి వీలుంటుంది. (ఒక పెద్ద లోతునుయ్యి త్రవ్వాలంటే 40 వేలో 50 వేలో అవుతుంది.) ఈ విధంగా నీటి పారుదల సౌకర్యము గురించినట్లయితే తగినశిస్తు యివ్వడానికి రైతులు సిద్ధంగావున్నారు, అందుచేత Agriculture విషయంలోకూడా మనకు ఉత్సాహంకల్గించేటటువంటి కార్యక్రమం ఏమీకూడా యిందులోలేదు. కాని ఒకదానికిమాత్రం మంత్రిగారిని అభినందించవలసియున్నది.

పూర్వం Sub Magistrate Court మా పుత్తూరులోవుండేది. మేమంతా అక్కడి Magistrate దగ్గరకుపోయి practice చేశాము. దానిని నేను మద్రాసులో వున్నప్పుడు తీశేశారు. అప్పుడు మా వూల్లోని ప్రజలంతా " ఏమయ్యా ! నీవు మద్రాసుపోతివి ప్రెశిడెంటు వయితివి. మా పుత్తూరులో యీ Court పోయిందని" నా మీద పెద్ద పుకారు లేవదీశారు. నేనే లేకుండా చేయించానని అనింద 1952 ఎలక్షన్సులో నామీద పడింది. దానిని మళ్ళీ యిప్పుడు యిస్తున్నారు. " Proposal for establishment of a Sub Magistrate Court in Puttur." ఇందుకు నేను మంత్రిగారిని అభినందిస్తున్నాను. నేను మా రైతులతో చెపుతాను. Minor irrigation గురించి రామిరెడ్డిగారు చెప్పారు. పోయినసారి నేను మాట్లాడినప్పుడుకూడా యీ మైనర్ యిరిగేషన్స్ అత్యంత ముఖ్యమని చెప్పాను. మీరు పెద్ద ప్రాజెక్టులు వేయండి. మేమువద్దని అనటంలేదు. మీరు ఎన్నికోట్ల ఖర్చుపెట్టి ఎన్ని ప్రాజెక్టులుకట్టినా చిత్తూరుకు నీరు తెప్పించగలరా ? మీరు ఎన్ని ప్రాజెక్టులుకట్టినా చిత్తూరుకు నీరురాదు.

THE HON. DR. B. GOPALA REDDI :—నెల్లూరునుంచి రాదా ?

Sri R. B. RAMAKRISHNA RAJU .— నెల్లూరునుంచిరాదు. నందికొండనుంచి, తుంగభద్రనుంచికూడారాదు. మీరు మెట్ట ప్రదేశాలకు పనికివచ్చే చిన్న చిన్న సౌకర్యాలు ఎందుకు చేయకూడదు ? జమీందారీ ప్రాంతములో యిప్పుడు ఎన్నో చెరువులు పాడైపోయివున్నాయి. వాటిని బాగుచేయించడానికి ఏమైనా ధనం కేటాయించారా ? లేకపోతే వాగులకు కట్టలుకట్టేపద్ధతి ఏమైనాచేశారా ?

Sri R. B. Ramakrishna Raju] [8th March 1956

Irrigation కు 324 లక్షలు కేటాయించారు. అందులో మైనర్ యిర్రిగేషన్సుకి 41 లక్షలు వేసియున్నారు. ఈ 41 లక్షలూ ఎందుకు సరిపోదు. బహుశా ఇప్పు డున్న కట్టలకు Repairs చేయడానికి వేశారా? "Capital expenditure on irrigation" క్రింద రు 5,17,29,600 అనివుంది. ఇందులో Scarcity areas గాను (1 కోటి 99 లక్షలు) 199 లక్షలు కేటాయించియున్నారు. ఇందులో K. C. Canal క్రింద 1 కోటి 49 లక్షలు అయిపోయింది. చిత్తూరులో మాకు ఏమీ లేదంటే "కౌళింగి" "మల్లిమడుగు" "పింఛానది" మొదలైనవి ఉన్నవని చెప్పుతూవచ్చాము. కాని వాటికి ఈ బడ్జటులో Provision చూపించ లేదు. ఎందువల్ల వీటికి 56-57 బడ్జటులో Provision చూపించలేదో కారణం తెలియదు. Minor irrigation క్రింద వుండేటటువంటి 1 కోటి 99 లక్షలలో మూడు వంతులు ఆ K. C. Canal కు సరిపోతుంది. మా పూరి ప్రక్కన ఒక ప్రాజెక్టువుంది. దానిని గురించి యీ అసెంబ్లీలో Questions వేస్తున్నాను. మొన్న ఏప్రిల్‌లో వేసినటువంటి ప్రశ్నకు యిప్పటికి సమాధానంచెప్పారు. ఇంక రెండవ ప్రశ్నవుంది. దానికి యింతవరకు Investigation పూర్తికాలేదు. Estimates పూర్తికాలేదు. అవన్నీ ఏ పరిస్థితులలో వున్నాయో తెలుసుకుందుకు మా రైతులు యిక్కడకు రావడానికి ప్రయత్నంచేశారు. కాబట్టి అమ్మనపల్లి గాజింగ్ ప్రాజెక్టును యీ సంవత్సరమే Budget లో చేర్చి పని ప్రారంభించే ప్రయత్నంచేస్తారని ఆశించు చున్నాను.

రెండవది Electricity 12 కోట్లు కేటాయించారు. ఇందులో మాచ్‌ఖండ్, తుంగభద్ర, చిత్తూరు స్కీములు ముఖ్యమైనవి. మా జిల్లాకు కూడా electricity ఇచ్చినందుకు మా జిల్లా ప్రజల తరఫున అభినందించవలసి ఉన్నది. రామకృష్ణ రాజుపేట, ఏకాంబరకుప్పము మొదలైన చోట్ల provide చేస్తున్నారు. నగరి, మాంగాడులోలేదు. పాకాలలో provide చేస్తున్నారు. పోయిన సంవత్సరము దీపాలకే విద్యుచ్ఛక్తి ఎక్కువగా ఇచ్చినారుగాని వ్యవసాయానికి ఎక్కువగా ఈయ లేదు. పుత్తూరు, కార్వేటునగరం, పల్లెపట్టు మొదలగు చోట్ల Lights కే ఇచ్చి నారు. కాని వ్యవసాయానికి యీయలేదు. అందుకుగాను ఇందులో Provision ఏమి కనబడలేదు. Government వారు చేయాలంటే ఎట్లాగో అట్లాగు చేయ వచ్చు. ముఖ్యంగా గ్రామాలలో electricity ని వ్యవసాయానికి ఉపయోగపడు తుందనే ఆశతో పెట్టుకొంటారేగాని lights వేసుకొని ఇండ్లలో కూర్చుందామనే ఉద్దేశ్యంతో కాదు. కాబట్టి వ్యవసాయానికి కూడా త్వరగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిందని కోరుతున్నాను. N. E. S. Blocks ఏర్పాటుచేసే విషయంలో నేను ఇదివరకే కళా వెంకటరావుగారితో ప్రత్యేకంగా మాట్లాడినాను. జమిందారీ

ప్రాంతాలలో backward areas లో N. E. S. blocks ఏర్పాటు చేయవలసిందని కోరుతున్నాను.

అయితే మా జిల్లాలో ఇప్పుడు Ryotwari Areas కి N. E. S. blocksను యేర్పాటు చేసారు. రాబోయే ప్రణాళికలో అయినా ముఖ్యంగా ఎక్కడెక్కడ క్షామ ప్రాంతాలలో, అడవి ప్రదేశాలలో, రాకపోకల సౌకర్యాలు లేనిచోట ఎక్కడ రైతులు నిజంగా కష్టపడుతున్నారో అటువంటిచోట ఈ N. E. S. blocks ఏర్పాటు చేయవలెనని Government వారిని కోరుతున్నాను. తరువాత Drinking Water Supply విషయములో Local Development Schemes అమలు జరుగుతున్నాయి. వచ్చే సంవత్సరం local development schemes ఉంటవా లేదా అనే సందేహము కూడా కలదు ఇప్పుడు మా ప్రాంతంలో నీరు పుష్కలంగా ఉన్నది వర్షాలు బాగా కురిసినందువల్ల ఇప్పుడు బావులు త్రవ్వడానికి వీలు ఉండదు. ముఖ్యంగా హరిజనులకు 20, 30 బావులవరకు Sanction అయినదే. అవి ఇదివరకే జనవరి, ఫిబ్రవరిలోనే sanction అయింది. కాబట్టి వాటిని మళ్లా sanction చేయించి వచ్చే సంవత్సరము local development కు తగినటువంటి ప్రోత్సాహము కలుగచేయవలెనని ప్రార్థిస్తున్నాను. హరిజనులకు ఇండ్ల జాగాలు ఇచ్చేటటువంటి విషయంలో కూడా చాలా జాప్యము జరుగుతోంది. మంత్రిగారు వచ్చినప్పుడు కూడా దీనిని గురించి చెప్పాము. ప్రతి Planning Committee లోను చెపుతున్నాము. మేముపోయి అక్కడి రైతులను పిలిపించి రైతులు భూములు ఇస్తామని చెప్పినచోట్లగూడ దానిని డబ్బు మంజూరు చేయడానికి నెలలు, సంవత్సరాలు పడుతోంది. ఎందుకింత ఆలశ్యము జరుగుతోందో తెలియదు. కొన్ని చోట్ల వాగులమధ్య ఉన్నాయి. వాళ్ల యిండ్లు, వర్షము కురిస్తే నీరు వాళ్ల యిండ్ల మీదికే వస్తుంది. ఇటువంటివి నేను ప్రత్యక్షంగా చూచాను. ప్రక్కన ఉన్న రైతులను అడిగినాను. మా కేమి ఆక్షేపణలేదు. స్థలము ఇస్తామని చెప్పారు. ఇటువంటి చోట ఇప్పించడానికి కూడా ఆలస్యం జరుగుతోంది. దీనిని Government గమనించి ఇటువంటి ఆలశ్యాలకు తావు లేకుండా చేయవలెనని ప్రార్థిస్తున్నాను. పోరంబోకలోని బావుల గురించి, Government వారికి మేము చాలా వరకు చెప్పకొన్నాము. వాటి విషయమై రైతుల కనుకూలముగా Government ఒక ఉత్తరువు చేసినది. అయితే దానిలో ఒక చిన్న పొడిపెట్టి ఉన్నారు. ఇప్పుడు భూమి రైతు స్వాధీనంలో ఉంది. అక్కడ రైతు బావులు త్రవ్వకొని నీళ్లు తోడుకుంటే నీటి తీరువ కట్టాలని Government వారు వసూలు చేస్తున్నారు. ఇది నా బావి నేను కష్టపడి త్రవ్వకొన్నాను మీ కెందుకు ఇచ్చేది అంటే ఆ బావి ఉండే స్థలము పోరంబోకు అని లెక్కలలో వ్రాసి

ఉన్నది. కాబట్టి నీటి తీరువకట్టాలి. అంటున్నారు. పట్టా నేలల మధ్య బావి కనుక ఉన్నట్లయితే అటువంటి భూమికి రైతుకు, పట్టా చేయవలసిందిగా Government వారు ఇటీవల ఉత్తర్వు చేసినారు.

కొన్ని చోట్లమీద ప్రక్కల పట్టా నేలలు ఒక ప్రక్కన పోరంబోకు ఉన్నది. బావిని త్రవ్వుకున్నా రైతే అయినా బావి పట్టా మధ్యలేదు. కాబట్టి యీ మినహాయింపు వానికి అన్వయించదని చెప్పుతున్నారు. దీనినైనా సవరించ వీల్లేదా ?

Village Officers యొక్క జీతాలను గురించి కూడా ఇదివరకు చెప్పాను. ఎవరెవరైతే జమిందారీ area లో జీతం లేకుండా పని చేస్తున్నారో వారికి మాత్రం ఎదో జీతం ఇచ్చేటట్లుగా ఇప్పుడు Government వారు ఉత్తరువులు జారీ చేశారు. అదైనా Government ఇలాకా నుంచి కాదు. వాళ్లకు Government area లో ఉండే వాళ్లకు ఇచ్చే టటువంటి జీతముతో సమానంగా ఇవ్వడం లేదు. కాబట్టి Government area లో ఉండే వాళ్లకు వీళ్లకు వ్యత్యాసము లేకుండా జీతం ఇప్పించవలసిందని Government వారిని ప్రార్థిస్తున్నాను. ఈ budget ను గురించి ఆందోళన పడవలసిన అవసరం లేదని నా అభిప్రాయం. Government వారు ఏదో విధంగా అదనపు ఆదాయాన్ని కూర్చడానికి ప్రయత్నం చేస్తారు. దాని కందరు సహాయపడవలసిందే. అందులో ఏమి ఆక్షేపణలేదు. అయితే ఇంకా దీనిని విస్తరణచేసి ఉంటే ఎంతో సంతోషంగా ఉండేది. ఇప్పటికైనా మించి పోయిందిలేదు Supplementary Demands ఉన్నవి, Government వారు ముఖ్యంగా గ్రామపునరుద్ధరణను మనస్సులో పెట్టుకొని అందులో కావలసిన సహాయము రాబోయే సంవత్సరము అయినా చేయవలెనని మనవి చేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI B. SUBBA RAO :—అధ్యక్షా, ప్రధాన మంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ budget పేద ప్రజలకు అంత ఆశాజనకంగా లేదని నేను భావిస్తున్నాను. ఎందుచేతనంటే పల్లెప్రాంతాలలో నూటికి 75 మంది వ్యవసాయంమీద జీవిస్తున్నారు. వారియొక్క అభివృద్ధికిగాను ఈ బడ్జటులో అవకాశమేమి కన్పించడంలేదు. అందువల్ల ఈ బడ్జటు పేదప్రజలకు అంత ఉత్సాహకరంగాలేదని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా పల్లెప్రాంతాలలో నివసిస్తున్న హరిజనులకు ఇండ్లస్థలాలులేక చాలా బాధ పడుచున్నారు. వాళ్లు ఇండ్లస్థలాల గురించి ఎన్నిదరఖాస్తులు పంపించినప్పటికీ ఏవిధమైనటువంటి చర్యలు తీసుకోబడలేదు. కొన్నిగ్రామాలలో acquisition proposals పూర్తిఅయినాయి. Acquire చేసియిచ్చే టైముకు డబ్బులేదని సాకుతో ఇవ్వడంలేదు. అందువల్ల ప్రస్తుతము ఈ budget లో ఇండ్లస్థలాల గురించి ఎక్కువ

డబ్బు కేటాయించినట్లు కూడా కనపడడంలేదు. అందువల్ల ఈ ఇండ్లస్థలాలు acquire చేసే విషయంలో ప్రభుత్వమువారు ఎక్కువడబ్బు కేటాయించి సాధ్యమైనంత త్వరలో ఇండ్లస్థలాలు బీదప్రజలకుయిచ్చే ఏర్పాటు చేయాలని నేను మనవి చేస్తున్నాను.

ఇక ఎప్పటినుంచో భూసంస్కరణలు అమలు జరుపుతానని చెపుతున్నది ప్రభుత్వము. నేటివరకు అవి అమలు జరగలేదు సరికదా ఎందుకు పనికిరానటువంటి పోరంబోకు భూములను హరిజనులు సాగుకు వీలయ్యేవిధంగా మరమ్మతుచేసి సాగుకుంటూవుంటే వాటికి నేటివరకు పట్టాలుయివ్వకుండా అనేకమైనటువంటి పెనాల్టీలు వారిపైవేసి ఆ పేదరైతాంగాన్ని చాలా బాధపెడుతున్నారు. ప్రకాశంగారి మంత్రివర్గం పోరంబోకు భూములన్నిటికి కూడా పట్టాలు యివ్వాలని నిర్ణయించడం, దానికి ప్రత్యేకమైనటువంటి సిబ్బందినివేసి దరకాస్తులు తీసుకోవడం జరిగింది. దరిమిలా ఈ ప్రభుత్వం పోరంబోకుభూములు ఇవ్వడానికి వీలులేదని నిషేధంపెట్టడం కూడా జరిగింది. ఈ విషయంలో హరిజనులు ప్రభుత్వముపట్ల చాలా అసంతృప్తికరంగా వున్నారని మనవిచేస్తున్నాను.

అందువల్ల ఈ సమస్య ఎంత త్వరలో పరిష్కరిస్తే అంత మంచిదనిన్నీ, సాధ్యమైనంతవరకు ఈ పోరంబోకు భూములు, ఎక్కువ ఆక్షేపణ లేనటువంటి భూములకైనా వెంటనే పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవలసిందని మనవిచేస్తున్నాను. ఇకపోతే, పల్లెప్రాంతాలలో ఒక గ్రామం నుంచి ఇంకొక గ్రామానికి వెళ్లడానికి సరియైన రోడ్ల సౌకర్యము లేదు. ఉన్న రోడ్లు చాలా అధ్వాన్నస్థితిలో ఉన్నాయి. అదేవిధంగా వైద్యసౌకర్యాలు కూడ విశేషంగా లేవు. అందువల్ల గ్రామాలలో రోడ్లు గురించి, వైద్యసౌకర్యాలు గురించి ప్రభుత్వంవారు తగిన సహాయం చేస్తారని నేను ఆశిస్తున్నాను. ఇక పోతే, National Extension Schemes లో పనులు చేయడానికి ప్రజలు half contribution ఇవ్వవలసినదని చెప్పుతున్నారు. కాని హరిజనులుకూడ ఆ విధంగా half contribution ఇచ్చి చేసుకునే పరిస్థితిలో లేరు. అందువల్ల హరిజనులపట్ల సగము contribution అనేది కాకుండా one fourth contribution వారికి వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI P. SUNDARAYYA :—అధ్యక్షా, ఈ బడ్జెటు ప్రజలకు రొట్టె అడిగితే రాళ్లు ఇచ్చినటువంటిదిగా ఉన్నదని చెప్పినందుకు ముఖ్య మంత్రిగారు కూడ చాలా బాధపడ్డారు. ఇంతకన్నా మేము చేయగలిగిందేమి అని వారు చెప్పినట్లుగా కూడ నేను పత్రికలలో కూడ చదివాను. కాని వారి పార్టీ సభ్యులు కూడ

నేను చెప్పినదానికంటె ఘాటుగా అన్నారు. "అన్నము పెట్టకుంటె నూనెఅన్నము పెడతామని రాళ్లు కలిపి పెడుతున్నారని" నాకంటె కొంచెము కటువుగా వాళ్లు విమర్శించారు. నేను చాలా ఓపికగా, గత వారమురోజులనుంచి చాలా లోతుగా, ఈ బడ్జెటును చూచాను. గత పర్యాయము కన్న మన దేశాన్ని ఇది ముందుకు తీసుకుపోయే రకంగా ఉన్నదేమోనని చాలా జాగ్రత్తగా అధ్యయనం చేశాను. ఎంత చదివినా కూడ, మనదేశాన్ని ముందుకు తీసుకుపొయ్యేదికాదు, వెనుకకు తీసుకుపోయ్యే ధోరణి దీంట్లో చాలా కన్పిస్తున్నదని చెప్పవలసి యుంటుంది. విశాలాంధ్ర వస్తుందని చాలా సంతోషిస్తున్నాము. కాని విశాలాంధ్ర రావడంతోటి మనకు గురుతర బాధ్యతలు కూడ ఎక్కువగా పెరుగుతాయని మనకు తెలుసు. ఆ దృష్టితో చూచినప్పటికి కూడాను, ఈ బడ్జటు మరింత నిరుత్సాహకరంగా ఉన్నదని చెప్పకతప్పదు. ఈ వివరాలకు వెళ్ళేముందు, అసలు ఈ బడ్జటు తయారుచేసే పద్ధతులలోకూడ కొంత మార్పు రావలెనని నేను ఆర్థికమంత్రిగాఉన్న ముఖ్యమంత్రిగారికి విన్నవిస్తున్నాను. గత సంవత్సరము ఆర్థిక పరిస్థితులు, ప్రజలయొక్క పరిస్థితి, దేశముయొక్క పరిస్థితి ఏవిధంగా ఉండినది, వాటిని ఎంతవరకు అభివృద్ధి చేశాము, ఏ విధంగా చేశాము, దేనికి ఎంతెంత డబ్బు కేటాయించాము అనే విషయాలు దృష్టిలో పెట్టుకొని ఒక సమగ్రమైన పరిశీలనగా ఈ బడ్జటు ఉండాలిగాని కేవలము లెక్కలు పరిశీలించేదిగా ఉంటే మాత్రము పెద్ద ఉపయోగమేమి లేదు. మనము పంచవర్ష ప్రణాళికలు వేసుకొంటున్నాము. ఈ ప్రణాళికలకు ఒక్కొక్క సంవత్సరము డబ్బు కేటాయిస్తున్నాము ఏవో పనులు జరుగుతున్నాయి. వాటికి ఇంత డబ్బు ఖర్చుపెడుతున్నామని అంటున్నారే గాని అందువల్ల ప్రజలయొక్క పరిస్థితి ఏ విధంగా అభివృద్ధిచెందుతుంది, వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి ఏ విధంగా జరుగుతుంది అనేటటువంటిది ఈ బడ్జటులో ప్రధానంగా ఎక్కడా కన్పడడంలేదు. ఏ మూలనా అంకెలగారడీ అనేది కన్పిస్తుందని చాలామంది శాసనసభ్యులు చెప్పారు. నిజమే, ఒకరకంగా చూస్తే ఇది అంకెల గారడీగానె ఉన్నది. వాళ్ల Accounts Department, Audit Department ప్రభుత్వాన్ని సంతృప్తి పరచేందుకు highest Accountant పరీక్షలు పాస్అయినటువంటివారు తయారుచేసేరీతిగా చేసి ఉండవచ్చు. అది వాళ్లు కావాలంటే పెట్టుకోవచ్చు. దాన్ని గురించి ఎవరికేమి అభ్యంతరం లేదు. కాని బడ్జటులో అనేక appendices పెట్టినట్లే, మొత్తము రాష్ట్రప్రభుత్వము వేసేటటువంటి పన్నులు, కేంద్ర ప్రభుత్వము ఇచ్చేటటువంటి grants, మునిసిపాలిటీ క్రొత్తగా వేసే పన్నులు, వివిధ ప్రభుత్వసంస్థలు మొత్తము ఎంత ఆదాయాన్ని వసూలు చేస్తున్నాయి, వీటి పరిపాల నావ్యవహారం క్రింద ఎంత ఖర్చు పెడుతున్నారు, పారిశ్రామికాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి శాఖల క్రింద,

ఎంత ఖర్చు పెడుతున్నారు, ప్రజల సంక్షేమశాఖల క్రింద ఎంత ఖర్చు పెడుతున్నారు అనేవి పూర్తిగా work out చేసి ఇవ్వాలి. ఇప్పుడు అట్లు కాకుండా ఏవో recoveries అని, deductions అని, మొదలైనవి ఏవేవో వేసి అంకెల గారడీగా, తికమకలుగా ఉంటున్నది. ఒక స్పష్టమైన భావము రావడం లేదు. అయితే నేను కొంత తంటాలుపడి చూస్తే, రివిన్యూ ఖాతా క్రింద కానివ్వండి, పెట్టుబడి ఖాతా క్రింద కానివ్వండి. మునిసిపాలిటీ పన్నులు కాకుండా, దాదాపు 50 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని తెలుస్తున్నది. దాంట్లో 1, 2 కోట్లు అటోఇటో ఉండవచ్చుననుకొంటాను. మునిసిపాలిటీ ఖర్చులతో కూడ తీసుకొన్నట్లయితే, అంటే ప్రభుత్వము ఇచ్చిన grants కాకుండా, ప్రభుత్వం వేసే, భూమి శిస్తుమీద వచ్చేటటువంటి cess గాక stamp surcharge గాక, Entertainment tax గాక, Motor Vehicles క్రింద ఇచ్చేటటువంటి tax కాకుండా రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చే ఇంకా ఇతర grants గాకుండా కేవలం మునిసిపాలిటీలు (మునిసిపాలిటీలు కానివ్వండి, జిల్లాబోర్డులు కానివ్వండి, పంచాయితీలు కానివ్వండి) వేసే ఇంటి పన్నులు, ఇతర పన్నులు తీసుకున్నప్పుడు మరి ఇంకో 6, 7 కోట్ల రూపాయలు అవుతుంది. ఈ 50 కోట్ల రూపాయలు మనము ఖర్చుపెడుతూ ఉంటే, దానిలో మన ప్రజల నుంచి, కేంద్ర ప్రభుత్వముగాని, మునిసిపాలిటీలు గాని ఇచ్చే భాగము తీసుకొని, రాష్ట్ర ప్రభుత్వము దాదాపు 35 కోట్లుదాకా పన్నులు వసూలుచేస్తున్నది. అటువంటప్పుడు ఇంకా పన్నులు వేయ్యాలని అంటున్నారు. కాని భరించగలవాళ్లమీద అదనపు పన్నులు వేయడానికి పూనుకొంటె మాకేమి అభ్యంతరంలేదు. గత సంవత్సరం రెండు కోట్ల వరకు అదనంగా పన్నులు వేయడం కూడ జరిగింది. కాని ఆ మంత్రిగారు, తగినంత డబ్బు లేదు, కాబట్టి మేము ఇంతకంటె ఎక్కువ ఏమి చేయలేక పోతున్నామని, ఇంతంటె అదనపు పన్నులు వేస్తే గాని మేము ఏమి చేయలేమని అంటున్నారు అయితే ఈ పన్నులు ఎవరిమీద వేయవలసి ఉంటుంది, ఏ రీతిగా వేయవలసి ఉంటుంది, మనుష్యుని ఆదాయాన్ని పెంచడానికి మార్గాలు ఏమిటి అనేది ఆలోచించేముందు, వేసిన పన్నులకైనా, వాటికి డబ్బు అదనంగా వచ్చేదానికైనా, దానికి తగిన రీతిగా మన ప్రజలయొక్క స్థితి బాగుపడిందా అనేది చూడాలి. ఈ రెండవ పంచవర్ష ప్రణాళిక క్రింద సూచించిన socialist సమాజములో చాలా ముందుకుపోగలమని చెప్పుతున్నారుకాని దానికి వాటా ఇచ్చిన దాన్నిబట్టిచూస్తే మరొక అయిదేళ్లకైనా మనమొక అడుగైనా ముందుకు రావడానికి అవకాశమున్నదా అని పరిశీలిస్తే ఏమాత్రము కూడ అవకాశము లేదనే చెప్పవలసియుంటుంది. ఇప్పుడున్న పరిస్థితి చూచుకొంటె మరింత వెనుకకు పోతాము గాని ముందుకుపోయే పరిస్థితి ఏ మాత్రము లేదని ఈ లెక్కలను బట్టి తెలుస్తూ యున్నది.

Sri P. Sundarayya] [8th March 1956

మొట్ట మొదట ప్రభుత్వయంత్రము గురించి ఆలోచిస్తాను. ప్రభుత్వానికి మొత్తం 50 కోట్ల రూపాయలు ఖర్చుఅవుతూంటే, దాంట్లో ప్రభుత్వయంత్రంకోసం నాలుగో వంతు అంటే 12.50 కోట్ల దాకా ప్రభుత్వయంత్రం కోసం ఖర్చు అవుతూంది. ప్రభుత్వయంత్రం అంటే, విద్యాశాఖ గాని, వైద్యశాఖగాని, పరిశ్రమశాఖగాని, వ్యవసాయపుశాఖ గాని, పశుసంపదశాఖ గాని, ఈ శాఖలలోని ఉద్యోగులకు అయ్యే ఖర్చులనుకూడ దీంట్లో లెక్కవేయడంలేదు. కేవలం, Heads of Departments అంటే Justice, Police ఇటువంటి Departments కు సంబంధించిన ఖర్చు మాత్రము చూచుకొన్నప్పుడు 12½ కోట్ల రూపాయలు దాకా ఖర్చుఅవుతూఉన్నదన్న మాట. దీంట్లో తగ్గించేదానికి వీలుంటుందంటే, చిన్న చిన్న ఉద్యోగస్థులు పెంచ మంటున్నారు. గనుక తగ్గించేదానికి వీలు ఎక్కడ ఉంటుందంటున్నారు. నిజమే, చిన్న చిన్న ఉద్యోగస్థుల జీతాలు మేము పెంచమంటున్నాము. ప్రభుత్వము దీనికి డబ్బు లేదనే కారణము చెప్పుతున్నది. ఈ బడ్జటే కాదు. రాబోయే అయిదేళ్ల బడ్జట్లుకూడ ఇదే మనస్తత్వముతో తయారుచేయడానికి పూనుకొంటె, ప్రభుత్వ ఉద్యోగస్థులకు, ముఖ్యంగా చిన్న ఉద్యోగస్థులకు ఏ రీతిగా ఇవ్వగలుగుతారు? ఒక్క రూపాయకూడ ఎక్కువ ఇవ్వడానికి ఈ బడ్జట్లలో ఏ మాత్రము అవకాశము కన్పడడంలేదు పోనీ ఖర్చులు తగ్గించేదానికి ఏమైనా ప్రయత్నించారా ? పెద్ద పెద్ద ఉద్యోగస్థుల జీతాలు తగ్గించడానికి ఈ ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వముతో ఏమైన చర్యలు తీసుకొనిందా? ఈ రోజు మామూలు బంట్రోతుకు 30, 35 రూపాయిలు ఇస్తే గవర్నరుకు నెలకు 35 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు, అంటే వెయ్యిరెట్లు ఎక్కువ ఖర్చుచేస్తున్నారన్న మాట. మంత్రులకు, సెక్రటరీలకు చూచినట్లయితే మూడు వేలదాకా ఖర్చు చేస్తున్నారు, అంటే వంద రెట్లు ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. ఉద్యోగస్థులలో ఇంత పెద్ద తేడాలుంటే, Socialist సమాజము అవుతుందా? పెద్ద పెద్ద ఉద్యోగస్థులకు మూడు వేలు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వమే రెండువేలు చేసింది. కాబట్టి రెండు వేలకంటె తగ్గించడానికి వీలు లేదంటున్నారు. నిజమే క్రమేణా ఇప్పుడున్న I.C.S. ఉద్యోగస్థులు పోతే, ఇకముందు వచ్చే ఉద్యోగస్థులకు రెండు వేలకు తగ్గిస్తాము. అంతకంటె తగ్గించడానికి వీలు లేదని మీరు వాదించినా, క్రింది ఉద్యోగస్థులకు జీతాలు పెంచడానికి మీరు ఎందుకని కృషి చేయలేదు ?

SRI P. SUNDARAYYA :—చిన్నఉద్యోగికి పెద్దఉద్యోగికి జీతంలో 70 రెట్లు అదనముగా వుండాలి అని చెప్పటము ఏ రీతిగా సోషలిస్టు సమాజానికి దారితీస్తుంది ? పంచవర్ష ప్రణాళిక విషయములో మేను చెబుతూవున్నాము. మనకు

రాబోయే అయిదుసంవత్సరములలోపల మనయొక్క జాతీయఆదాయము నాల్గవవంతు వంతు పెరుగుతుందని చెబుతున్నారు. అంటె సంవత్సరానికి నూటికి అయిదు చొప్పున పెరుగుతుందని అర్థము. పోనీయండి. బంట్రోతులయొక్క జీతాలు, చిన్నగుమాస్తాల జీతాలు, ప్రాథమిక ఉపాధ్యాయులయొక్క జీతాలు అదేవిధముగా సంవత్సరానికి నూటికి అయిదురూపాయల వంతున పెరుగుతుందంటే, పెరగడములేదు. పెద్దపెద్ద ధనవంతులు, భూస్వాములు, కోటీశ్వరులు వారియొక్క జేబులు ఎక్కువగా నింపుకోటానికి చూస్తుంటే, అది సోషలిస్టు సమాజానికి ఏరీతిగా దారితీస్తుందని అడుగుతున్నాను. 30 రూపాయలలోపు జీతము తీసుకునేవారు మన రాష్ట్రములో దాదాపు 20 వేల మందిదాకా బంట్రోతులు వున్నారు. వారికి ప్రభుత్వ ఉద్యోగాలుదొరికే ఆశలేదు. Estate లో పనిచేస్తూవచ్చిన గ్రామోద్యోగస్థులు, యింకా యితరనవుకర్లు మొత్తము లెక్కచూస్తే దాదాపు 60 వేల మందిదాకా ఉంటారు. అందులోనుంచి గ్రామమునసబు కరణములను తీసివేస్తే, మిగిలినవాళ్లు వెట్టీలు, నీరుకట్టు, యిలాంటి చిన్ననవుకర్లు మొత్తము 30 వేలకు వుంటారు. వారి జీతాలైనా పెంచడానికి సూచన ఉన్నదాంటే, అదిగూడ ఏమి కనబడదు. గ్రామ కరణము మునసబులు ఆస్తికలవారు, భూములు వున్నవారు, వంశ పారంపర్యముగా యీ ఉద్యోగాలు చేస్తున్నారు గాని, యీ యిచ్చేడబ్బు వారికి జీతముక్రింద యివ్వటములేదని అంటున్నారు. నిజమే—అయితే కావచ్చు. అయితే వారు ఊరకనే గ్రామములో పెత్తనం చలాయించటానికి యిస్తున్నామని అంటారా? అయితే దీనినిబట్టి, గ్రామపెత్తనంకోసం యిది లాంచనప్రాయంగా ఇస్తున్నామనిఅంటారా? ఇది ప్రజలకు సరియైన పరిపాలన అవుతుందా అని మంత్రివర్గాన్ని అడుగుతున్నాను. నెలకు 18 రూపాయలు యీ మునసబు కరణములకు యిస్తూ, ప్రభుత్వముయొక్క భారమును అంతా మోయండి, అని చెబితే, అది సాధ్యపడుతుందా? అంతేకాకుండ క్రిందటిదఫా శాసనసభలో యీచర్చ జరిగినపుడు మంత్రివర్గము ఒకవాగ్దానము చేసింది. ఏమనిఅంటే యీ ఎస్టేటు గ్రామాలలో పనిచేసే మునసబు కరణములకు, నవుకర్లకు రైతువారీ ఏరియాలలో పనిచేసే మునసబు కరణములకు, నవుకర్లకుయిచ్చే జీతాలు యివ్వటానికి ప్రయత్నిస్తామని అన్నారు. దానికి కావలసిన మొత్తమును యీ బడ్జెటులో కేటాయించలేదు. గత సంవత్సరములో యీ department క్రింద యింతఖర్చు అయిందో, యీ సంవత్సరముకూడా అంతేఖర్చు పెట్టబోతున్నాము అని చెబుతున్నారే కాని, ఎస్టేటు గ్రామాలలో పనిచేసేవారు దాదాపు 20 వేలమంది యీ గ్రామోద్యోగస్థులకు జీతాలు పెంచటానికి యీ బడ్జటులో ఏమాత్రముకూడ provision చూపించలేదు. తరువాత గుమాస్తాల విషయములో లోయర్ డివిజను గుమాస్తాలు దాదాపు 40 వేల మందికి పైగానే ఉంటున్నారు. వారిజీతాలు పెంచ

Sri P. Sundarayya] [8th March 1956

టానికి ఏ మాత్రముకూడ యీ బడ్జెటులో provision లేదు. వీరుగాక అప్పర్ డివిజను గుమాస్తాలుకూడ సుమారు పదివేలమందికి వుంటారు. వారిజీతాలు పెంచటానికికూడ ఏమి చేయలేదు. వీరందరుగాక పై ఉద్యోగస్థులు 20 వేలుదాకా వుంటున్నారు. ముఖ్యంగా యీ గుమాస్తాల category లోని వారిజీతాలను పెంచటానికి ప్రభుత్వము యే ప్రయత్నము చేయలేదు. ఈ category వారందరికి కనీసము మద్రాసు ప్రభుత్వము వారు చేసిన సౌకర్యాలయినా యివ్వలేదు. ఆ గవర్న మెంటులో S. S. L. C వరకు వాళ్ళపిల్లలకు ఉచిత విద్యాబోధనకు ఏర్పాటు చేశారు. అదేమాదిరి యీ ప్రభుత్వము ఏమిచేయలేదు. అందరికీ కాకపోయినా కనీసము lower division clerks category వరకు ఉండేవారి పిల్లలకయినా ఆ విధమైన సౌకర్యము చేస్తామని యిదివరకు పత్రికలలో పడింది. నేను చదివాను అదిఅయినా చేశారాఅని యీ బడ్జెటు అంతా తిరగవేసిచూస్తే, యిందులో ఎక్కడ కూడా కనబడలేదు. ఇక ప్రాథమిక ఉపాధ్యాయుల సంగతి తీసుకున్నప్పుడు చూస్తే, వారివిషయములో యిదివరకువేసిన కుప్పుస్వామి కమిటీవారి సిఫార్సులుఅన్నీ అంగీకరిస్తామని అన్నారు రాష్ట్రములో సుమారు పదివేలకుపైగా aided schools ఉంటే, అందులో ఏడు ఎనిమిదివందలకు నెల్లూరుజిల్లాలోవుంటే, వాటిని ముందు తీసుకుంటామని అంటున్నారు. మిగిలిన అన్నిజిల్లాలలోవన్నీ యిప్పుడుకాదు, వాటిని క్రమక్రమేణ తీసుకుంటామని అంటున్నారు. దీనిఅర్థము యేమిటి? Aided schools లోని ఉపాధ్యాయులకు యీరోజునయిచ్చే జీతము 27-1-30 చొప్పున యిస్తున్నారు. ప్రభుత్వము local boards ద్వారా నడిపించినప్పటికీ, ఆ ఉపాధ్యాయుల విషయములో 30-1 45 యివ్వవలసి యుంటుంది. దీనినిబట్టి దాదాపు 15 రూపాయలదాకా పెరగటానికి అవకాశము ఉన్నది. అందుచేతనే ప్రభుత్వము మావద్ద డబ్బులేదు, మేము ఆవిధముగా జీతాలు పెంచలేమని చెబుతున్నారు. ఆ విధముగా అంటే ఎట్లాగని అంటున్నాను? దాని అర్థము యేమిటి? శాశ్వతముగా ఉపాధ్యాయుల భావిసంతానము అభివృద్ధి కాగూడదనేనా ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యము? ఈ అయిదుసంవత్సరాల ద్వితీయ ప్రణాళికలో వారికి యేమీ కూడా ఆశాజనకంగా లేకుండాచేస్తే, యిది సోషలిస్టు సమాజానికి ఎట్లా దారి తీస్తుందో నాకేమీ అర్థముకాలేదు. వీరిదగ్గరకు వచ్చేటప్పటికి డబ్బులేదని ప్రభుత్వము చెబుతున్నది. సరే. అయితే గవర్నరుగారికి గతసంవత్సరము ఎంత ఖర్చు చేశారు? ఈ విషయమును గురించి మేము ఎన్నోసార్లు చెబుతూ వచ్చాము. ప్రెసిడెంటుగారి ఆర్డరు ఉన్నది. దానికిమించి ఖర్చుచేయటానికి గవర్నరుకు గాని, రాష్ట్ర ప్రభుత్వానికిగాని అధికారములేదు. ఒకవేళ ఎక్కువగా ఖర్చుచేయాలంటే, ఆ విషయము శాసనసభముందుకు తీసుకొనివచ్చి, వారి అభిప్రాయాలను తెలుసుకొని,

దానిమీద సభవారి ఆమోదముతో ఖర్చుచేయవలసి వుంటుందని స్పష్టముగా వున్నది. మన గవర్నరుగారికి ఖర్చుకుగాను ప్రెసిడెంటు ఆర్డరుతో 3 లక్షల 5¼ వేల రూపాయలు ఆయనకు అయిదుసంవత్సరాలకు ఒకపర్యాయము చొప్పున furniture క్రింద శాంక్షనుయిస్తే, సంవత్సరానికి అయిదువేలరూపాయల చొప్పున అదనము యిస్తున్నారు. ఈ మూడులక్షల యాభైనాలుగువేల రూపాయలకంటె ఎక్కువగా ఖర్చు చేయటానికి వీలులేదని అంటే, యీ సొమ్మును మూడుసంవత్సరాలుగా ఖర్చు చేస్తున్నట్లు కనబడుతున్నది శాసనసభకు ఓటింగులేకుండా, ప్రెసిడెంటుయొక్క అనుమతి తీసుకోకుండా ప్రభుత్వము ఖర్చుచేయడము యిది illegal గనుక, అది సరియైన పద్దుక్రిందకు తీసుకొని రావాలంటే, charged item క్రిందకు తీసుకుని రాకుండా, ఓటింగుకు హక్కువుండే అయిటము క్రిందకు తీసుకునిరండి అని మేము చెప్పినప్పటికిన్నీ, ఆ విధముగా తీసుకొని రాలేదు. ఈ మూడులక్షల యాభైనాలుగు వేలకు బదులు నాలుగులక్షల పదకొండువేల రూపాయలవరకూ మరల వారికి జీతము కాకుండా, యితరపద్దులక్రింద శాంక్షనుకొరకు తీసుకొని వచ్చారు. యాభైయేడు వేల రూపాయలు సెక్రటరీ పద్దుక్రింద, ప్రెసిడెంటుయొక్క ఆర్డరునుమించి, charged item అని చూపించారు. అందుచేత యీరకంగా గవర్నరు విషయము వచ్చినప్పుడు ప్రెసిడెంటు ఆర్డరు అవసరములేదు, శాసనసభయొక్క ఆమోదము పొందనక్కరలేదు అని, వారియిష్టము వచ్చినట్లుగా ఖర్చుచేయుటానికి పూనుకోవడము యిది ఏరీతిగా సవ్యమైన పద్ధతితో మంత్రివర్గాన్ని అడుగుతున్నాను. తరువాత ప్రభుత్వ యంత్రాంగము విషయము వున్నది. ఇందులో పనిచేసే ఉద్యోగస్థుల విషయము నేను క్రిందటిసారి చెప్పాను. ఇప్పుడు మరల ఆ విషయమునే చెబుతున్నాను. ప్రభుత్వోద్యోగస్థుల మనోవైఖరిలో బ్రిటిషువారి హయాములో వున్నదానికిన్నీ, యిప్పుడు వున్నదానికిన్నీ ఏమైనా భేదమువున్నదా ? మీరు ఆనాడు బ్రిటిషు సామ్రాజ్యముక్రింద వున్నప్పటికి, యిప్పటికి ఏదైనా భేదము వున్నదాంటే, ఏమాత్రములేదు. ఆ రోజులలో గ్రామోద్యోగస్థులు తెల్లదొరలనుచూచి నమస్కారములుచేస్తే, యీ రోజులలో మన ఆంధ్రనాయకులను ఎవరైనా చూస్తేగాని, లేక ఎసెంబ్లీ మెంబర్లను చూస్తేగాని కనబడినప్పుడు మాత్రము చాలా మర్యాదగానే నమస్కారాలు చేస్తారు. మాట్లాడుతారు. కాబట్టి మంత్రులకు శాసనసభ్యులకు నమస్కారాలు చేయడము అనేది ఒక సమస్యకాదు. కాని ప్రజలవిషయములో వారియొక్క దృక్పథము యేమిటి? ప్రజలకు ఏదైనా సేవచేయాలని ఉన్నదా అని అంటున్నాను. ప్రజలయొక్క కష్టములు పోగొట్టాలని, అదే ప్రధానసమస్యగా తీసుకొని, తమయొక్క ఉద్యోగధర్మము వారికి సేవచేయాలని యీ ఉద్యోగస్థుల తలలలో దూరిందాంటే, అదేమి కన్పించదు. ఏదో అందులో కొద్దిమంది ఆవిధ

Sri P. Sundarayya] [8th March 1956

ముగా సేవచేయాల నేవారు వుంటే వుండవచ్చు. బొత్తిగా లేరుఅని నేనుచెప్పను. గాని అవిధేయముగా ఎవరైనా ప్రజలకుచేసే ఉద్యోగస్థులు వుంటే, వారిమీద confidential sheets లో తప్పుడు remarks వ్రాస్తుంటే, వారు మనకింక కురా, యీ బాధ, అందరితో బాటు మనముకూడ పోదాము అని విరమించుకునే వారుగా మానివేయడము జరుగుచున్నది. ముఖ్యంగా పోలీసు ఉద్యోగస్థుల విషయము వచ్చినప్పుడు, నేను చెప్పాలంటే అనేక ఉదాహరణలు చెప్పవచ్చు. గవర్నరు ఎక్కడికయినా వెళ్ళేటప్పుడు, ఎవరూ రోడ్లమీద నడవకూడదుఅని అంటున్నారు. ఈ విధముగా నడిపేది అంతా పోలీసుఉద్యోగస్థులే. నిజానికి పోలీసులే ప్రజలకు ఎక్కువగా సేవచేయవలసినవారని అనుకుంటున్నారా? అట్లా కాకుండా మనము పురాణాలలో యమకింకరులని చదువగా వింటూవుంటాము. ఆ మాదిరిగా ప్రజలకళ్ళకు యీ పోలీసులు యమకింకరులు లాగు తయారై, గవర్నరు రోడ్డుమీదపోయే సమయములో, ప్రజలను, బండ్లను అటుయిటూ పోనివ్వకుండా యమకింకరులులాగా తయారౌతారు. పోలీసులలో చిన్నఉద్యోగస్థులకన్న పెద్ద ఉద్యోగస్థులు ఎక్కువగా ప్రజలను బాధించడము జరుగుచున్నది. ఈపోలీసు పటాటోపము తగ్గించమని నేను ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని కోరియున్నాను కాని, అందులో ఏవిధమయిన మార్పు జరగలేదు. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులద్వారా ప్రభుత్వ పరిపాలన సాగించాలని అంటూ, ప్రజలయొక్క సమస్యలు తీర్చకుండా, ప్రజలవద్దకు మరల వెళ్ళవలసినవారము అయినప్పుడు, యీవిధముగా ప్రజలను బాధించుట న్యాయముకాదని అంటున్నాను. ఈనాడు ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాసంస్థలను నామమాత్రముగాచేసి, జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు, పంచాయితీబోర్డులు అన్నికూడా ఉద్యోగస్థులద్వారా పరిపాలనసాగించటానికి ప్రభుత్వము చూస్తున్నది. ఇప్పటికే విద్యావిధానము అనిచెప్పి స్కూళ్ళను కొన్ని తీసుకుంటున్నారు. మిగిలినవికూడ తీసుకోబోతున్నారు. రోడ్లను తీసుకున్నారు. అన్నీ తీసుకునేటప్పుడు, యిక యీ పంచాయితీబోర్డులు మాత్రము ఎందుకు ఉండాలి? వాటినికూడా సలహాసంఘాలుగా ఉంచటానికా? ఉద్యోగస్థులమీద ప్రభుత్వానికిఉన్న నమ్మకము, ప్రజాపరిపాలన అంటున్నప్పుడు, ప్రభుత్వానికి ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులమీద లేదా? కాంగ్రెసువారిలో కూడ అనేకమంది భూస్వాములుకూడా ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడ్డారే? ఈ ప్రజాప్రతినిధుల మీద అధికారము ఉద్యోగస్థులకు అప్పజెప్పేదానికన్న, ఆ ఎన్నుకోబడిన వారికయినా అప్పజెప్పితే, అందుకు మాకేమీ అభ్యంతరములేదు. ఎందుకంటే కనీసము మూడుసంవత్సరాల కొకసారో, నాలుగుఏండ్లకో ప్రజలదగ్గరకు వెళ్ళి జవాబు చెప్పుకోవలసి ఉంటుంది, సరే యిక ఉద్యోగస్థులైతే, వారు

ఎవరికి సమాధానము చెప్పుకోవలసి ఉంటుంది? మంత్రులు అడిగితే, వీరు యే మూడుసంవత్సరాలో ఉంటారు, తరువాత ఎవరువస్తారో అప్పుడు చూచుకుందాం అని, వారికి ఒక నమస్కారముచేసి తప్పుకోటానికి యీ ఉద్యోగస్థులు ప్రయత్నిస్తారు. ఇలాంటి పరిస్థితులలో ప్రజాసంస్థలని, పంచాయితీ రాజ్యము అని మన రాజ్యాంగచట్టములోనే ఉన్నప్పుడు వీటివిషయములో ఏదో ఒక బూటకంగాచేసే పద్ధతిగా పంచాయితీ ప్రెసిడెంటుకు అధికారములు అన్నీ తీసివేసి, ఉద్యోగస్థులకు యివ్వాలనే ఉద్దేశ్యముతో ఎన్నికలుకూడ రహస్య ఓటింగుపద్ధతి లేకుండా, బహిరంగముగా చేతులుఎత్తే పద్ధతిన ప్రభుత్వము పంచాయితీలు ఏర్పాటు చేయబోతున్నారు. ఎందుకు యీ పద్ధతిని ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్నారని అడిగితే, డబ్బులేదని కారణము చెబుతున్నారు. ప్రజాతంత్ర పాలన నడపాలంటే, ప్రభుత్వానికి డబ్బులేదని చెప్పి డబ్బు ఖర్చు కాకుండాచూస్తే, ఉద్యోగస్థుల మీద మాత్రము ఖర్చుచేయుటానికి ప్రభుత్వానికి డబ్బు ఎక్కడనుంచి వస్తుంది? ప్రజాసంస్థలను నడపటానికి, ప్రజాప్రతినిధులను న్యాయముగా ఎన్నుకోటానికి అవకాశములు కలిగించటానికి, ప్రభుత్వానికి డబ్బులేదని చెప్పటము న్యాయముకాదు. ముఖ్యంగా ఈ పంచాయితీ ఎన్నిలలను గురించి మరొకపర్యాయము ఆలోచించవలసిందిగా మంత్రివర్గానికి పదేపదే చెబుతున్నాను. మిగిలిన ప్రజాసంస్థలకు ప్రతినిధుల ఎన్నికలుజరిపించే విషయములో భేదాభిప్రాయములుఉంటే ఉండవచ్చు. ఈరోజున పంచాయితీలకు రహస్యఓటింగు పెట్టినంతమాత్రాన, కమ్యూనిస్టుల వశము అయిపోతుందని ఎవరు అనుకోవలసిన పనిలేదు. అటువంటిఆశ మాపార్టీకి లేనేలేదు. కాని ప్రజాతంత్ర సూత్రాన్ని అమలు జరపటానికి వారి యిష్టము వచ్చిన ప్రజలను ఎవరియొక్క భయము లేకుండా స్వేచ్ఛగా రహస్యబాలటు పద్ధతిద్వారా ఎన్నికలు జగపటము మంచిదని ప్రభుత్వాన్ని మరొక పర్యాయము యీ విషయము ఆలోచించమని మరీమరీ కోరుతున్నాను. అయితే మేము యిదివరకే యీ విషయములో ఆర్డర్లు ప్యాసుచేశాము, యిక opposition పార్టీవారు మమ్ములను ఏమిచేయగలరు, మాకు మెజారిటీ ఉందిగదా అని ప్రభుత్వము అనుకుంటున్నప్పటికినీ, యీ విషయము పునరాలోచించమని మంత్రివర్గాన్ని కోరుతున్నాను. పంచాయితీ ఎన్నికలు జరిపితే 30 లక్షలో 40 లక్షలో అవుతుందని అంటున్నారు. పోనీ ఆ విధముగా మూడుసంవత్సరాల కొక పర్యాయము యీ ఎన్నికలు జరిపించినప్పటికినీ, సంవత్సరమునకు పదిలక్షలేగదా ఖర్చుఅయ్యేది ప్రభుత్వానికి? ఈ మాత్రము స్వల్పఖర్చు, యిది ప్రభుత్వానికి ఏమంత పెద్దఖర్చులో చేరినదికాదు. అయితే పంచాయతీ ఆఫీసర్ను వేస్తేమాత్రము యీ పదిలక్షలు ఖర్చుకాదా? కాబట్టి యీ స్వల్పఖర్చు ప్రభుత్వము పాటించకుండా, బహిరంగ

ముగా పంచాయితీలకు ఎన్నికలు జరిపించి, గ్రామపంచాయితీరాజ్యము నెలకొల్ప మని మంత్రివర్గము ఈ విషయము పునరాలోచించమని కోరుతున్నాను.

ఉద్యోగస్థుల వైఖరి మారడానికి, మంత్రులు మార్గం చూపించవలసియుంటుంది. పైకి శాసనసభ్యులు ఎక్కడేమి చెప్పుకున్నా వింటారు. మర్యాదగానే ఉంటారు. శాసనసభ్యులైనా కాకపోయినా ఒకరి నొకరు మర్యాద చేసుకోవడం సామాన్య సాంప్రదాయం. శాసనసభ్యులుచెప్పినా, చెప్పకపోయినా ఏదైనా ఒక Petition వచ్చినప్పుడు దాన్ని త్రోసెయ్యకుండా, దాన్నిగురించి శ్రద్ధవహించి పరిశీలన చెయ్యాలనేటటువంటి ధోరణి ఉద్యోగస్థులలో రావాలి. ఎంతపెద్ద ఉద్యోగస్థుడైనా, ప్రతి ఉద్యోగికీ ఇది ప్రజాప్రతినిధుల రాజ్యం, ఇది ఉద్యోగస్థుల రాజ్యంకాదనే భావం లేకపోయినట్లయితే ఎంతడబ్బు ఖర్చుపెట్టినా, ఏమిచేసినా దుర్వినియోగమవుతూనే యుంటుంది. ఈ రోజు ప్రజల సహకారం లేకకాదు. ప్రజలిచ్చే సహకారం దుర్వినియోగం చేస్తూఉంటారు. లంచగొండితనం క్రిందినుంచి పైవరకూ వ్యాపించివుంది. మామూళ్లు అనిపేరుతో జరుగుతూనేఉంది. మామూళ్లు ఇస్తేగాని ఏ పనీ జరగడంలేదు. దీన్ని అరికట్టడానికి ప్రభుత్వం చర్యతీసుకోక పోయినంతకాలం, ఈ ఉద్యోగస్థుల రాజ్యం ఈ అన్యాయాలు ఇల్లా జరుగుతూనే ఉంటాయి. ఈ Community projects లో ఒకకోటి 30 లక్షల రూపాయిలు ఖర్చుపెడుతున్నారు. ఈ Community project ల క్రింద అవుతున్న ఖర్చు వివరాలన్నీ తనిఖీచేసి చూచాను. ఆ ఒకకోటి 30 లక్షల రూపాయిలలోనూ 40 లక్షలు ఉద్యోగస్థులకోసం ఖర్చుపెడుతున్నారు. అప్పుడు గ్రామ సౌభాగ్యం కోసం ఖర్చుపెడుతున్నామని చెబుతున్నారుగాని ఎంతఖర్చు పెడుతున్నారు దాంట్లో చూడండి. 30 లక్షలు రోడ్లకోసం ఖర్చుపెడుతున్నారు. ఈ రెండు పద్దుల క్రిందా దాదాపు సగండబ్బు ఖర్చవుతోంది. ఇంక నీటివసతికీ, విద్యకూ వైద్యానికీ, ఇతర విషయాలకూ ఏమిడబ్బు కేటాయించగలరు ? వీటన్నింటికీ గుండు సున్న చుట్టినట్లు కనబడుతోంది. అందుచేత ఈ Community project, National extension services పెట్టినంత మాత్రాన దేశంఅంతా సౌభాగ్యవంతంగా చేయగలమనే ఆశకూడాపోతోంది. ఇంక వ్యవసాయకూలీలపరిస్థితి ఆలోచించినప్పుడు ఒక సంవత్సరానికో మరో సంవత్సరానికో వారిస్థితి మేలు అవవద్దా ? వారి ఆర్థిక స్థితిలో కొద్దిపాటైనా మార్పులేకపోతే ఈ పంచవర్ష ప్రణాళికలు అమలుజరిపి ప్రయోజనమేమిటి ? ఈ ఐదు సంవత్సరాలూకూడా ఇదేస్థితి ఐనట్లయితే లాభంఏమీ ఉండదనే విషయం మంత్రివర్గాన్ని మరొక పర్యాయం ఆలోచించమని కోరుతున్నాను. భూసమస్య ఏదో కారణంచెప్పి వాయిదా వేస్తున్నారని చాలామంది సభ్యులు చెప్పారు. High Court Judges కు పెద్ద పెద్ద జీతాలిస్తూ, కోటీశ్వ

రులకూ, పెద్ద పెద్ద పెట్టుబడిదార్లకూ లక్షలు, కోట్లు ఆర్జించడానికి అవకాశంఇస్తూ భూముల విషయం వచ్చేటప్పటికి పరిమితి పెట్టాలి, అదికూడా చాలా తక్కువ పెట్టాలనే విషయం నేను వ్యతిరేకిస్తున్నానని, అది మంచిది కాదని గోపాలరెడ్డిగారి అభిప్రాయంగా పత్రికలలో ప్రకటింపబడింది. నిజమే High court judges కి గాని, గవర్నర్లకుగాని, పెద్ద పెద్ద ఉద్యోగస్థులకు కాని నెలకు వేలకొలదీ జీతాలివ్వమని మేము కోరడంలేదు. కోటీశ్వర్లకు, పెద్ద పెద్ద షాహుకార్లకు కోట్లకొలదీ లాభాలు వచ్చేపద్ధతి అల్లాగే ఉంచమని మేము కోరడంలేదు. ఈ రోజు మన ఆదాయాన్నిబట్టి మామూలు బంట్రోతుకు 50 రూపాయిలకన్న ఎక్కువజీతం ఇవ్వలేక పోయినట్లయితే దానికి 20 రెట్లకన్న ఎక్కువ ఎవ్వరికీ ఇవ్వకండి. అంతడబ్బు ఇస్తేగాని పనిచెయ్యంఅంటే, ఆ డబ్బుకోసం పనిచేసేవారితో మీరు ప్రజాతంత్రంగా ప్రభుత్వం నడపలేరు. ప్రజలకు సేవచెయ్యాలనే ఉద్దేశ్యంతో ఉన్నటువంటి వారిని, వారి ఖర్చులకు, వారు సుఖంగా జీవనంచేయుటకు వెయ్యిరూపాయలిచ్చినప్పుడు అది చాలు. దానితో ప్రజాసేవ చెయ్యడానికి పూర్తిగా అవకాశం ఉంటుంది. అటువంటి మనుష్యులకొఱకు మనం వెతకవలసియుంటుంది. అల్లా కాకుండా అంతడబ్బుఇస్తేగాని సాధ్యంకాదు లంచగొండులవుతారంటే, ఈ రోజు హెచ్చుజీతాలిస్తే మాత్రం లంచగొండితనం లేదా గుంటూరులో మీరు విచారిస్తే, High court judges ని గురించి ఎంతమంది ఏమిచెప్పకుంటున్నారో మీకే తెలుస్తుంది, నేను విచారించి ఋజువులు సంపాదించలేదు కాబట్టి ఆ విషయంలో నేనేమీ జిల్లా Judges ని గురించి ఏమనుకుంటున్నారో మీకే తెలుస్తుంది. మంత్రిగారి దృష్టికి ఒకవిషయం తేదలచాను. వారు మంత్రిగా ఉన్నారు. కాబట్టి వారి బంధువులు ఏమిచెప్పినా చేసేఉద్యోగస్థులు జిల్లామేజస్ట్రేటుదగ్గరనుంచి క్రింది వఱకూ ఉన్నారు. మంత్రిగారుచెప్పి చేయిస్తున్నారని నేననడంలేదు. ఈవిధంగా నెల్లూరులో అనేక ఉదహారణలు ఇవ్వగలను. ఈ ఘటనలు ఎప్పుడూ వారి దృష్టికి నేను తీసుకురాలేదు, పెద్ద పెద్ద ఉద్యోగస్థుల జీతాలుతగ్గిస్తే మాకేమీ అభ్యంతరం లేదు. పెద్ద పెద్ద పెట్టుబడిదార్లు, Factory యజమానులూ, Mine owners వీళ్ళందరిమీదా అదనంగా పన్నులువెయ్యండి. అవసరమైతే ఈ Mines, పరిశ్రమలూ తీసుకుని జాతీయం చెయ్యడానికికూడా మాకేమీ అభ్యంతరంలేదు. అవి చెయ్యలేదు కాబట్టి భూముల విషయంలోకూడా ఏమీ చెయ్యంఅంటే అర్థంలేదు. దేశంలో నూటికి 39 మంది గ్రామాలలో జీవిస్తున్నారు. ఆ గ్రామ జనాభాలో నూటికి 40 నుండి 60 వఱకూ భూమిలేని వ్యవసాయకూలీలు. వారికింకో జీవనాధారం లేదు. పరిశ్రమలు స్థాపించి వారికి ఉద్యోగం కల్పించడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఈ లోపునవారు రెండు పూట్లా కడుపునిండా తిండితినుటకు వారికి

Sri P. Sundarayya] [8th March 1956

ఒక ఎకరం మాగాణి, 3, 4 ఎకరాల మెట్టయినా ఇచ్చినట్లయితే ఈ సమస్య మీరు పరిష్కరించగలరు. అందుచేత భూసంస్కరణలన్నిటికీ కీలకం. అవి ముందు చెయ్యాలని మేము పదే పదే చెబుతున్నాం. Planning eommission కూడా అదే చెబుతోంది. మేము చెప్పిన 20 Standard ఎకరాలు minimum మీకు ఇష్టంలేకపోతే. planning commission చెప్పిన 30 Standard ఎకరాల Limit తో బిల్లు మీరు ఎందుకు తీసుకురాకూడదు. దానికి అదనంగా ఉన్న దాన్ని పరిహారంఇచ్చి మీరెందుకు తీసుకోకూడదు? 20 Standard ఎకరాలతోవచ్చే ఆదాయంతో సుఖంగా జీవించేదానికి వీలుంది. పెట్టుబడిదార్ల Fa:tory లన్నీ తీసుకున్నప్పుడే ఈ భూసంస్కరణలుకూడా అప్పుడు చేస్తామని మీరనడం పెళ్ళయితేకాని పిచ్చికుదరదు, పిచ్చికుదిరితేకాని పెళ్ళికాదు అన్నట్లున్నది. ఎక్కడో ఒకచోట మొదలుపెట్టాలి. భూస్వాములు స్వతంగా వ్యవసాయం చేసుకోవడమో లేక దగ్గరుండి వ్యవసాయం చేసుకుంటే కొంత అవకాశం ఇవ్వొచ్చు. Factory యజమానిదగ్గరుండి manage చేసుకోకపోతే దివాలా తీయకతప్పదు. ఈ రోజు Factory లన్నీ ప్రభుత్వం తీసుకుని నడపగలిగితే మాకేమీ అభ్యంతరం లేదు. ప్రభుత్వం ఈ భూసంస్కరణల గురించి ఆలోచించనంతకాలం ప్రజలలో ఏ విధమైనటువంటి ఆశలుకాని, ఉత్సాహంకాని కల్పించడం సాధ్యంకాదు. పెద్ద Bank లకు, Factory యజమానులకు లాభాలు పరిమితం చెయ్యండి. సంవత్సరానికి 25 వేలకన్న మించకుండా వారి లాభాలు ఒకచట్టం చెయ్యండి. Taxation enquiry committee దాదాపు 40 వేలు Fix చేసింది. అది కాకపోతే ఇంకా తగ్గించండి. వ్యవసాయకూలీలకు, Factory కూలీలకు కనీసవేతనాలు ఎక్కడయినా నిర్ణయించినారా? ఆంధ్రలోఉన్న 16 వేల గ్రామాలలో 14 గ్రామాలలో చేశారన్నారు. ఆ గ్రామాలు ఎక్కడున్నాయో ఎవరికీ తెలియదు. Nellore జిల్లాలో ఒక గ్రామంఉందిట. అది ఎక్కడుందో మన మంత్రిగారికే తెలియదనుకుంటాను. పేరుకుపెట్టాంఅంటే పెట్టామంటారుగాని నిర్ణయించింది. అమలులోకి వస్తుందని నాకు నమ్మకంలేదు. ఎందుచేతనంటే ఈ రోజు కూలీలు పావలాకూలి ఇచ్చినాసరే వెళ్లడానికి తయారయ్యేస్థితిలో ఉన్నారు కాబట్టి కనీసవేతనాలు నిర్ణయించినా అమలులోకిరావు. భూసంస్కరణలుచేసి ప్రతి వ్యవసాయకూలీ కుటుంబానికీ ఎకరం మాగాణిలేక 3, 4 ఎకరాల మెట్టఇచ్చినట్లయితే, ఒకపూట తిండైనా ఉంటే ఏ భూస్వామికూలికి పిలిచినా ప్రభుత్వం నిర్ణయించిన కనీసకూలీ ఇస్తేగాని రానని నిలబడేందుకు ఆ స్కారం ఉంటుంది. అందుచేత భూసంస్కరణలు వ్యవసాయకూలీ కనీసవేతనాలు ఒకదానితో ఒకటి ముడిపడియున్నవి. ఈ రెండు చెయ్యమని కోరుతున్నాం ఎంతసేపూ ఆలోచిస్తామంటే పదిఏళ్లనుంచి ఆలోచిస్తూనే

యున్నాం. పంచవర్ష ప్రణాళికలు అంటున్నాం Socialist సమాజంవైపు పోతామంటున్నాం. వెంటనే చర్యతీసుకోమని కోరుతున్నాం.

హరిజనులకు, గిరిజనులకు ఇచ్చిన సౌకర్యములు విషయము చూస్తే గిరిజనులకు 26 లక్షల రూపాయిల ఖర్చు పెడతాము అంటున్నారు. డిమాండ్లువచ్చినప్పుడు వివరములకు పోవచ్చును. అయితే ఈ ఖర్చు గిరిజనులకు కాదు. గిరిజన ప్రాంతముల కోసము ఖర్చు పెటుతున్నారు. ఇది గిరిజనులకు ఏమి లాభము. బైటనుండి వెళ్లి దోచుకునే రోడ్డుకు ట్రాక్టర్లకు మాత్రము ఉపకరిస్తుంది గాని గిరిజనులకు ఇంత చేస్తున్నాము అంటే చాలదు. గత సంవత్సరము శాసనసభలో మాట్లాడుతూ డిమాండులలో లక్షా ఏభైవేలకు రెండు సంవత్సరాలకు ఇవ్వడానికి బదులు ఈ సంవత్సరము ఏభైఐదు వేలకు అమ్మి వేశారని అంటున్నారు. మీ ఉద్యోగస్థులు చేస్తున్న పని ఇది. ఈ పనులు చేయించి ఏమీ లాభములేదు గిరిజనులకు. ఆకు కోసేదానికి 0-8-0 ఇస్తారు. దానిని వారు 121-రూపాయిలకు అమ్ముకుంటారు. ఈ లాభాలను అరికట్టడానికి, గిరిజనులకు ఉపకారము చెయ్యడానికి ఏమైనా పనులు జరుగుచున్నవా ? ఉద్యోగస్థుల మీద ఆధారపడి ఉన్నంతకాలము కో ఆపరేటివ్ సొసైటీలు పెట్టినా కూడా సాధ్యముకాదు. దానిని గురించి ఏమి చర్య తీసుకుంటున్నారో చెప్పవలసి ఉంటుంది. గిరిజనుల విద్యకోసము పదిలక్షల ఖర్చు పెడతాము అన్నారు. శ్యామల సీతరామయ్యగారు చెప్పినట్లు ఏమీ కనబడదు. బడ్జెటు లెఖ్ఖల ప్రకారము వారికి ఉచిత బోర్డింగు సౌకర్యములుచేస్తే హాస్టలుకు డెబ్బైవేలు ఖర్చు అగుతుంది. ఇంక స్కాలరుషిప్పులు ఏమీ లేవు. ఈ పది లక్షలు ఖర్చు పెట్టడమువల్ల నిజమైన ఉపయోగము కనబడదు. ఇప్పుడు హరిజనులకు 53 లక్షలు విద్యా సౌకర్యముల కోసము, Concessions గురించి ఇస్తున్నట్లు ఉన్నది. ఆ విధముగా గిరిజనులకు ఉపయోగపడడము లేదు.

హరిజనులకు ఇండ్లవసతి చూపించేదానికి (3) లక్షల 78 వేలు 1954 లో ఉంటే 1955 లో 2 లక్షల 60 వేలు ఈ సంవత్సరము రెండు లక్షలకు తగ్గించేరు. వచ్చే సంవత్సరము అది కూడా ఉండదేమో. ఇది వెనుకకుపోయే మార్గముగా ఉన్నది. నీటి సౌకర్యముల కోసము 1954 లో (3) లక్షల (90) వేలు ఉంటే గత సంవత్సరము (3) లక్షల (70) వేలు, ఈ సంవత్సరము (3) లక్షలు కేటాయించారు. అంతా తక్కువ తప్పితే ఎక్కువ మాత్రములేదు. విద్యా సౌకర్యముల కోసము హరిజనులకు గత సంవత్సరము 45 లక్షలు ఈ సంవత్సరము 42 లక్షలకు తగ్గించేరు మొత్తము హరిజనులకు 1954 లో 10 లక్షలు ఖర్చు పెట్టేదానికి ఇచ్చేరు. ఆ సంవత్సరం ఖర్చు పెట్టకుండా పొడిగించడము పొరపాటే. ఫండు స్వీకరించి

మూడు సంవత్సరాలు ఖర్చు చేసేరు. ఇప్పుడు పది లక్షలు ఇవ్వడము జరిగింది. 1954 లో హరిజనులకు 67 లక్షలు ఇవ్వాలనుకుంటే ఈ సంవత్సరము 51 లక్షలు మాత్రము ఖర్చు పెట్టేరు. ఇది ఏ విధముగా, గాంధిగారికి ప్రియతమము అయిన, కాంగ్రెసు వాదుల దృష్టితో చూచినా ముందుకుపోతూ ఉన్నదో ఆలోచించ వలయును.

కార్మిక సంఘాలకు పోటీ సంఘాలు పెట్టడము జరుగుతున్నది. ఈ రోజున కమ్యూనిస్టులు ఉన్నారు అంటున్నారు. అది అంత తేలిక అయిన విషయముకాదు. రేపు కాంగ్రెసువారిని త్రోసివెయ్యడానికి పూనుకొనవచ్చును. రైల్వే సంఘాలలో జరుగుతున్న సంగతిని తెలుసును. ప్రభుత్వ విధానమువల్లనే రైల్వే సంఘాలలో చీలిక వచ్చిందని గిరిగారు చెప్పేరు. అక్కడ కమ్యూనిస్టులుకాదు. గిరిగారు, ఖండుభాయి దేశాయి నాయకత్వం క్రింద న్యాయమైన కార్మిక అయిక్య సంఘటన కావలెనని గిరిగారు అంటూ ఉండే కాదని తన చెప్పు చేతులలో ఉండాలని వాస్వడా చెబుతున్నారు. ఈ చీల్చడము అనేది దేశాభివృద్ధికి, దేశ సౌభాగ్యమునకు కూడా దారి తీయదు ఈ విషయము జాగ్రత్తగా ఆలోచించవలెను.

చేతి వృత్తులవారి సంఖ్య చూస్తే, పారిశ్రామిక విధానముచూస్తే ఎంత ఖర్చు పెట్టినామో తెలుస్తుంది. రాజమండ్రి పేపరు మిల్లుకు 16 లక్షలు తప్ప మిగిలిన పరిశ్రమలకు ఏమీ కేటాయించలేదు. ఇక కుటీర పరిశ్రమలు విషయములో ఏమి జరుగుతున్నది. మనకు ఉన్నది తోళ్ల పరిశ్రమ, చెప్పులు కుట్టడము, కొయ్య బొమ్మలు, పూసలు చెయ్యడము. Block Glass Factory అని ఉన్నది. Dictionary చూస్తే దానికి అర్థము గాజుపూసల ఫ్యాక్టరీ మాత్రమే ఇటువంటివి పెట్టుకొని పరిశ్రమల అభివృద్ధి జరుగుతున్నదని అనుకోవడము పొరపాటు. చేతి వృత్తుల అభివృద్ధి సమస్యలేనే లేదు. చేనేత పారిశ్రమకు గత సంవత్సరము 42 లక్షలు ఇస్తే ఈ సంవత్సరము 32 లక్షలకు తగ్గించేరు. అది చేనేత పరిశ్రమకు ఏ విధముగా బాగుపడుతుంది. చేనేతకు ఇచ్చే డబ్బు కూడా Master Weavers కు పోతుంది. మగ్గంమీద రాత్రి పగలు కష్టపడేవారి కుటుంబాలకు ఏమి ఇస్తున్నారు. కనీస వేతనము ఇస్తున్నారు అంటే అదీలేదు. గత సంవత్సరం లెఖ్ఖల ప్రకారము నెలకు 20/, 30/- రూపాయిలుకన్న కట్టడములేదు. ఈ సంవత్సరము ఎంత వస్తుందో లెఖ్ఖలు సేకరించ లేకపోయినాను. చేనేత పారిశ్రామికులు ఏ విధముగానూ అభివృద్ధి చెందలేదు.

విద్య సంగతిచూస్తే 6 కోట్ల 70 లక్షల నుంచి ఈ సంవత్సరము 6 కోట్లు అయినది. అన్ని పద్దులు క్రిందచూస్తే తెలుస్తుంది. కమ్యూనిటీ ప్రాజక్టులు, హరిజ

నులు, గిరిజనులు, Civil Works క్రింద చూపించినది. రెవిన్యూ పెట్టుబడి ఖాతా చూస్తే తెలుస్తుంది. గత సంవత్సరం 670 లక్షలు ఖర్చు పెట్టేరు ఇప్పుడు 6 కోట్లు కన్న ఎక్కువ లేదంటున్నారు. ఎట్లా ముందుకు పోగలము. మీరు ఒక పద్దు చూస్తున్నారు. కమ్యూనిటీ ప్రాజక్టుల క్రింద చూడండి హరిజనులు, గిరిజనుల క్రింద ఖర్చు పెట్టినది చూడండి. మొత్తము 670 లక్షలు బడ్జటులు లెఖ్ఖల గారడీ చూపిస్తేకాదు ఒప్పుకోము. 5, 6 కూడిక తీర్పులు ఉండవచ్చును. Public Finance Estimates Committee వేస్తే అన్ని పద్దులు చూస్తారు. ఈ సంవత్సరము 6 కోట్లకన్న ఎక్కువలేదు. తగ్గించేరని నేను చెపుతున్నాను

సివిలు బిల్డింగ్సు క్రింద తగ్గించేరు. Medical College కి తగ్గించేరు. ఆయా పద్దుల క్రింద తగ్గించినది తరువాత చెప్పగలను.

తిరుపతి విశ్వ విద్యాలయానికి ఏర్పాటుచేసినది 3 లక్షల 50 వేలు. కొత్తగా స్థాపించిన వెంకటేశ్వర యూనివర్సిటీ ఏ విధముగా ముందుకు వస్తుంది. అయితే Supplementary Grants ఇవ్వ వచ్చునని చెప్పవచ్చును. ఇప్పుడే ఎందుకు ఇవ్వకూడదు. తక్కిన లోటు చూపిస్తే కేంద్ర ప్రభుత్వం నుండి డబ్బు ఇంకా తీసుకురావచ్చునా ? థర్డు ఫారమువరకు ఉచిత విద్య విషయము కొంత అదనపు ఖర్చు అగుతుంది. కొబట్టి మేము పెట్టేదిలేదు. మ్యునిసిపాలటీలకు తగ్గిస్తామా ఇంక దేనిలోనా అని ఆలోచిస్తున్నారు.

గవర్నరునుగురించి పెద్ద ఉద్యోగస్థులగురించి పన్నులు భరించగలవారినిగురించి ఏమీ చెప్పలేదు. పన్నులువేసి తీసుకుందామనే ధోరణిలో ఉన్నది. మా కాంగ్రెసు శాసనసభ్యులే చెబుతున్నారు. మీకు ఎంతసేపు పొలము రైతులు కనబడతారు. ఇతరులు ఎవరూ కనబడరు. బస్సు రూట్లు ఇప్పుడు ఎంతకు ఇస్తున్నారో తెలియదు. తరువాత 40,50 వేలకు అమ్ముకుంటున్నారు. వేలం ఎందుకు వెయ్యకూడదు. అని కొందరు అన్నారు. అదికూడా ఆలోచించవచ్చును.

అదే విధముగా మన ఆంధ్రరాష్ట్రములో పెద్ద పరిశ్రమలకు పనికివచ్చే, గనులు — మైకా, మాంగనీసు, ఇనుము — ఉన్నవి వీటిని వేలంవేసి తీసుకో వచ్చునేమో. రాయల్టీ మేము తీసుకుంటున్నాము అన్నారు. ఈ సందర్భములో ఏమి చర్య తీసుకొన్నారు. మైకా మాంగనీసుకు 60, 70 లక్షలు కనీసము ఒక కోటి రూపాయిలు సంపాదించే అవకాశము ఉన్నది. రైతులమీద Graded System of Taxation తీసుకువచ్చామంటున్నారు. కనీసము ఆ

Sri P. Sundarayya] [8th March 1956

సూత్రము అంగీకరించినందుకు సంతోషము. కాని ఏమి చేసేరు. 500 లు మించిన వారిమీద 0-8-0 వేసినాము అన్నారు. మినహాయింపు ఒక రూపాయికి తప్ప ఏమీ లేదు. పది రూపాయిలైనా మినహాయించడము లేదు అభివృద్ధి పన్ను వేస్తున్నామంటున్నారు. వ్యవసాయి ఆదాయం మీద పన్ను వేశారా ? దానివల్ల వచ్చే ఆదాయము 5,6 లక్షలే అంటున్నారు. 5 కోట్ల 50 లక్షలు వచ్చును భార్యాపిల్లల పేరట వ్రాసుకున్నది కాక ఖచ్చితంగా ఎవరికి ఎంత భూమి ఉన్నదో చూసి Steep Graded Land Tax వేసినా మాకు అభ్యంతరములేదు. Binami transactions లేకపోతే graded tax వల్ల ప్రయోజనం ఉండదు.

కేంద్రప్రభుత్వాన్ని అడిగి Estate duty లోనుంచి, Income tax లో నుంచి హెచ్చుపాటూ తీసుకోండి Agriculture Income tax కూడా విధించేటట్లు చేయండి. అప్పుడు మనయొక్క ఆదాయంకూడా పెరుగుతుంది. అరీతిగా మనం యెక్కువ సంపాదించేదానికి వీలుంటుంది. ఆ పద్ధతిని గురించి యేమైనా మీరు ఆలోచిస్తున్నారా ? హెచ్చు ఆదాయంకోసం మీ రిప్పుడు చేసిందేమిటి ? హైయర్ గ్రేడు టీచరులు ఎలిమెంటరీ గ్రేడు టీచరులు లేకుండా జేస్తామన్నారు. ఇప్పుడున్న టీచర్లు School final pass కావడానికి English పెద్ద అడ్డంగా ఉంది. అది తీసివేసి, ఇతర Subjects లో వారు pass అయితే వాళ్లందరికీ యెక్కువ జీతాలు యిచ్చేదానికి అవకాశం ఉంటుందని చెప్పి ఆ సౌకర్యాలను కలుగ చెయ్యమని మీకు గత పర్యాయం చెప్పాను. దాన్ని గురించి ఆలోచించారా ? మీ భయమంతా ఉపాధ్యాయులు కొస్తా అభివృద్ధిచెందితే డబ్బు ఎక్కడ అధికంగా యివ్వాల్సివస్తుందో అని. వారు ఉన్నదగ్గరేఉంటే పోతుందనే మీ అభిప్రాయం వారు ఉన్నదగ్గరే ఉంటారు ; మన ప్రజలూ ఉన్నదగ్గరే ఉంటారు. ప్రపంచం అంతా ముందుకుపోతుంటే మనం ఉన్నదగ్గరనే ఉండాలని ప్రయత్నించడం వెనక్కుపోవడంతప్ప ముందుకుపోయే మార్గంకాదు. హైయర్ గ్రేడ్ ట్రెయినింగులో శిక్షణ పొందుతున్న విద్యార్థులకిచ్చే Stipends విషయంలో ఈ పర్యాయం గత సంవత్సరం యిచ్చేదానిలో సగం కోతపెట్టారు. Aided schools సంగతి ఇదివరకే చెప్పాను. ఈ టీచర్సుకు రూ 27-1-30 ఇస్తున్నారు. అయితే స్థానికసంస్థలు రు. 30-2-45 ఇస్తున్నాయి. ఈ పాఠశాలలను గవర్నమెంటు నడిపితే జీతం ఇంకా పెంచవచ్చును. ఇప్పుడు గవర్నమెంటు ఆ పాఠశాలలను నడపదలచుకోలేదు స్థానికసంస్థలే నడపాలని మేము ఆర్డర్సు ప్యాసుచేసామని మంత్రిగారు చాల హాయిగా, చల్లగా కబురు అందచేసారు. అది మీకు ఆనందంగా ఉన్నప్పటికీ జీతాలుచాలక బాధలు పడేవాళ్లకిమాత్రం అది దారుణంగానే ఉంటుంది. బొంబాయిలో జీతం రు. 40-1-50 తరువాత Efficiency bar

పెట్టి అవతల సంవత్సరం 1½ రూపాయచొప్పున 65 రూపాయలూ, Secondary grade pass అయినట్లయితే ఏడాదికి రెండున్నర రూపాయలచొప్పున 90 రూపాయలవరకును ఉన్నది. పంజాబులో రు. 40,-2-60,-3,-90-4-110, వరకు జీతం ఉన్నది. రు. 40 నుంచీ ఆరంభించి రు 110 దాకా వెళ్లుటకు పంజాబులో అవకాశంఉంది. Government of India వారిచ్చే జీతం రు. 55 తో ప్రారంభించి రు. 85/- వరకుఉంది. తరువాత Efficiency bar దాటితే రు. 130 దాకా వెళ్ళేదానికి అవకాశంఉంది కాని ఆ స్కేల్సు ఇక్కడ ప్రవేశపెట్టలేదు. కనీసం ప్రభుత్వం ప్రకటించిన Scales ప్రకారం School teachers యొక్క జీతాలను పెంచేదానికికూడా ప్రభుత్వం తయారుకావడంలేదు. దానినిబట్టి విద్యాభివృద్ధి ఎంత జరుగుతుందో ఆలోచించండి. పంజాబుకన్న ఎక్కువ ఉందనడం పొరబాటు. కాలేజ విద్యార్థులసంఖ్య గత సంవత్సరం 26 వేలుఉంటే ఈ సంవత్సరం 31 వేలకు వచ్చింది. కాలేజీలలో విద్యార్థులసంఖ్య నూటికి 12 చొప్పున పెరిగినట్టు కనిపిస్తుంది. అది సంతోషించదగ్గ విషయం. దాదాపు 15 వేలమంది Intermediate I st year లో చేరితే B. A. pass అయ్యేటప్పటికి 2,5 0 మందికి దిగుతున్నారు. డబ్బుఉన్నవాళ్లకే కాలేజి చదువు సౌకర్యంఉంటుంది. అంతవరకైనా సంతోషించవచ్చు. ఇది Bengal తో పోల్చిచూచినా Bombay తో పోల్చిచూచినా చాలా తక్కువే. తర్వాత Secondary విద్యసంగతి చూచుకొందాం. Secondary విద్యను తీసుకొన్నట్లయితే ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్నదన్న రకంగా జరుగుతూఉంది. గత సంవత్సరంలో 2,92,000 విద్యార్థులుఉంటే I st Form నుంచి School final దాకా Elementary-higher elementary forms తో చూచుకొన్నట్లయితే ఈ సంవత్సరం 2,95,000 ఉన్నారు. 1953 లో 2,85000, మరి 1954 లో 2,92,000 మంది ఉన్నారు, అంటే 7 వేలమంది పెరిగారు. 3 లక్షలలో 7 వేలు పెరిగారు అంటే ఇది ఎంతచక్కని అభివృద్ధో మీరే ఆలోచించాలని కోరుతున్నాను. తర్వాత ఎలిమెంటరీ స్కూల్సుకు వచ్చినప్పుడు 1953 సంవత్సరానికన్నా 1954 సంవత్సరంలో 1,00000 మంది పెరిగారు. 1955 వ సంవత్సరంలో ఆ సంఖ్య యింకొక లక్ష పెరిగిందనుకొందాం. రాబోయే సంవత్సరంకూడా మరొక లక్షమంది ఎక్కువ కావచ్చు. అయితే ఆ వయస్సులోఉండేవాళ్లు 100 కి 60 మంది చదువుతున్నారని సంతోషించడంగాదు, మిగిలిన 40 మంది ఏమవుతున్నారని నా ప్రశ్న. Education department వారి రిపోర్టులో ఏమి వ్రాసిఉన్నదో గమనించండి. 5-వ తరగతికి రాకపోతే బాలురు చదువుకొన్నదంతయు మరచిపోతారు. మళ్ళీ అక్షరాభ్యాసానికి రావలసివస్తుంది, 5 వ తరగతి చదివితేనే వాళ్ళను ప్రాథమిక విద్య

Sri P. Sundarayya] [8th March 1956

చదివినవాళ్ల క్రింద పరిగణించాల్సి వస్తుందని దానిలో వ్రాసారు, మొదటి తరగతిలో 3,60,000 మందిచేరితే 5 వ తరగతికి వచ్చేసరికి 1,27,000 మంది అవుతున్నారు. అంటే రెండువంతులు చదువు మానుకొంటున్నారన్నమాట. అంటే అక్షరాభ్యాసం చేయించి అక్షరజ్ఞానం కల్గించేదానికి 5 వ తరగతి అవసరంఅని అనుకుంటే 1,27,000 మందికి మాత్రమే అక్షరజ్ఞానం కలుగచేస్తున్నారన్నమాట. ఈ సంగతి మరచిపోగూడదు. అయితే I Form కు వచ్చేసరికి 63,000 అవుతున్నారు. 8 th Standard III Form అయ్యేటప్పటికి 55,000 మంది అవుతున్నారు. IV th Form కు వచ్చేటప్పటికి వళ్ళీ 40,000 అవుతున్నారు. School final కు వచ్చేటప్పటికి 34,000 అవుతున్నారు. బాలికల సంగతికి వచ్చినప్పుడుకూడా ఒకటవ తరగతికీ అయిదవతరగతికీగల తేడా ఎంతో చూడమంటున్నాను. ప్రాథమిక పాఠశాలలో చేరినటువంటి బాలురలో రెండువంతులు చదువుమానేస్తున్నారంటే ప్రభుత్వం డబ్బు ఖర్చుపెట్టికూడా నిరుపయోగం అవుతూఉన్నదన్నమాట. వీళ్లందరినీ 5 వ తరగతికి తెచ్చేదానికి ప్రయత్నం చేయనంతకాలం ఈ లెక్కలగారిడీలో మాత్రమే ప్రజలకు మనము అక్షరజ్ఞానం కల్పిస్తున్నాం. రాజ్యాంగ చట్టప్రకారం 1965 నాటికి అందరిని అక్షరాస్యులను చేయాలి. మన రాష్ట్రంలో విద్యాభివృద్ధి ఈ అంకెలమీద నడుస్తూఉంటే 1965 నాటికి అందరిని విద్యావంతులను చేయడం సాధ్యంకాదని మీరు గుర్తుంచుకోవలెనంటున్నాను. బాలికలసంగతి మాచినప్పుడు మరీ దారుణంగా ఉంటుంది. 2 లక్షల 60 వేలమంది ప్రాథమిక విద్యప్రారంభిస్తే 56 వేలమందీ మాత్రమే 5 వ తనగతిలో ఉంటున్నారు. అంటే అయిదోవంతు మాత్రం ఉంటున్నారన్నమాట. I st Form లేక 5 వ తరగతిలో 17½ వేలమంది మాత్రం చేరుతున్నారు. IV Form కు వచ్చేటప్పటికి 6 వేలమంది మాత్రం మిగులుతున్నారు. ఈ 5 వేలలో VI Form కు వచ్చేసరికి 2,700 కాలేజీలలో చేరేటప్పటికి రెండువేలుమాత్రం వస్తున్నారు. అంటే డబ్బుఉన్నవారే చదువుకోగలుగుతున్నారుగాని పేదవారు చదువుకోలేకుండా పోతున్నారు. ప్రభుత్వం ఈ రోజున కొన్ని ప్రాథమిక పాఠశాలలు తెరవబోతున్నాంఅని మరొక లక్షమంది బాలబాలికలకు అక్షరజ్ఞానం కల్గించేందుకు వీటిని ఏర్పాటుచేస్తున్నామని చెప్పుతున్నాం. కానీ ప్రతిసంవత్సరం 5 వ సంవత్సరంనుండి ఆరవ సంవత్సరంవచ్చే బాలబాలికలు 2,57,000 మందిదాకా ఉన్నారు. ఆంధ్రదేశంలో కొత్తగా చదువుకు నేదానికి ప్రతి సంవత్సరము 2,50,000 మంది వస్తూఉంటే మనం వాళ్లలో లక్షమందికి అవకాశం కలుగజేస్తున్నామన్నమాట. మిగిలిన లక్షాయేబది వేలమంది చదువులేకుండా పోతున్నారన్నమాట. ఈ పద్ధతి ప్రకారం నిరక్షరాస్యతను తొలగించాలనుకుంటే మనం విద్యాప్రధానంలో ముందుకు పోతున్నామో ? వెనక్కుపోతున్నామో ,

మంత్రివర్గాన్ని ఆలోచించమని నేను కోరుతున్నాను. వీటన్నిటికి డబ్బులేదనిచెప్పి తప్పించుకో చూడడం సరికాదు. ఈ పరిస్థితులను దాటేదానికి ఏమి ఆలోచించారు. ఇది అసలు మీ దృష్టిలోఉందా అన్న సంగతినికూడా నేను అడుగవలసి వస్తాంది.

వైద్యశాఖ విషయం కొంత మనవిచేస్తాను. గత సంవత్సరం 3 కోట్లా 40 లక్షలు ఖర్చుపెడితే ఈ సంవత్సరం 3 కోట్ల 30 లక్షల రూపాయలు కేటాయించారు మునిసిపాలిటీలలో నీటివసతి సౌకర్యాలు కల్గించేదానికి గత సంవత్సరం 80 లక్షలిస్తే ఈ సంవత్సరం 70 లక్షలు యిస్తున్నారు. మొత్తానికి 20 లక్షలు కోత ఉన్నది. ఇలా తగ్గించవలసిన అవుసరం ఎందుకుగాను వచ్చింది? తర్వాత ఎన్ని Hospitals పెరిగాయి? ఎంతమంది డాక్టర్లు కొత్తగా వచ్చారు? గ్రామ సీమల్లో వైద్యసౌకర్యాలు ఎంతవరకు పెరిగాయి, పల్లెసీమల్లో యేమైనా ఏర్పాటులు జరిగినాయా? అనే విషయాలు ఆలోచించాలి. పట్టణాల్లో 14 గ్రామాలలో 24 Hospitals ను కొత్తగా ఏర్పాటుచేయమంటున్నారు. Hospitals లో 11,100 పడకలు పెంచామంటున్నారు.

కర్నూలంతలో భోర్‌కమిటీ రిపోర్టు ఒకే ఒకటి ఉన్నది. దాని ప్రకారం చూస్తే ఇప్పుడు 50 వేల జనాభాకు ఒక డాక్టరున్నాడు; 2 లక్షల మందికి ఒక మంత్రసాని ఉన్నది; 7000 మందికి ఒక పడక ఉన్నది. భోర్‌కమిటీవారు ఏమన్నారంటే 2000 వేల మందికి ఒక డాక్టరుండాలి; 5000 మందికి ఒక మంత్రసాని ఉండాలి.

THE HON. DR. B. GOPALA REDDI :—ఆ మాటలు అనారోగ్య పరిస్థితులలో చెప్పారు.

Sri P. SUNDARAYYA:—ఇప్పుడు ఆరోగ్య పరిస్థితి వచ్చిందికాదూ! సంతోషం. వ్యవసాయాభివృద్ధి చూస్తే గత సంవత్సరం రెండు కోట్లు ఖర్చు చేస్తే ఈ సంవత్సరం ఒక కోటి 90 లక్షలుమాత్రమే ఖర్చుచేస్తున్నారు. 10 లక్షలు తగ్గింది. గత సంవత్సరం ఏమి చేసామో ఈ సంవత్సరం కూడా అదే చేయడం బడ్జెటు ఆశయమా? గత సంవత్సరం ఎంత ఖర్చు చేసామో, ఈ సంవత్సరం అంతే ఖర్చు చేస్తే socialist సమాజానికి ఏ రీతిగా పోతున్నామో ఆలోచించాలి. మత్స్య పరిశ్రమకు 5లక్షలు కేటాయించినారు. Agricultural and Fisheries Department లో 5 లక్షలు మత్స్యపరిశ్రమకు కేటాయించారు. నాకు అంతే కనబడింది. దీనితో సోషలిజం వస్తుందని చెబితే బాగా ఉంటుందా ఆలోచించాలని చెబుతున్నాను.

*THE HON. DR. B. GOPALA REDDI :—50 లక్షలు ఖర్చు పెడితే సోషలిజం వస్తుందా?

SRI P. SUNDARAYYA :—ఉద్యోగస్థులు తినేదానికి ఎంత ఖర్చు చేసినా ఏమి లాభంలేదు పరిపాలనా యంత్రాంగం మారాలని మొదటే చెప్పాను. ఎంత ఖర్చుపెట్టినా లాభంలేదు కాబట్టి ఇదికూడా అనవసరం అనుకుంటే ఈ గొడవ కూడా ఉండదు. వ్యవసాయ అభివృద్ధిలో పశుసంపద ముఖ్యం అని చెప్పారు. గవర్నమెంటు ప్రకటించిన రిపోర్టునుబట్టి చూస్తే రిండర్ పెస్టు 2400 పశువులకు వస్తే 1200 చచ్చాయి; సెప్టిసేమియా అనే రోగం 2335 పశువులకు వస్తే 2100 చచ్చాయి; అంటే 95% చచ్చాయి అన్నమాట. బ్లాక్ క్వార్టర్ 3632 పశువులకు వస్తే 3370 పశువులు చచ్చాయి. అంటే 93% చచ్చాయి.

THE HON. DR. B. GOPALA REDDI :—చచ్చినవే వారి రిపోర్టులోకి వస్తాయి.

Sri P. SUNDARAYYA:—అది నిజమే అనుకోండి. అయినా పశువైద్యం అని చెబుతున్నపుడు ఒక జబ్బు వస్తే 100 కి 90 దాకా చస్తుంటే ఏమి పరిశోధన చేస్తున్నట్లో ఏమి మందులు ఇస్తున్నట్లో ఆలోచించాలి. ఇది నేను చెప్పడం కాదు. మీ డిపార్టుమెంటువారే ఆర్డర్లు pass చేశారు—ప్రమాదకరంగా ఉన్నది, తగిన చర్య తీసుకోవాలని. ఏమి చర్య తీసికున్నారు? లక్షల పశువులలో 10వేలు చస్తే నష్టం లేదు అంటే పశువులున్న మనిషి మాత్రం దివాళాతీస్తాడు. ఈ విషయం గుర్తుంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. Irrigation విషయం తీసుకుందాము. వివరాలలోనికి పోవడంలేదు. ఒకదానికి మాత్రం అభినందిస్తున్నాను. మరోకదానికి విచారపడుతున్నాను. గత సంవత్సరం budget estimates లో చెప్పినదానికన్న దాదాపు 2 కోట్ల రూపాయిలు అదనంగా ఖర్చుచేసినందుకు irrigation డిపార్టుమెంటును అభినందించవలసి యున్నది, 7 కోట్ల 45 లక్షల రూపాయిల వరకు capital expenditure లో ఖర్చుచేశారు. నాగార్జునసాగర్ కొరకు 60 లక్షలు ఖర్చుచేశారు. మంత్రిగారు ఒక పర్యాయం చెప్పారు. పని మొదలుపెడుతుంటె డబ్బు అయేవరకు కేంద్రప్రభుత్వం ఇస్తూనే ఉన్నది; అందుచేత ఖర్చుచేసాము అని చెప్పారు. ఆ సంవత్సరం అదే రీతిగా ఖర్చు చేసి ఉంటారనుకుంటాను. ఈ సంవత్సరం వచ్చేసరికి కేంద్ర ప్రభుత్వం ఏమి చెప్పిందో, మంత్రివర్గం ఏమి చెప్పారో, నాగార్జునసాగర్‌తో సహా 7 కోట్ల 10 లక్షలు రూపాయిలు మాత్రమే—పెట్టుబడి ఖాతా మాత్రం చెబుతున్నాను—ఖర్చు చేస్తున్నారు. గత సంవత్సరం 8 కోట్ల

రూపాయిలు ఖర్చు చేస్తే ఈ సంవత్సరం 7 కోట్ల 10 లక్షల రూపాయిలు మాత్రం ఖర్చు చేస్తున్నారంటే అర్థం ఏమిటి? కోటి రూపాయిలు తగ్గించారన్న మాట. కారణం ఏమంటే డబ్బు లేదు కాబట్టి తగ్గించడానికి పూనుకుంటున్నారు. ఇదే రకంగా పూనుకుంటే వచ్చే సంవత్సరం మరింత తగ్గుతుంది. పంచవర్ష ప్రణాళికలో 34 కోట్లు irrigation works కోసం ఉంటే సంవత్సరానికి 7 కోట్ల కన్న అధికంగా ఖర్చు పెట్టడానికి లేదు. ఈ సంవత్సరం ఖర్చు చేసినదానికన్న తగ్గుతుంది. నాగార్జునసాగర్ కు 85 లక్షలు తక్కువ. దీనికి ఇంకా ఎక్కువ ఖర్చుచేస్తే మిగిలిన ప్రాజెక్టులు మూలపడతాయి. 6 కోట్లు 80 లక్షలుకన్నా ఎక్కువ ఖర్చు చేయడానికి వీలులేదని చెప్పారు. దీని అర్థం ఏమిటంటే irrigation projects సంవత్సరం గడచిన కొద్ది ఎక్కువ ముందుకు పోకుండా పోయిన కొద్దీ నిదానంలో పడతాయని ప్రాజెక్టు లెక్కలు తెలియచేస్తున్నాయి దానిని బట్టి వ్యవసాయ అభివృద్ధి ఏ రకంగా ఉన్నదో ఆలోచించాలని కోరుచున్నాను. ఈ విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటు తీసుకుంటే 6 కోట్ల 65 లక్షల రూపాయిలు ఖర్చుచేయాలని గత సంవత్సరం మొదలుపెడితే ఈ సంవత్సరానికి 5 కోట్ల 75 లక్షలకన్న లేదు ఖర్చుచేయడానికి అన్నారు. ఇందులో కూడా దాదాపు కోటి రూపాయిలు తగ్గిందన్న మాట, వెంటనే విద్య, ఇండ్లు లేక పోయినా పోనీ ఇరిగేషన్ సౌకర్యాలు, విద్యుచ్ఛక్తి సౌకర్యాలు పొందుతాము అనుకుంటే దానికికూడా వెనుకకుపోయే పద్ధతిలో ఉన్నది. నందికొండ క్రింద 5 సంవత్సరాలు లోపుగా నీళ్లు ఇస్తాము అన్నారు. ఇపుడు 360 అడుగులు కన్న ఎక్కువ కట్టము అంటున్నారు. ఈ పంచవర్ష ప్రణాళికల క్రింద ప్రాజెక్టులు కట్టడానికి ఎన్ని సంవత్సరములు పడుతుందో ఊహించలేము. పరిశ్రమల క్రింద ఖర్చు చేసేది తీసుకుని చూస్తే paper mill కు తప్ప మిగిలినదంతా కుటీర పరిశ్రమల ఖర్చే. 42 లక్షల రూపాయిలు చూపించినా 16 లక్షలు మాత్రమే నిజమైన పరిశ్రమలకు చూపిన ఖర్చు, మిగిలినది Government Press కు చూపించబడినది. ప్రభుత్వ యంత్రాంగంగా చూపించవలసినది పరిశ్రమగా చూపించినారు. డబ్బు ఖర్చుపెట్టడం కూడా శ్రమే అంతా ఈ విధమైన శ్రమదానం చేస్తే ప్రజలకు ఏమీ లాభంలేదు. చేనేత మగ్గాలు 8 లక్షలున్నాయి. 10 వేల బేళ్ల నూలు కావాలి. ఆంధ్రరాష్ట్రంలో ఉన్న 7 మిల్లులలో 2 వేల బేళ్లుమాత్రమే తయారవుతున్నాయి. 28 మిల్లులు ఇంకా ఉంటేనే కాని మనకు కావలసిన నూలు తయారుకాదు. ఇన్ని మిల్లులు పెట్టడానికి ప్రభుత్వం పూనుకుంటుందా? ఎవరైనా పెట్టడానికి సిద్ధపడితే ప్రభుత్వం మాట సహాయం చేస్తుంది అని అంటున్నారు. స్వంతంగా డబ్బు ఉన్నవాళ్ల మీద ఆధారపడితే ఆంధ్రదేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందదు అనే సంగతి గుర్తుంచుకోవాలి. 29 ప్రధాన పరిశ్రమల్లో administrative report ను బట్టి చూస్తే ఆంధ్రలో 11 కోట్ల

Sri P. Sundarayya] [8th March 1956

రూపాయిల పెట్టుబడి మాత్రం పెట్టారు. మొత్తం raw material వస్తువులు 34 కోట్ల రూపాయిలు వరకు చేస్తున్నారని చెప్పారు దీనితోనే పరిశ్రమలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని సంతోషపడితే చాలదు. బొంబాయి తీసుకుని చూస్తే textile mills లోనే 125 కోట్ల రూపాయిలు, మద్రాసు తీసుకుని చూస్తే textiles లో 26 కోట్ల రూపాయిలు పెట్టుబడి కనిపిస్తుంది. మనం పారిశ్రామికంగా ఎంత వెనుకబడి ఉన్నామో దీనినిబట్టి తెలుస్తుంది. ఇంకా బాగా తెలియాలి అంటే Census of Manufacturers తీసి చూస్తే తెలుస్తుంది. ఏ రాష్ట్రంలో ఎంతెంత పెట్టుబడి ఉన్నది. కర్నూలుఅంతా వెదికినా అది కనిపించలేదు. కాబట్టి కార్మికుల లెక్కలను పట్టి చెబుతాను. ఆంధ్రరాష్ట్రంలో 1954 మొదటి అర్ధ భాగంలో లక్షా 18 వేలు ఉంటే, రెండవ అర్ధ భాగానికి తగ్గారు. లక్షా పది వేలుకు తగ్గారు. బొంబాయిలో 8 లక్షల మంది పని చేస్తున్నారు. బెంగాలులో 6 లక్షల మంది పని చేస్తున్నారు. ఎంత పని చేస్తున్నారని ఆలోచిస్తే. ఆంధ్ర రాష్ట్రంలో కార్మికులు 38 కోట్లు రూపాయిలు ఆర్జిస్తే బొంబాయిలో 811 కోట్లు రూపాయిలు, కలకత్తాలో 505 కోట్లు రూపాయిలు ఆర్జిస్తున్నారు. దీనిని బట్టి మన పారిశ్రామికాభివృద్ధి ఎంత ఘాటిగా తెలుస్తుంది. ఇంకొక రకం చూస్తాము. మన పరిశ్రమల్లో ఎక్కువ భాగం rice mills, నూనెమిల్లులు, స్పిన్నింగు మిల్లులు ఇటువంటి చిన్న రకాలవి. మన కార్మిక జనాభాలో సగం మంది వీటిలో పనిచేస్తున్నారు. రసాయినికంగా గనుల్లో, యంత్రాల్లో పనిచేసేవారు ఆంధ్రరాష్ట్రంలో 10 వేలుకన్న ఎక్కువలేరు. చిన్నచిన్న మిల్లులలో పని చేసేవారినే తీసుకుంటే ఇతర రాష్ట్రాలతో మనము పోటీ చేయవచ్చును. కాని transport కాని, machinery కాని, basic metals కాని, chemicals కాని తీసుకుంటే మన రాష్ట్రంలో 9 వేల మంది, బీహారులో 70 వేలు, బొంబాయిలో లక్షా 35 వేలు, బెంగాలులో 75 వేల మంది పనిచేస్తున్నారు.

Textile తీసుకుంటే 4 లక్షల 50 వేలమంది కార్మికులు బొంబాయిలో పనిచేస్తున్నారు. బెంగాలులో 3 లక్షలమంది పనిచేస్తున్నారు. దీనినిబట్టి మన రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి ఎంత అభివృద్ధి చెందుతున్నదో, దీనిమీద మనం ఎంత తక్కువ మొత్తమును ఖర్చుపెట్టుతున్నాము తేలుతుంది. ఇవన్నీ వెనుకబడి ఉన్నాయంటే అది మనతప్పుమాత్రమే కాదు. ఇంతవరకు అధికారంలోఉన్న జనకు స్వరూప భవిష్యత్తుకు ఏమైనా మార్గము ఉన్నదాఅని చూచినట్లయితే పంచ వర్ష ప్రణాళిక వస్తుందని ప్రజలు ఆశలు పెట్టుకొని చూస్తున్నారో, ఆంధ్రరాష్ట్రము యొక్క గతి ఏమవుతుందో, విశాలాంధ్రవస్తే మనమీద ఇంకా బరువుపనులు పడుతాయి. అందువల్ల ఆ విషయమును గురించి ప్రభుత్వం వెంటనే సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. అప్పుడు మనం 50 కోట్లతో అ ప్రణాళిక ఉండాలని

ప్రారంభించాము. తరువాత అది 250 కోట్లు అయింది. దీనిమీద మనంఅందరం రెండురోజులు చర్చించాము. ఇప్పుడు అది 116 కోట్లు అయింది. ఈ లెక్క ప్రకారము పారిశ్రామికాభివృద్ధి, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తికి 11 కోట్లకన్నా ఎక్కువ ఖర్చు పెట్టేదానికి వీలులేదు. ఈ పంచవర్ష ప్రణాళికలో మామూలు రివెన్యూ ఖాతా క్రింద 11 కోట్లకన్నా ఎక్కువఖర్చు పెట్టేదానికి వీలులేదు. గతసంవత్సరము ఇరిగేషన్‌మీద, విద్యుచ్ఛక్తిమీద 14 కోట్ల 60 లక్షలు ఖర్చుపెట్టాము. ఈ సంవత్సరము 22 కోట్ల 70 లక్షలు ఖర్చుపెడుతున్న కేంద్రప్రభుత్వం ద్వితీయ ప్రణాళికలో మనక్రింద నిర్ణయించిన వాటాకంటే ఇంకా 1 కోటి 70 లక్షలు అదనంగా ఖర్చు పెట్టాము. ఆ పంచవర్ష ప్రణాళిక వచ్చేప్పటికి సంవత్సరానికి 1 కోటి 70 లక్షలు తక్కువఖర్చును పెట్టాల్సిన స్థితి ఏర్పడుతున్నదన్నమాట. ఈవిషయములన్నీ మంత్రిగారు వచ్చి తీవ్రముగా ఆలోచించాలని కోరుతున్నాను.

విద్యకోసం అదనంగా 1 కోటి 50 లక్షలు ఖర్చుపెడుతున్నాము. దీనితో ఎంతమందికి విద్య బోధించగలము. ఎన్ని కాలేజీలు పెట్టుకొనగలము. ఈప్రకారంగా విద్యలో మనం ఎంత ముందుకు పోతున్నామో తెలుస్తున్నది. ఆదేరకంగా ప్రతి డిపార్టుమెంటులోను రాబోయే 5 సంవత్సరములలో ఏమాత్రమూకూడా ముందుకుపోము. గత సంవత్సరము ఈ సంవత్సరం ఖర్చుపెట్టినదానికన్నా ఇంకా వెనక్కుపోయే పరిస్థితి ఏర్పడుతున్నది. అందువల్ల దీనిని ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలి.

కేంద్రప్రభుత్వము ఇంత తక్కువ మొత్తమును మనకు ఎందుకు ఇవ్వవలసి వచ్చినదని నిలవదీసి అడగాల్సిన బాధ్యత మనకు ఉన్నది. జనాభా ప్రకారము యిచ్చాము అంటున్నారు. అది సరియైనది కాదు. ఈరోజు బెంగాలులోను, బీహారులోను పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన ఇతర రాష్ట్రములలోను ఒక్కదమ్మిడి కూడా ఖర్చుపెట్టకపోయినా అక్కడవున్న కోటీశ్వరులు (వారిమీద ప్రభుత్వం చాలా తక్కువగా పన్నులు వేస్తున్నది కాబట్టి) కోట్లకొలది రూపాయలు పెట్టుబడిపెట్టి పరిశ్రమలను అభివృద్ధిచేసుకోడానికి అవకాశములు ఉన్నవి. మన రాష్ట్రములో ఆ అవకాశము లేనప్పుడు వెనుకబడిన రాష్ట్రములు అనేకము ఉన్నప్పుడు, నిజమైన సోషలిస్టు సమాజానికి దారితీసేప్పుడు పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన ప్రాంతాలలో తక్కువడబ్బు ఖర్చుపెట్టి వెనుకబడిన ప్రాంతాలలో ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టాలి. రెండుప్రాంతములను సమాన స్థాయిలోకి తీసుకు రావలయునంటే ఆ ప్రకారంగా తప్పక చేయాలి. కాని కేంద్రప్రభుత్వము ఏమి చెబుతున్నదంటే మూలు రివెన్యూలోటు ఉన్నది. ఆ లోటును పూర్తిచేసుకోకుండానే ఖర్చు పెట్టు

Sri P. Sundarayya] [8th March 1956

బడిపెట్టడం లాభంలేదు. రివెన్యూ ఖాతాలో లోటు పూర్తిచేసుకోవాలంటే మరల మాదగ్గరికి వస్తారు. కాబట్టి మీకు అప్పుయిచ్చేందుకు వీలులేదు అంటున్నారు. ఇది అన్యాయమైనటువంటిది. అతి దారుణమైనటువంటిది. ఇది నిందకు, అప హాస్యానికి దారితీసేవరకు తప్ప మరేదీకాదు. ఎక్సైజు పన్నులలోను, ఎగుమతి పన్నులలోను మనకు వాటాలేదు. ఆడచ్చు అంతాకూడా కేంద్రప్రభుత్వమువారే తీసుకుపోతున్నారు. తీసుకొనిపోతే పోవచ్చును కాని దానితో వెనుకబడివున్న ప్రాంతములు అభివృద్ధిచేస్తే మాకేమీ అభ్యంతరములేదు. మన రాష్ట్రంనుంచి వసూలు చేసుకొనిపోయినదంతా తిరిగి యివ్వమని నేను అడగడములేదు. మనది స్వతంత్ర రాష్ట్రము అయితే అట్లా అడిగేందుకు మనకు హక్కువున్నది. మనం భారతదేశంలో ఒకభాగం అయినప్పుడు వెనుకబడిన అన్యప్రాంతాలను అభివృద్ధి చేయవలసిన అవసరము ఉన్నప్పుడు మనం యిచ్చితీరాలి. కాని వెనుకబడినప్రాంతాల వారికి జనాభా నిష్పత్తి ప్రకారము ఇస్తాము అన్నప్పుడు, అభివృద్ధి చెందిన ప్రాంతాలవారికి జనాభా నిష్పత్తిప్రకారము ఇస్తామన్నప్పుడు ఎక్కడ ఉన్నవారు అక్కడనే ఉంటారు గాని ఏమాత్రం ముందుకుపోరు. ఇది చాలా అన్యాయమని కేంద్రప్రభుత్వాన్ని మనం అడుగవలసిన అవసరంఉన్నది. ఈ విధంగా అయితే సోషలిస్టు సమాజ పద్ధతిన ముందుకు పోయేదానికి అవకాశం ఉండదని స్పష్టముగా చెప్పవచ్చును.

కేంద్రప్రభుత్వంవారు జనాభా నిష్పత్తి ప్రకారం యిస్తున్నారు. పెద్ద పెద్ద భారీపరిశ్రమ లన్నీకూడా బొంబాయిలోనూ, బెంగాలులోనూ పెడుతున్నారు. మనకు అన్నిటికీకూడా సున్న పెడుతున్నారు. ఎరువుల ఫ్యాక్టరికి సున్నచుట్టారు. భారీ విద్యుచ్ఛక్తి పరిశ్రమకు సున్న చుట్టినట్లే. మనకు 30 లక్షలు యిస్తాము, చేనేతిమగ్గాలు పెట్టుకొని క్రిందామీద పడమన్నారు. బెంగాలు జనాభా 2 కోట్ల 60 లక్షలు. మనది 2 కోట్లు. రెండవ ప్రణాళికలో మన రాష్ట్రానికి 69 కోట్లు యిచ్చారు. బెంగాలుకు 146 కోట్లు యిచ్చారు. ఇది జనాభానిష్పత్తి ప్రకారమో కాదో వారికే తెలియాలి. అక్కడ చిత్తరంజన్ ఫ్యాక్టరికి, D. U. C ఫ్యాక్టరీకి చాలా ఖర్చుపెట్టారు. అక్కడ ఖర్చుపెట్టారంటే నాకేమీ అభ్యంతరములేదు. కనీసం మనం ప్రారంభించిన ప్రాజెక్టులను పూర్తి చేసుకునేదానికోసం అయినా డబ్బు యివ్వకుండా, మీరు రివెన్యూఖాతాక్రింద ఖర్చు తగ్గించుకోవాలి, తగ్గించుకుంటేనే గాని మేము అప్పుఇవ్వమని చెప్పడంలో అర్థములేదు. అందువల్ల మన ప్రభుత్వంవారు రివెన్యూ ఖాతాక్రింద ఖర్చునంతాకూడా పెట్టుబడి ఖాతా క్రిందకు నెట్టితే బాగుంటుంది. దీనికి ఈరోజు మనకు కొన్నిసూత్రములుఉన్నాయి, "Any new ontension if it is less than 5 lakshs" రివెన్యూఖాతా

క్రింద చూపించవలసిన అవసరం ఏమిఉన్నది. మరమ్మతులు తప్పితే మిగిలినవన్నీ మనం పెట్టుబడిఖాతా క్రిందకు నెట్టవచ్చును. ఉదా:—Rural sanitation క్రింద 50 లక్షల రూపాయలు మనం ఈనాడు రివెన్యూఖాతాలో చూపించాము. ఇంజనీరింగు కాలేజీకి 8 లక్షలు గ్రాంటుయిస్తే దానిని రివెన్యూఖాతాలో చూపించాము. ఇవన్నీకూడా మనం పెట్టుబడిఖాతాక్రింద చూపిస్తే మనకు రివెన్యూ ఖాతాలో 1 కోటిరూపాయలు మనం తక్కువ చూపించవచ్చును.

గత సంవత్సరముకన్నా, ఈ సంవత్సరం విద్యుచ్ఛక్తిమీద, ఇరిగేషన్ పనుల మీద దాదాపు 70 లక్షల రూపాయలు అదనంగా వడ్డీ ఇచ్చుకోవలసి వస్తున్నాం. మనం ప్రారంభించిన పనులుమాత్రం ఇంకా పూర్తికాకుండా అట్లానే ఉన్నాయి. ఆ పనులుఅన్నీ పూర్తికాకుండానే కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాన్ని వడ్డీ చెల్లించమని అడగడం సబబుకాదు. అందువల్ల మనం ఇటువంటి ఖర్చులన్నీ రివెన్యూఖాతాక్రింద వ్రాసి దానికంటె పెట్టుబడికాతాక్రిందచూపిస్తే బాగుంటుంది. టాటా కంపెనీకి వడ్డీలేకుండా 10 కోట్లు యిస్తున్నారు. చెల్లించమని మొదటిరోజు నుంచీ అడగడములేదు. ఫ్యాక్టరీ పూర్తిఅయి, పనిముట్లు తయారైన తరువాత అవి అమ్ముడుపోయిన తరువాత వాటిమీదవచ్చే లాభములో చెల్లించుకోవా లన్నారు. అదేవిధంగా I. C. T. D కంపెనీకి యిచ్చారు. అటువంటప్పుడు నాగార్జునసాగరు ప్రాజెక్టు, తుంగభద్ర ఎగువకాలువ నిర్మాణనిమిత్తము మనకు ఇచ్చినదానిని, ఆ ప్రాజె క్టులు పూర్తిఅయి, రైతులు సాగుచేసుకొంటున్న తరువాత వారుయిచ్చే పన్నులు వసూలుచేసిన తరువాత వడ్డీ ఇవ్వవచ్చునని మనవిచేస్తున్నాను. ఈ 70 లక్షల రూపాయలు కేంద్రప్రభుత్వం వడ్డీక్రింద కట్టుకోకుండా ఉండాలని కోరుచున్నాను. ఆంధ్రరాష్ట్రానికి, ఇతర వెనుకబడిన రాష్ట్రాలకు అప్పుయిచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం సవతితల్లిపేరుతో ఉన్నది తప్ప మరేమికాదు. ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ముందు రివెన్యూకాతాలోటును పన్నులు అధికంగా వేసుకొని అయినాసరే పూడ్చు కోవాలనుకున్నా ఆలోటు అట్లానే ఉంటున్నది. కేంద్రప్రభుత్వం మనకు యివ్వ వలసిన దామాషా అట్లనే ఉంటున్నది కాని మనం ఏమాత్రం ముందుకుపోము. ఈ రెండవ పంచవర్ష ప్రణాళికలో మనవాటా 250 కోట్లు వస్తుందని అనుకొన్న ప్పుడు 49, లేక 50 కోట్లు అటో ఇటో సర్దుకోవచ్చు ననుకొన్నాము. కొన్ని భారీ పరిశ్రమలు పెట్టుకోవచ్చునని సంతోషంతో ఉన్నాము.

2 వ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి విషయంలో ఒక అడుగు కూడా ముందుకుపోవుటకు అవకాశం లేకుండాను, గత రెండు సంవత్సరాక నుంచీ చేసిన అభివృద్ధి కార్యక్రమం కాస్తా వెనుక్కుపోయే పరిస్థితి యేర్పడు

Sri P. Sundarayya] [8th March 1956

తోంది. ఈ బడ్జెట్ ఆ విధంగా చూపుతోంది. ఈ బడ్జటు యొక్క పరిస్థితి రొట్టె అడిగితే రాళ్లు పుచ్చుకొని కొట్టిన విధంగా వుంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ బాధ్యత ఎంత వుంది? రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత ఎంత వుంది? Finance Commission రాబోవుతోంది. దాంట్లో దెబ్బలాట వస్తుంది అన్నారనుకోండి. Finance Commission వస్తోంది. అది తీర్పు యివ్వడానికి 2 సం॥ లైనా కావాలి. ఈలోపున మనగతి, మన ప్రాజెక్టులగతి ఏమి కావాలి? ఈనాడు ముఖ్యంగా మన ప్రజలకు విద్యా, వైద్య గృహవసతి మున్నగు సౌకర్యాలు కావాలి. వీటిని దృష్టిలో నుంచుకొని బడ్జటును చూచి నట్లయితే మా యొక్క నినాదాలు 6. వీటి వలన మేము యిప్పుడు అధికారంలోకి రాలేము. మీరు భయపడవలసిన అవసరంలేదు. ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వానే్న భూస్వాములకు, పెట్టుబడిదారులకు కొంత సహాయం చెయ్య నివ్వండి. ఈనాడు మేము కాదంటే మాత్రం ఆగిపోదు. ప్రజలు కాస్తో కూస్తో అభివృద్ధి చెందడానికి మనం కొన్ని చర్యలు తీసుకోక తప్పదు. ప్రాజెక్టులు కడుతున్నామని చెప్పి రైతుల మీద ఎకరానికి 60,70 రూపాయిలు చొప్పున పన్ను వేసేటట్లయితే, అన్ని రకాల ఖర్చులు వారిమీద రాబట్టుకోవాలనే పద్ధతి ప్రకారమైతే ఎవ్వరూ కూడా సంతోషించరు. ప్రాజెక్టులు కావాలని కోరుతున్నప్పటికీ ఎకరానికి 60 రూపాయిలు శిస్తు కట్టవలసిన పరిస్థితికి వచ్చినట్లయితే వాళ్లేమీ అంగీకరించరు. వెనుకబడిన ప్రాంతం కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుంచి అదనంగా డబ్బు రాబట్టి పారిశ్రామిక, వ్యవసాయాభివృద్ధి చేయడంకోసం ప్రయత్నించాలి. మీ పలుకుబడి ద్వారాగాని, అఖిల భారత కాంగ్రెసులో పోల్గొనిగాని కేంద్ర ప్రభుత్వంనుంచి డబ్బు తీసుకురావడ మనేది అసంభవం అన్న సంగతి అందరికి తెలుసు కేంద్ర ప్రభుత్వములో సెక్రటరీల దగ్గర నుంచి మంత్రుల వరకు అందరికీ గూడా కేంద్ర ప్రభుత్వానుంచి వచ్చేదేమీ లేదన్న విషయం తెలుసు.

THE HON. Dr. B. GOPALA REDDI :—Speaker అయ్యారు గదా?

Sri P. SUNDARAYYA :—స్పీకరు అయ్యారు. స్పీకరు అంటే మంత్రుల దగ్గర నుంచీ గౌరవముందో ఏమిటో అదంతా యిప్పుడు నేను చర్చించి రెచ్చ గొట్టదలచుకో లేదు.

ఇంతకే కేంద్ర ప్రభుత్వంనుంచి డబ్బు తీసుకోవలసియున్నది. భూసంస్కరణలను మనం ఎంత త్వరగా అమలులోకి తెస్తాము? 25 ఎకరాలో కాకపోతే 30 ఎకరాల్లో ఎంతో కొంత తెచ్చి వ్యవసాయ కూలీలకు, భూములు లేనివారిక్ కాస్తో,

కూస్తో భూమి కలుగజేసినంత మాత్రాన గ్రామాలను బాగు చేయలేరు. పరిశ్రమలకు అభివృద్ధి కూడా చేయలేరు. భరింపగల వానిమీద అదనపు పన్ను వెయ్యండి, అటువంటి graded tax పెట్టినప్పుడు మేము మిమ్ములను పూర్తిగా బలపరుస్తాము. మీరు అటువంటి పద్ధతి అవలంభించరు. ఆస్తివున్న వాడి మీద, భరించగలవాడి మీద ఎంత పన్ను వేసినా అభ్యంతరము లేదు. అదికాక mines మీద పన్నులు వేయడము ఎందుకు ? Bus Routes మీద, పట్టణాల్లో ఇళ్లమీద, ధనవంతుల మీద ఎక్కువ పన్నులు వేయండి. భూమి కనబడుతోంది కనుక అన్ని రకాలైన పన్నులు రైతులమీద, అందులోనూ చిన్న రైతులమీద వేసే పద్ధతి పోవలసి వుంటుంది. విద్యా, వైద్యవసతులను గురించి రెవిన్యూ లోటు అనే పద్ధతి పెట్టుకుంటే లాభంలేదు. చిన్న ఉద్యోగస్థుల యొక్క, కార్మికుల యొక్క జీతాలు పెంచవలసిన అవసరం వుంది. సంవత్సర సంవత్సరానికి వాళ్ల ఆదాయం పెరగక పోతే వాళ్ల అభివృద్ధి గురించి మనము ఏమీ చేయుటలేదని తెలుస్తున్నది. ఇక్కడ budget పుస్తకం వుంది. ఎంత Authority యో నేను చెప్పలేను కాని. దీనిని బట్టి 1938-39 లో మదరాసు రాష్ట్రానికీ యిప్పుడు ఆంధ్ర రాష్ట్రానికీ సరిపోవుట లేదు. ఒక్క మద్రాసు రాష్ట్రానికీ సగటున 77 వేల రూపాయుల ఆదాయం వుంటే 10 సంవత్సరముల అనంతరం అంటే 1949-50 సం॥రం వచ్చేటప్పటికి 66 వేల రూపాయలు అయింది. 55 సం॥ కు పెరిగిందా ? తగ్గిందా అన్నట్లయితే పెరగడం మాత్రం పెరుగదు తగ్గితే తగ్గాలికాని, లేకపోతే అట్లాగే వుంటుందని తెలుస్తుంది. చిన్న ఉద్యోగుల, కార్మికుల జీతాలు పెంచడం కోసమని భరించగలవాని మీద పన్నులు వేయడానికి ప్రభుత్వం పూనుకోవలసి వుంటుందని ప్రభుత్వ యంత్రంలో పాతకాలపు ఉద్యోగులు, పాతకాలపు పరిపాలన ముగించి ప్రజలకు పరిపాలన, అనే విధంగా మార్చడానికి ప్రయత్నం చేయాలి. గవర్నరుగారి దగ్గరనుంచి, చిన్న ఉద్యోగస్థులవరకు పెత్తనం అనే ధోరణిలో కాకుండా ప్రజలచే ఎన్నుకొనబడిన వారి పెత్తనం వుండే టట్లుగా మార్చవలసివుంది. ఆ విధంగా మార్పు చేయకపోతే పంచాయితీ రాజ్యాల విషయం చూచినపుడు ప్రజలు వారి యిష్ట మొచ్చినవార్ని ఎన్నుకొనే విషయంలో మరో పర్యాయం జాగ్రత్తగా ఆలోచించ వలసినదిగా కోరుతున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—అధ్యక్షా, ఈ నాలుగు రోజులనుంచి బడ్జటుమీద విమర్శ జరిగింది. ఈ బడ్జటు సమావేశ కాలంలో ప్రజల్లో వున్నటువంటి ఉత్సాహ, నిరుత్సాహాలు, ఆశలు, నిరాశలు ఒకేసారి ప్రకటించబడడం సహజం. క్రొత్త సంవత్సరం రాబోతున్నది. ఉగాది రాబోతున్నది. ప్రభుత్వంవారు ఒక బడ్జటు తయారుచేసి మన కోర్కెలను

Dr. B. Gopala Reddi] [8th March 1956

తీర్చడానికి పూనుకొంటారని ప్రజానీకం ఆశించడం సహజం. ఎన్నో శతాబ్దాల నాటినుంచి కష్టాలకులోనై నటువంటివాళ్లు వారి కష్టాలు తీరుతవేమోనని యెదురు చూడడం న్యాయమైన విషయం. అందువల్ల ప్రజా ప్రతినిధులై నటువంటివాళ్లు, ఒక పక్షానికిగాని, వర్గానికిగాని సంబంధం లేకుండా జిల్లాలలో వుండే పరిస్థితులను ఇచ్చట చెప్పుట ధర్మ సమ్మతము. ఆ చెప్పినవారిలో కొంత మంది మృదువుగా, కొంత మంది కటువుగా, కొంత మంది ఆక్రోశంలో చెప్పియుండ వచ్చును. ఏమైనప్పటికి ఈనాడు ప్రజలలోవుండే యిబ్బందులను దాదాపు 70 మంది సభ్యులు చెప్పి యున్నారు. వారి నాదు మాట్లాడే వైఖరులు, పద్ధతుల వేరై నప్పటికీ మాకు ప్రజల యొక్క కష్టసుఖాలను తెలియజేశారు. చాలా సంతోషంగా వుంది. ఈ విధంగా చెపుతూవుంటే ఎప్పటకైనా కష్టాలు తీరుతా యేమో నసే ఆశకల్గుతోంది. ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకుంటూ మన దేశంలో ఎంత క్షేమంవున్నదో-ఎంత దరిద్రం వున్నదో, ఎంత అనారోగ్యం వున్నదో, ఎంత విద్య వున్నదో, ప్రజలు కోరినటువంటి కోర్కెలు ఎంతవరకు భంగమయ్యాయో, ఎప్పటి కప్పుడు చూచు కుంటూ వుంటే ఎప్పటికైనా అభ్యుదయ సోపానంలోకి వెళ్లగల మేమో అని అనుకో వలసియున్నది. అందువల్ల సభ్యులు చెప్పినటువంటి ఉపన్యాసాలు కొన్ని మృదు వుగావున్నా, కొన్ని కటువుగావున్నా నాకేమీ కష్టంలేదు. మొత్తంమీద యివన్నీ కూడా అభ్యుదయానికి దారితీసే టటువంటివనే భావంతోనే నేను వీటన్నింటిని ఆహ్వానిస్తున్నాను. కాని యీనాడు Members అంతా " నేల విడిచి సాము చేయండి " అనేటువంటి సామెత చెపుతున్నారా అనిపిస్తోంది. గాలిలో సాము చేయండి, గాలిలో యీదండి, గాలిలో ఎగరండి, అని చెపుతున్నట్లుగా అన్నదే కాని అసలు వాస్తవికత ఏమిటి ? మనం ఏ స్థితిలో ఉన్నాము, అనే విషయాన్ని సమీక్ష చేసుకోవలసిన అవసరం వున్నది. రామకృష్ణరాజుగారు (ఇప్పుడు మూడు కోట్లు Deficit చూపించారు. రేపు 30 కోట్లు deficit చూపించి నట్లయితే నేను, హృదయ పూర్వకంగా అభినందిస్తాను అని చెపుతున్నారు. సుందరయ్యగారు కూడా అదే మాదిరిగా చెపుతున్నారు. కేవలం బడ్జటును సమన్వయంచేసే టటువంటి లక్ష్యం తప్ప గవర్నమెంటుకు మరో లక్ష్యంలేదు అనే మాదిరిగా పిల్లల మర్రి వెంకటేశ్వర్లుగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు అంటున్నారు. సుంద రయ్యగారు కేంద్ర ప్రభుత్వం మన కేమీ సహాయంచేయడం లేదంటున్నారు. ఇవన్నీ కూడా కొంతవరకు వాస్థవములే అయినప్పటికీ, యింకా వాస్థవికత మరుగున పడి వున్నదేమో, అది కూడా చెప్పవలసిన అవసరం ఉన్నదేమో అని నేను అను కొంటున్నాను. ఆంధ్రరాష్ట్రం యొక్క మొదటి బడ్జటు జరిగినటువంటి 1954-55 సంగరం లో 5 కోట్ల 17 లక్షలు రూపాయలు నష్టం వచ్చింది. 60 వేలు

8th March 1956] [Dr. B. Gopala Reddi

కాదు. Estimates కాదు. Revised Estimates కాదు. గవర్నమెంటువారు యిచ్చిన 60 వేలు. 5 కోట్ల 17 లక్షల రూపాయలు deficit వచ్చింది అనే మాట సత్యం, నగ్న సత్యం. కాబట్టి ఈ విషయాన్ని మనం మరిచిపోవడానికి వీలు లేదు. సత్యనారాయణ రాజుగారు లెక్కలు ఎందుకు, మీ యిష్టంవచ్చినట్లుగా లెక్కలు వేయండి. తరువాత చూచుకుందా మన్నట్లుగా చెపుతున్నారు. మేము లెక్కలను అంటి పెట్టుకొని దానిని విడ నాడకుండా వున్నా మన్నట్లుగా చెపుతున్నారు. లెక్కలను విడనాడడానికి వీలులేదు. వీరు అప్పుకోరి నప్పుడల్లా అక్కడ ఎవ్వరో యివ్వడానికి వున్నా రనుకోవడం పట్టదు. ఈనాడు Reserve Bank వారు గాని, Finance Department వారుగాని Planning Commission వారుగాని అడిగినంత డబ్బు యిచ్చుటకు సిద్ధంగాలేదు. ఆంధ్రరాష్ట్రంకూడా మొత్తంవున్న 27 రాష్ట్రాలలో ఒకటి అనేమాట వాళ్లు మరచిపోలేదు. మనం కూడా మర్చిపోవుటకు వీలులేదు.

కాని మనకన్న అధ్వాన్నస్థితిలో ఉండేవికూడా ఉన్నాయి. ఒరిస్సా, అస్సాము, అండమాన్సుదీవులు మొదలగునవి. వీటన్నిటినికూడా సమన్వయం చేసుకోవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వం మీదఉన్నవి. క్రొత్తగా వచ్చారని ఏదో పెద్ద పెద్ద కేకలువేస్తే ప్రయోజనంలేదు. 27 రాష్ట్రాలను చూడవలసిన బాధ్యత మామీద ఉన్నదని కేంద్రప్రభుత్వంవారు పదేపదే చెబుతున్నారు. ప్లానింగుకమిషన్‌కు మేమెన్నిసార్లు చెప్పినప్పటికినీ వాళ్లు ఈ విషయాన్ని మరచిపోవడంలేదు. మమ్మల్ని మరచిపోయేటట్లు చేయుడంలేదు. Planning Commissoin దగ్గరనుంచిగాని దేశముఖ్‌గారిదగ్గరనుంచిగాని December నుంచి నేటివరకు కనీసము 5, 6 ఉత్తరాలువచ్చినాయి, Reserve Bank దగ్గరనుంచిగాని "మీ Ways and means position ఏమిటి ? మీ budget provision ఏమిటి ? మీ Deficit ఏమిటి? II Five year plan కు కావలసిన ద్రవ్యముకొరకు మీరు చేసేటటు ప్రయత్నాలు ఏమిటి ?" అని వాళ్లు పదే పదే అడుగుతున్నారు. వాళ్ళేదో నిద్రబోతున్నారు, వాళ్లంతా అజ్ఞానులు, మనం చాలా తెలివిగలవాళ్లమని అనుకోవడం పొరపాటు. దిన దినము వాళ్లు లెక్కలు చూచుకుంటూనే ఉంటారు. నాకు ప్రతిదినముకూడా అక్కడనుంచి Telegrams వస్తాయి. కలకత్తానుంచి మన ways and means position ఏమిటి అని ప్రతిదినము Code లో Telegram వస్తుంది. దీనిని అంతాకూడా దేశముఖ్‌గారు, Reserve Bank వారు గమనిస్తూనేఉన్నారు. ఈనాడు మనం అడిగినంత ద్రవ్యము వాళ్లు ఇస్తారనుకోవడం వీలుకానటువంటిమాట. ఈ సంవత్సరము 400 కోట్లు Deficit finance క్రింద చేయాలని అనుకొంటున్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో 1200 కోట్లు Deficit finance చెయ్య బోతున్నారు. ఈ ఒక్క సంవత్సరమే 400 కోట్లు Deficit ఉంటుంది. అయి నప్పటికికూడా వాళ్లకు కావలసిన కార్యక్రమాలకుగాని, మనకు కావలసిన పనులకు గాని అడిగినంత ద్రవ్యము వాళ్లు ఇవ్వడానికి పూనుకోలేదు. వాళ్లు ఇచ్చినటువంటి ప్రతి అప్పుకుకూడా వాళ్లు వడ్డీ అడుగుతున్నారు. వడ్డీ ఇవ్వవలసిఉన్నది. వాళ్లు పదే పదే అప్పులు ఇవ్వడానికి వీలులేదు. "మీరు ఎట్లాగైనాసరే మీ ways and means position ను improve చేసుకోనవలెనని" వాళ్లు చెప్పుతున్నారు. ఇవన్నీ గమనించకుండా మన ఇష్టము వచ్చినట్లుగా మన Departments వారు అడుగుతున్నారు. ఈ సంవత్సరము Part II Schemes క్రింద Departments ఎంతో ద్రవ్యము కోరినవి. Medical కుగాని, Public Health కుగాని, Education కుగాని, రోడ్లకుగాని ఇంజనీర్లుగాని, ఆఫీసర్లుగాని అందరుకూడా ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. డబ్బుఇవ్వండి మేము పనిచేస్తామని అంటున్నారు, కాని ఆ ద్రవ్యమే ఈనాడు కనబడడంలేదు. మృగ్యం అయిపోయింది. Government of India దగ్గర మనం అప్పుతీసుకొంటున్నాము. పోయిన సంవత్సరము దాదాపు 15 కోట్లు రూపాయలు అప్పు యిచ్చినారు. ఈ సంవత్సరము కూడా మనం 15 కోట్ల రూపాయలు కావాలని కోరుతున్నాము. Open market లో 6 కోట్లు అప్పు కావాలని కోరబోతున్నాము. అయితే అది ఎంతవరకు సాధ్యమో మనకు తెలియదు. బెంగాలు ప్రభుత్వం 5 కోట్లు మాత్రమే, కావాలని కోరారు. మనం 6 కోట్లు Open market లో సంపాదిస్తామని అనుకొని సాహ సముచేశాము. పల్లెటూళ్లకుపోయి రైతులను వర్తకులను మీరు మాకు అప్పుఇవ్వండి 4% వడ్డీఇస్తాముఅని పెద్దప్రచారం కొనసాగించి 6 కోట్లు సంపాదిద్దామని ఉద్దేశ్య ముతో ఈ సాహసముచేశాము. Finance Department Secretary కూడా 6 కోట్లు అప్పుచేయడం న్యాయంకాదనిచెప్పినారు. West Bengal లో 5 కోట్లు మాత్రమే open market లో వసూలు చేయదలచుకొన్నారు. Madras Government వారు 10 కోట్లు కావాలనుకొన్నారు. దానికిగాను వాళ్లు ఒక విధమైన ప్రచారము చేస్తున్నారు.

ఈ సంవత్సరము మనకు Government of India నుంచి 15 కోట్లు, Open Market లో 6 కోట్లు వచ్చినవుడు Capital Expenditure, Revenue Expenditure లలో ఉన్న లోటును పూడ్చుకోడానికి వీలవుతుందేమోనని అను కొంటున్నాము. అయితే యింత డబ్బు సంపాదించడంలో చాలా ఇబ్బందులు కూడా ఉన్నాయి. 6 కోట్లు మనం సంపాదించలేక పోయినాము అనుకోండి,

అప్పుడు మనం వేసుకొన్న ప్లాన్ అంతా తలక్రిందులై పోయినది అట్లాగే Government of India వారు కూడా 15 కోట్లు ఇస్తామని చెప్పలేదు. వాళ్లు నిరాకరిస్తున్నారు. వాళ్లు ఇవ్వలేమని చెపుతున్నారు. అయినప్పటికి 15 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి అప్పు తేగలమనే ఆశతో బడ్జటులో ఉదహరించాము. ఇటువంటి పరిస్థితులలో Budget spectacular గా లేదు. ఆకర్షణీయంగా లేదు అని చెప్పడము న్యాయమైన విషయం కాదు. అప్పు ఇచ్చేవాళ్లే లేనపుడు, అప్పు ఇచ్చేవాళ్లు నిరాకరిస్తున్నప్పుడు ఎవరైన ఏమి చేస్తారో చెప్పండి? Capital expenditure, Revenue expenditure deficit ఇది అంతా ఉన్నప్పుడు ఎవరైన ఏమి చేయటానికి వీలులేదు. Schools పెట్టాలని, రోడ్లన్ని improve చేసి రైతు లందరిచేత అభినందనలు పొందాలనే కోరిక మాకు కూడా ఉన్నది. ఆస్పత్రులు, పశువుల ఆస్పత్రులు పెట్టాలని, Agricultural Department కు ఎక్కువ ఖర్చు పెట్టాలని, minor irrigation schemes క్రింద ఎక్కువ ఖర్చు పెట్టాలనే ఆసక్తి ఇంజనీర్లకు, మంత్రులకు కూడా ఉన్నది. సరే ప్రజల యొక్క పరిస్థితులు తెలిసినటువంటి ప్రతి వాళ్లకు ఈ మాదిరి కోరికలుండడము మనం చూస్తూనే ఉన్నాము. Accounts తో సంబంధం లేకుండా ద్రవ్యంతో సంబంధము లేకుండా Reserve Bank సంబంధం లేకుండా, Ways and Means position కు సంబంధ లేకుండా ఈనాడు మన మేదో చేస్తామని అనుకోవడం న్యాయమైనటువంటి విషయం కాదు. ఆ మాదిరిగా ఆలోచించి నందువల్ల మనకు గాని మన ప్రజలకు గాని ఎలాంటి సంతోషము ఉండదు. ఉన్న వాస్తవ పరిస్థితిని వాళ్లకు చెప్పి వాళ్ల దగ్గర Small Savings Scheme ద్వారా గాన్ని లేక ఇతర విధాలుగాని ఎక్కువ డబ్బు వాళ్ల దగ్గర వసూలు చేయవలసి ఉన్నది. Government of India దగ్గరనుంచి అప్పు సంపాదించడానికి ప్రయత్నం చేసి ఎక్కువగా ఖర్చు పెట్టవలసి ఉన్నది. open market లో 6 కోట్లు కాకుండా 10 కోట్లు వచ్చిందంటే సంతోషమే. 15 కోట్లు కాకుండా 20 కోట్లు ఇవ్వడానికి Government of India సంసిద్ధంగా ఉన్న దనుకోండి. లేక వాళ్ల దగ్గర అంతశక్తి ఉన్న దనుకోండి. అప్పుడు వాళ్లు ఇచ్చేటటువంటి ద్రవ్యాన్ని మా ఇంజనీర్లు గాని, మా అధికారులు గాని ఖర్చు పెట్టగలరు. కాని 15 కోట్లు ఇవ్వడానికే వాళ్లు నిరాకరిస్తున్నారు. ఇవ్వడానికి వీలు లేదని వాళ్లు ఖచ్చితముగా చెప్పుతున్నారు. ప్రజలను, రైతులను, Insurance Company వాళ్లను అందరిని కూడా బుజ్జగించి ఎన్నో చేస్తే 4 కోట్ల 95 లక్షల రూపాయలు పోయిన సంవత్సరము మనకు అప్పుగా లభించింది. ఈ సంవత్సరము Insurance company లు లేవు. కేవలం Banks మీద, రైతుల మీద Merchants మీద ఆధారపడి 6 కోట్లు సంపాదించవలసి ఉన్నది. Open

Dr. B. Gopala Reddi] [8th March 1956

market లో ఎంత వరకు వస్తుందో ఇప్పటినుంచి మనం ప్రయత్నించేయవలసి ఉన్నది. ఆ విషయంలో అన్ని పక్షాల, M. L. A. లు ప్రయత్నం చేయవలసిందని నేను వినతి పూర్వకంగా ప్రార్థిస్తున్నాను. ఈ విషయంలో మనం అందరం కూడా ప్రయత్నించేసి మన జిల్లాలోని రైతులు Government కు అప్పు ఇచ్చేటట్లుగా చేయడం మన విధాయకమై ఉన్నది లేకపోతే దేశం ఇంకా వెనుకబడి ఉంటుంది. Deficit ఉన్నది. Deficit ఉండేప్పుడు ఈనాడు మనం భరించవలసిన భారాన్ని మనం భరించకుండా మన కొడుకుల మీద మన మనుమళ్లమీద వేయడం సబబుకాదు. ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత revenue expenditure క్రింద 11 కోట్ల రూ. deficit వచ్చింది. మనం పన్నులు వేసుకోవడానికి నిరాకరించి మేము వేసుకొన లేక పోయాము మాకు శక్తి లేదని 10,15 సంవత్సరాలు పోయిన తర్వాత వచ్చే టటువంటి మన సంతతి వారికి అసలీ ఫాయిదాలతో సహా ఈ భారాన్ని వారినెత్తి మీదికి నెట్టుతున్నామన్న మాట. ఇది ఎంత మాత్రం న్యాయముకాదు. ఈనాడు మనం మనకు కావలసిన సౌకర్యాలను పొందుతున్నాము. కాబట్టి దానికి కావలసిన ఖర్చు కూడా మనమే భరించవలసి ఉన్నది. ఇవన్నీ మనం భరించకుండా deficit చేస్తున్నప్పుడే నేను ఈ భారం వహించలేను, 11 కోట్ల రూపాయలు వడ్డీతో సహా మీరే చెల్లించుకోండని నా కొడుకులను, మనుమళ్లను అడుగుతున్నా నన్నమాట. ఇది అంతా న్యాయమైన విషయంకాదు. Revenue accounts లో deficit ఉండ డము న్యాయంకాదు. Revenue accounts లో deficit ఉన్నది అంటే మేము సౌకర్యాలు పొందుతాము. తరువాత వచ్చిన వారికి ఈ భారాన్ని భరించండి అని చెప్పినట్లు అవుతుంది. అందువల్ల ఈనాడు మనం ఆ విషయం గురించి తీవ్రంగా ఆలోచించవలసి ఉన్నది. సుందరయ్యగారు చెప్పిన విధంగా మనం కొన్ని, పద్దులు capital expenditure లో పెట్టవచ్చు. అప్పుడు కూడా ఒక ఇబ్బంది ఉంది. నందికొండ ప్రాజెక్టు ఏ 7,8 సంవత్సరములలో పూర్తి అవుతుంది. ఇప్పటి నుంచి దానికి వడ్డీ ఇవ్వవలెనా, ఆ వడ్డీ అంతా కూడా revenue accunts లో చూపించ వలెనా అని అంటున్నారు. అది సహజంగానే ఉన్నది. ఆ విషయాన్ని కూడా మేము పరిశీలన చేస్తున్నాము. దానిలో కూడా ఒక snag ఉన్నది. ఈనాడు మేము revenue account లోను, capital account లోను ఈ వివరాలు చూపించినాము. ఈ Project కు 122 కోట్లు అవుతుందని అనుకొంటున్నాము. దాని మీద వడ్డీ వేసుకొనే టప్పటికి 122 కోట్లల్లా 135 కోట్లో, 140 కోట్లో అవు తుంది. అందుచేత మన మీద వేసుకోవలసిన భారాన్ని భవిష్యత్తుమీద వేస్తున్నా మన్న మాట. అని న్యాయంకాదు. వర్తమాన కాలంలో ఏ భారాన్నైతే మోయ వలసి ఉందో ఆ భారాన్ని వర్తమాన కాలంలోనే భరించడం మంచిది. అలా

కాకుండా భవిష్యత్తుమీద పెట్టడం మంచిదికాదు. Capital accounts లో వేయండి. అంతే ఈనాడు మనం వహించకుండా భవిష్యత్తుమీద వేస్తున్నాము. అది చాలా అన్యాయం. అందువల్ల revenue accounts లో deficit లేకుండా చేసుకోవడం చాలా అవసరమై ఉన్నది. కాంగ్రెసుపార్టీ వారయినా, ప్రతి పక్షం వారైన ఎవరైనప్పటికి ఈ విషయాన్ని పూర్తిగా తెలుసుకోవలసి ఉన్నది. చేయడానికి ఎదైనా spectacular గా చేయవచ్చు. అనగా schools పెట్టవచ్చు. Girls' Colleges పెట్టవచ్చు. పెట్టడానికి సంసిద్ధంగానే ఉన్నాము. కాని ద్రవ్యము లేకుండా deficit ఎక్కువ చేసుకుంటూ పోవడం మనకు న్యాయంకాదు, మన బిడ్డలకు కూడా న్యాయంకాదని తెలుసుకోవలసి ఉన్నది.

ఇక ఆంధ్రదేశములో పన్నులు భారము అయిపోతున్నవి. ఈ పన్నులు మోయగలిగినవాళ్లమీద వేయండి, మోయలేని వాళ్ళమీద మీరు వేస్తున్నారు, అనే మాట పదేపదే చెప్పుతున్నారు. అది న్యాయమైనటువంటి మాటకాదు. సుందరయ్యగారుకూడ బొంబాయిమాట ఎత్తినారు. అక్కడ ఈ మాదిరిగా జరుగుతూఉన్నదా అని అడుగుతున్నాను. మాకు బొంబాయిలో ఏమి జరుగుతున్నదోకూడ తెలుసును కాని ఆ ప్రాంతాలలో ఎంత Taxation ఉన్నదో, మన ప్రాంతాలలో ఎంత Taxation ఉన్నదో లెక్కవేసి చూచినట్లయితే, ఆంధ్రరాష్ట్రములో చాలా తక్కువగా Taxation ఉన్నదని చెప్పుచున్నాను. కేంద్రప్రభుత్వమువారు వేసేటటువంటి Excise, Duties వగైరా కాకుండా, కేవలము ఆ రాష్ట్రప్రజలు ఆ రాష్ట్రప్రభుత్వానికి ఇస్తున్నటువంటి పన్ను Per capital లెక్కవేసుకొంటే తల ఒకటింటికి 18.2 రూపాయలు పడుతుంది. బొంబాయి రాష్ట్రములో, ఇంకా ఇతర రాష్ట్రాలలోకూడ చాలచోట్ల మనకంటె అధికంగా పన్నులు ఇస్తున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో 12.8 రూపాయలు
మధ్య ప్రదేశ్‌లో 11.9 రూపాయలు
మద్రాసులో 10.5 రూపాయలు
ఉత్తర ప్రదేశ్‌లో 10.4 రూపాయలు
ఆంధ్రలో 7.9 రూపాయలు
ఒరిస్సాలో 6.5 రూపాయలు
బీహారులో 6.3 రూపాయలు

ఈ విధంగా ఇస్తున్నారు. అంటే మనకన్నా, బొంబాయి, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ మద్రాసు వాళ్ళందరు, వాళ్ళప్రభుత్వానికి ఎక్కువ పన్నులు ఇస్తున్నారు. మనము క్రిందనుంచి మూడవవాళ్లుగా ఉన్నాము.

Sri P. SUNDARAYYA :—వాళ్ళకుఉండే ఆదాయము చూడండి.

THE HON. DR. B. GOPALA REDDI:—ఇది పెళ్లికుదిరితేగాని పిచ్చికుదురదు, పిచ్చికుదిరితేగాని పెళ్లికుదురదు అన్నట్లుగాఉన్నది. మనము ఎక్కువ పన్నులు వేసుకొని ఎక్కువ అభివృద్ధి ప్రణాళికలు చేసుకొంటేగదా ఆదాయముకూడ పెరుగుతుంది. అదికాదు, మేము పన్నులు వేసుకోవడంలేదు అంటె, ఇంకా వెనుకనే ఉంటాము ఎక్కడవేసిన గొంగళి అక్కడనే ఉన్నదనే సామెత నేను కూడ చెప్పవలసియుంటుంది: ఈనాడు ఆంధ్రదేశంలో తల ఒకటింటికి 7.9 రూపాయలుమాత్రమే, అంటె 8 రూపాయలకన్న తక్కువగానే, ప్రభుత్వానికి పన్ను ఇస్తున్నారు. కాబట్టి మనము కొంతవరకు ఇది ఇంకా ఎక్కువ చేసుకొని Revenuo deficit తగ్గించుకోడానికి ప్రయత్నం చేయవలసియుంటుంది. Revenue deficit లేకుండా చేసుకొని మనకు కావలసినటువంటి సహాయాన్ని అందరివద్ద పొంది, మనము ప్రణాళికలు వేసుకొన్నట్లయితే మనము ముందుకు పోతామనేది మనకందరికి తెలుసు కాబట్టి మన వెంకయ్యగారు, ప్రగడా కోటయ్యగారు అందరు కూడాఁ లేనిపోని నినాదాలు చేయకుండా, ఈనాడు మన ఆంధ్రదేశములో ఇతర రాష్ట్రములకంటె తక్కువపన్ను ఉన్నదనేటటువంటి మాట గుంటూరులో నిలబడి ప్రజలందరికి చెప్పవలసిన అవసరమున్నది. అట్లుగాకుండా ప్రజలందరికి "ఓ! మీ మీద ఏదేదో వేస్తున్నారు, వేస్తున్నారు." అంటె వేస్తున్నారు కాబోలు అనుకొంటూ ఉంటారు, కాని ఈ మాదిరిగా లెక్కవేసిచూస్తే, బొంబాయి రాష్ట్రములోగాని, లేక ఉత్తర ప్రదేశ్‌లోగాని లేక మద్రాసులోగాని వేసినంత పన్నులు ఆంధ్రరాష్ట్రములో వేయడంలేదు అనేటటువంటిమాట మీరు నినాదంక్రింద పెట్టుకొని పదేపదేవారికి చెప్పుతూఉంటేఁ తరువాత ఏదైనా పన్నులు వేసినప్పుడు వారు నిరుత్సాహ పడకుండా ఇది మేము చేయవలసిన బాధ్యత అనుకొంటారు.

ఇక దివి కొండయ్య మొదలగువారు మా రైతులకు ఏమిచేశారని అడిగారు. ప్రగడా కోటయ్యగారు మా చేనేత వారికి ఏమిచేశారని, ఇంకొకరు మా హరిజనులకు ఏమిచేశారని మరొకరు మా గిరిజనులకు ఏమిచేశారని, ఈ విధంగా ప్రతివారు మాకేమి చేశారు. మాకేమి చేశారుఅని అంటూఉంటే ఎవరైనా Gallery లో కూర్చొని వినేవాళ్లు ఈ బడ్జెటుఅంతా ఎవరికోసం ఖర్చుపెట్టినట్లు రైతులకు కాదంటారు. పట్టణవాసులకు కాదంటారు. గిరిజనులకు కాదంటారు హరిజనులకోసం కాదంటారు. ఇది ఎవరికోసం వేసి ఉన్నట్లు అని అనుకొంటారేమోనని అనుకొంటాను. ఆ విధంగా వాళ్ళేవరైనా అడిగితే బాగుంటుందనుకొంటాను. ఈనాడు చేస్తున్నాననిఅంతా, అంటె, ఈ irrigation పనిగాని, Electricity గాని, లేక Single teachers schools గాని, Veterinary dispensaries గాని

ఇదంతా ఎవరికోసం చేస్తున్నట్లు రైతులకోసం కాకుండా ఇంకెవరో ఆకాశంలో ఉండేవాళ్ళకోసం చేస్తున్నామా ? ఈనాడు నందికొండ ప్రాజెక్టు వచ్చిందంటె గాని, scarcity areas లో irrigation పనులుగాని, తరువాత Rnral electrification గాని ఇవన్నీ జరుగుతున్నాయంటె, ఇవన్నీ గ్రామప్రజానీకానికి గాదా ! రాష్ట్రములో 658 High schools ఉంటే, అవన్నీ పట్టణాలలోనే ఉన్నాయా ? తెనాలి తాలూకాలో 28 High sehools ఉన్నాయంటే, అవి పల్లెలలోనే ఉంటాయి. కనుక ఈనాడు పల్లెటూళ్లకోసమే అంతా చేస్తున్నారుగాని. పట్టణవాసులకోసం చేయడంలేదు. ఈనాడు నిజంగా ఏ భానోజీరావో, A. C. సుబ్బారెడ్డో లేక ఇంకెవరైనా ఇంకొకమాట అడగవచ్చు. "మా పట్టణాలలో మీరు ఇంత Sales tax వసూలుచేస్తున్నారు, ఇంత Entertainment tax వసూలు చేస్తున్నారు. ఇంత Registrtion fee, వసూలు చేస్తున్నారు. బస్సులమీద. కార్ల మీద Petrol మీద, మీరు ఇంత వసూలుచేస్తున్నారే, మా పట్టణాలకు మీరు చేస్తున్నారని ఎవరైనా అడగడానికి అవకాశమున్నదేమో, అది న్యాయమేమోకూడ అనుకొంటాను. కాబట్టి ఈ మాదిరి లెక్కలుచూచుకొంటె, గ్రామాలకు ఏమి చేయడంలేదు అనేది న్యాయంకాదు. ఈనాడు ఎక్కువగా National Extension Schemes కు అయ్యేఖర్చుఅంతా ఎవరికోసం అవుతూంది? ఇవి పట్టణాలతో ఎక్కడకూడ జరగడంలేదు. ఈ Community projects అంతా పల్లెటూళ్లలో కాకుండా ఇంకెక్కడ జరుగుతున్నాయి ? కనుక కేవలం మాకేమిచేసినారు, మాకేమి చేసినారు. మాకు Ayurvedic college ఇచ్చినారా, లేకపోతే మాకొక Girls High School పెట్టినారా ? అవి ఇవ్వలేదు కాబట్టి మా రైతులకు మా పల్లెసీమలకు మీరేమి చేయడంలేదని చెప్పడం అంత న్యాయమైనటువంటి విషయం కాదు. ఈనాడు Revenue expenditure గాని, Capital expendliture గాని చూడండి. మొత్తంమీద గ్రామీణ సౌకర్యంకొరకే ఎక్కువఖర్చు పెడుతున్నారని తెలుస్తుంది. నిజంగా పట్టణాలలో ముందువారు పొందుతున్నటువంటి benefits ఈనాడు పొందడంలేదు. వాళ్లకు రావలసిన Watersupply grants మేము ఇవ్వడములేదు. First class Municipalities కు, 50 లక్షలు, 6C లక్షలు కావలసినా, అప్పక్రిందే అది మేము ఇస్తాముగాని Grants గా ఇవ్వడంలేదని వాళ్ళకు చెప్పుతున్నాము. రేపు వాళ్ళకు Drainage schemes కుగాను Grants ఇవ్వలేకుండా పోతున్నాము. అందువల్ల ఇంకెవరికో ఇదంత చేస్తున్నామని అనుకోడానికి వీలులేదు. ఈనాడు హరిజనులకు ఏమిచేశారని స్వర్ణా వేమయ్య శిష్యులందరుకూడా అడుగుతున్నారు. హరిజనులకిచ్చేది ఇప్పుడేదో తగ్గించినారని ఎవరో కొందరు చెప్పారు. హరిజనులకు ఏమితగ్గలేదు. (An Hon. Member : House

Dr. B. Gopala Reddi] [8th March 1956

sites గాను ఇచ్చేటటువంటిది.) House sites కుగాను ప్రత్యేకంగా ఒక సంవత్సరం 15 లక్షలు ఇచ్చినారు. అది ఖర్చుఅయిపోయింది. తరువాతకూడ వసతి ఉన్నప్పుడు తప్పకుండా మరల ఏదైనా ఇస్తారు. కొదమా ఖర్చులలో ఏమైనా తగ్గిందా ? లెక్కలు చెప్పుతాను. దయచేసి వినండి. Scheduled classes, backward classes వారందరికికలిపి ఈ సంవత్సరం Budget లో 60 లక్షల రూపాయలు అవుతున్నది. ఇది తక్కువ మొత్తముకాదు. అట్లాగే ఈనాడు గిరిజనులను ఏమిఖర్చు అవుతున్నదంటారేమో. గిరిజనులకోసం కేవలం 25 లక్షలు మాత్రమేకాదు. Agency ప్రాంతాలలో, అంటే, అక్కడ మనుష్యులకోసమనే కాదు, ఆ ప్రాంతాలంతా అక్కడ open up చేయడానికి, అక్కడ మలేరియా వగైరా జబ్బులుఅంతా నిర్మూలనచేసి ఆ ప్రాంతములు నివాసయోగ్యముగా చేసేందుకు, కేవలం 25 లక్షలుమాత్రమే కాకుండా, ఇంకొక 27 లక్షల రూపాయలు రస్తాలకోసం కేటాయించబడిఉన్నది. Civil works క్రింద ఆ పద్దుఉన్నది. అది సుందరయ్యగారు చూడలేదేమో. తరువాత అక్కడ ఉన్నటువంటి Soil-conservation లేకుండా అడవులలో వాళ్లకు కావలసినటువంటి Agricultural farms వగైరాలకోసంగా 2,57000 రూపాయలకు ఇంకొకపద్దు ఉన్నది. మొత్తం మీద ఈ సంవత్సరం 55 లక్షల 55 వేలు ఈ గిరిజనులమీదను. ఏజెన్సీ ప్రాంతాల మీదను ఖర్చుపెడుతున్నారు. పోయిన సంవత్సరం 33 లక్షలుమాత్రమే ఖర్చు అయింది. Agency ప్రాంతాలమీద అటువంటిది ఈ సంవత్సరం 55 లక్షలుఅంటె ఇంకా 27 లక్షలు ఎక్కువగా Tribal welfare కోసం ఖర్చుపెట్టాలని, దానికోసం ప్రత్యేకంగా ఒక Director ను వేసి దానికొక drive ఇవ్వాలని 55 లక్షలు ఖర్చుపెడుతూఉంటే మాకేమి చేసినారు, మాకేమి చేయడంలేదు అంటె, ఇదంతా పత్రికలలో ప్రకటింపబడి ఎవరైనా చదువుకొంటే నిజమే కాబోలు అనుకోవచ్చు. అట్లాగే మన ప్రగడా కోటయ్యగారు మీ పరిశ్రమలకు ఏమిచేశారనేటటువంటి మాటవారు పదే పదే అడుగుతున్నారు. ఇక్కడ కొన్ని లెక్కలు నా దగ్గర ఉన్నాయి. 1954-55 లో 15 లక్షలు మాత్రమే, Development of handloom కుగాను Subsidy క్రింద ఖర్చుఅయింది. ఈ సంవత్సరం Revised-estimate లో 34 లక్షలు, 1956-57 లో 40,38000, ఖర్చుఅయింది. ఈవిధంగా 1954-55 నుంచి 1956-57 వరకు. 15 లక్షలనుంచి 40 లక్షలవరకు తీసుకువచ్చినారంటే, ఇంకా ఏమి చేయలేదంటే అర్థంలేదు. మరి ఇది కేంద్రప్రభుత్వము వారిచ్చేదనిగాని లేక ఈ ప్రభుత్వంవారిచ్చేదనిగాని దాంట్లో మరీ విభిన్నం చేయవద్దు.

8th March 1956]

SRI PRAGADA KOTAIAH :—వారికి ఇస్తున్నటువంటిది grants రూపంలోనా, లేక Loans రూపంలోనా ? State Government ఒక పైసా అయినా దానికికొరకు ఖర్చుపెడుతున్నదా అని అడుగుతున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—State Government అయితేనేమి, కేంద్రప్రభుత్వము అయితేనేమి, మీ Handloom industries కోసం, Subsidies for the development of handloom industries, అని ఈ సంవత్సరం 40,'8,000 ఖర్చుపెడుతున్నారు. అదే 1954-55 లో 15 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టారు కాబట్టి ఈ Handloom కు ఏమిచేయడంలేదని పదే పదే వాళ్ళ మంగళగిరిలో కూర్చొనిచెప్పితే ఏమి ప్రయోజనము ?

Sri PRAGADA KOTAIAH :—అసలు Fundamental విషయములో ఈ ప్రభుత్వముయొక్క విధానమేమిటి ? Budget మొత్తంగా చదివినా, తరువాత మీరు ఇప్పుడు చెప్పినదాన్నిబట్టికూడ మాకేమి అర్థంకావడంలేదు. ఈ పరిశ్రమల గురించి మొదటనే, నేను చాలా స్పష్టంగాచెప్పాను. ఏదో ఈ చేనేత పరిశ్రమ ఇలాంటి subsidies ఇచ్చినందువల్ల బ్రతుకుతుందనేటటువంటి విషయం మాకు మాత్రం అనుభవంలో రావడంలేదు. ముఖ్యంగా చేనేత పరిశ్రమ రక్షణ కోసం ప్రభుత్వము ఏ విధానాన్ని అవలంబిస్తున్నదో తెలియడంలేదు. శాశ్వతమైన రక్షణ కావాలంటున్నాము. కాని దాన్నిగురించి ఏమి చెప్పకుండా, పదిరూపాయలు ఈవేళ మాకుఇస్తే అదేమి ఉపయోగములేదు అంటున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :—అదిసరే. అది పెద్ద విషయము. అది వేరే కేంద్రప్రభుత్వముతో అందరము కలసి పోరాడవలసిన విషయము. కాని కేంద్రప్రభుత్వమువారు చేనేతవారికి నిరుత్సాహము కలుగజేసి, పక్షపాతము వహించి, వారిని తృణీకరించుచున్నారు అనే మాట వచ్చినప్పుడు, అప్పుడు తప్పకుండా మనమందరము కలసి పోరాడవలసినదే. కాని అది సరికాదు. T. T. Krishnamachari గారుకూడ యీ విషయములో కొంతవరకు శ్రద్ధతీసుకుని, మిల్లువారివద్దనుంచి ఎక్కువగా cess ను వసూలుచేసి, యీ చేనేతవారికి subsidies యిచ్చి, వారిని పోషించాలనే ఉద్దేశ్యములోనే ఉన్నారు కాని వారు వేరేఉద్దేశ్యములో లేరని నేను అనుకుంటున్నాను. ఏది ఎట్లాఉన్నప్పటికిన్నీ, అది వేరేవిషయము. కాని మొత్తముమీద ఈ నలభైలక్షల రూపాయలు వారు ఖర్చు చేయబోతున్నారు, బడ్జటులో ఉన్నదని అనే విషయముమాత్రము నిజమయిన మాటే.

Dr. B. Gopala Reddi] [8th March 1956

తరువాత ధరలు తగ్గలేదు. ఈ ధరలు తగ్గటానికి ప్రభుత్వము ప్రజలకు ఏమి చేస్తున్నది అని మన రత్నసభాపతిగారు అడిగారు. ఇప్పుడు ఉండే యీ deficite financing స్కైములో ప్రథమ పంచవర్ష ప్రణాళిక క్రింద వెయ్యికోట్ల రూపాయలు deficit financing జరిగింది. మరల ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద అంటే, 1956-57 వ సంవత్సరములో నాలుగువందలకోట్లు కాబోతున్నది. ఇది అంతా కూడ జరుగబోతున్నప్పుడు మార్కెటుమీద దానియొక్క effect ఏమిటంటే, ధరలు తగ్గటానికి వీలులేదు. ఈనాడు ధరలు ఎక్కువ అవుతున్నవేమోనని భయ పడవలసిన పరిస్థితులు వస్తూన్నవి. ఇప్పటికే ప్లానింగు కమిషనువారు finance department వారు, అందరుకూడ, దీన్ని ఎట్లా check చేయడము, యీ inflationary tendency ని arrest చేయడము ఎట్లాగు, అనే విషయము వారు ఆలోచిస్తున్నారే కాని యీనాడు ధరలు తగ్గిపోతాయేమో, course బియ్యము రాకుండా తగ్గిపోతాయేమో, అవి ఎట్లా కొనుక్కోవడము అనే పరిస్థితి వాస్తవమైనది కాదు. ఈ deficit financing వల్ల ఎక్కువగా దేశములో ఎక్కువగా దేశములో ఉన్నటువంటి activities వల్ల అనేక విషయములలో ఈనాడు పని జరుగుచున్నది కాబట్టి, అనేకమందికి ఈనాడు employment ఉన్నది కదా, ఇప్పుడు యీ inflationary tendency పైకి పోయేటట్లుగా కన బడుతుంది. దీన్ని arrest చేయడము ఎట్లా అనే విషయము వారు ఆలోచిస్తు న్నారు. కాబట్టి యీ విషయములో మనము అంతగా బెంగపెట్టుకో నవస రము లేదు.

తరువాత Education విషయములో డబ్బు ఏదో తగ్గించామని అంటు న్నారు. Buildings కు గాను ఒక సంవత్సరము యిస్తారు, యింకొకసంవత్సరము యివ్వరు. ఒక్క Engineering College కోసము మాత్రము ఆంధ్ర యూని వర్సిటీకి ఒక సంవత్సరము యిచ్చాము. ఇంకొకసంవత్సరము యివ్వలేదు. ప్రతి సంవత్సరము యివ్వవలెనని ఉన్నదా? అదేమి వీలు కాకపోతే, యివ్వక పోవచ్చు.

తరువాత వెంకటేశ్వర యూనివర్సిటీకి ఏదో మొదటి సంవత్సరము కొంత యిచ్చారు. తరువాత నెమ్మదిగా తగ్గించడము అయింది. ఆ మాదిరిగా చేసుకో వచ్చును. ఆ మాదిరిగా buildings grants అనేవి కాకుండా, యింకో ఏ పద్దుమీదనైనా సరే తగ్గించారా అనిచూస్తే, అది వాస్తవము కాదు. అయితే వ్యత్యాసాలుకూడ కొన్ని ఉన్నవి. అవి కొన్ని కేంద్రప్రభుత్వము నుంచి రావలసిన recoveries యాభై లక్షల రూపాయలవరకూ యీ సంవత్సరము మనకు రావలసి

ఉన్నవి. అవి వచ్చేలోపల అవి మన క్రిందలెక్కలలో ఖర్చు వ్రాయబడి ఉంటుంది. అందువల్ల మనక్రింద యీ సంవత్సరము అది ఖర్చు అయినట్లుగాను, పోయినసంవత్సరము తక్కువఖర్చు అయినట్లుగాను కన్పిస్తూ ఉంటుందేగాని, వాస్తవపరిస్థితి అది గాదు. ఏ పద్దుమీదకూడ ఖర్చు తగ్గలేదు. గతసంవత్సరము కొన్ని recoveries Government of India నుంచి వచ్చినవి. రాబోయే సంవత్సరము యేమీలేవు కాబట్టి అది తగ్గినట్లుగా కనబడుతూ ఉంటుంది.

తరువాత మన buildings grants విషయము చూస్తే; అవి మనయొక్క అవసరాన్ని బట్టి, మన శక్తినిబట్టి building grants క్రింద యిస్తూ ఉంటాము. ఒక్కొక్కప్పుడు అదికూడా లేకుండా పోవచ్చును. అది ఒక పెద్దవిషయము కాదు. ఒకే account లో, education విషయములో తగ్గించింది ఏమాత్రము లేదు. అందువల్ల ఇప్పుడు కొంతవరకు students ముందుకు పోతున్నారా వెనుకకు పోతున్నారా అనే విషయము సుందరయ్యగారు అన్నారు. ఇంకను, నా అంకెలు అన్నీ ఏదో గారడీ అంకెలనికూడా అన్నారు. నా గారడీకన్నా వారిగారడీయే యెక్కువగా ఉన్నది. నా అంకెలలోకన్నా వారి అంకెలలోనే ఎక్కువ గారడీ కన్పిస్తున్నది. వారు చెప్పినదానిలో కన్నా నేను చెప్పినదానిలో గారడీ యేమీలేదు. అంతేకాని, నేను చెప్పినదానిలో ఇదుగో బొమ్మ ! అదుగో బొమ్మ ! అనేది ఏమీలేదు. లేనిది చూపించుట గారడి అంటారు గాని, ఉన్నది ఉన్నట్లుగా చూపిస్తే, అది గారడీఅని ఎవరూ అనరు. కాబట్టి నేనుచూపించిన అంకెలలో గారడీ యేమీలేదు.

AN. HON. MEMBER :—ఇద్దరిదీ ఒకటేజిల్లా కదండీ !

THE HON. DR. B. GOPALA REDDI:—సుందరయ్యగారు నెల్లూరు విడిచిపెట్టి చాలారోజులు అయినది.

తరువాత minor irrigation విషయములోకూడ తగ్గించింది ఏమీలేదు. అంతాకలిసి గతసంవత్సరము irrigation క్రింద అంటే Revenue Account క్రింద నలభైలక్షల చిల్లర ఉన్నది. దానికి ఇంచుమించు యీ సంవత్సరముకూడ అంతే యిచ్చాము. తగ్గింది ఏమీలేదు. నాకు బాగా తెలుసును. Irrigation విషయములో facilities ఎక్కువగా కావాలని ప్రజలందరు కోరుతున్నారు. ముఖ్యంగా యీ scarcity ప్రాంతాలు అంటే మెట్టప్రాంతాలలో, వారు ఏమికోరినా, కోరక పోయినా "అయ్యో మాకు ఆనకట్ట కాంక్షనుచేయండి, మాకు కాలవ కాంక్షను చేయండి" అని, అనేకరకాలుగా అడుగుతూ ఉంటారు. మా జిల్లాలలో గాని,

Dr. B. Gopala Reddi] [8th March 1956

ఇంకా యీ రాయలసీమ జిల్లాలలోగాని, ఎక్కడ ఎవరు అడిగినప్పటికిన్నీ, వారు అడిగేదిఅంతా నీటికోసమే. కొన్నిటి విషయములో ప్లానింగు కమిషనువారు లెక్కవేసి చూశారు. అక్కడఉండే water potential ఎంతఉన్నదో, అది అంతాగూడ వినియోగించుకోవాలంటే, 350 కోట్ల రూపాయలు కావాలి అనే ఉద్దేశ్యముతో, గోదావరిగాని, శబరిగాని, నందికొండగాని, లేకపోతే సిద్దేశ్వరం, యిటువంటి పెద్దవి, చిన్నవి అన్నిటికిగూడ లెక్కవేసిచూస్తే సుమారు 350 కోట్లు ఖర్చు అవుతుందని అనుకున్నారు. పైగా water potential కూడ మనము సద్వినియోగము చేసుకోటానికి వీలులేదు అన్నమాట. నిజంగా వినియోగించుకోవాలంటే, అది ఏ అయిదుసంవత్సరాలలోనో పదిసంవత్సరాలలోనో జరిగేది కాదు. కనీసము 20 సంవత్సరాలు అయినా పట్టుతుందని నాకు నమ్మకము. ఈనాడు ఆంధ్ర దేశములో మనకుఉన్న శక్తి, మన నీటిసంపద అంతా చూచుకుంటే, యింకా 20 సంవత్సరాలదాకా యీ నీటిని సద్వినియోగము చేసుకోలేమని అనిపిస్తున్నది. కాని ఏదో కొంత ప్రయత్నము చేసిచూస్తే, ఒక్కొక్కప్పుడు పెద్దవి తీసుకున్నప్పుడు చిన్నవి కొంతవరకు వెనుకబడి పోవచ్చు. లేకపోతే చిన్నవి ముందు తీసుకుంటే, పెద్దవి వెనుకబడి పోవచ్చు. ఇప్పుడు పెద్దదిఅయిన నందికొండ మనము ముందు తీసుకున్నాము కాబట్టి కొంతవరకు దానిక్రింద కొంత ఇస్తున్నాము. పంచవర్ష ప్రణాళికలో మరల ఇంకా వీటికి అన్నింటికి ఎక్కడనుంచి తేస్తామో వారు చెబితే న్యాయమే. అందువల్ల ఇవిఅన్నీ మనము చూచుకోవాలిగాని, "నా కాలువ ఇంకా రాలేదే, యీ బడ్జటులో అది కన్పించడము లేదే" అని అంటే, అది ప్రయోజనము యేమీలేదు. కాబట్టి మనము సేకరించదలచిన ధనము సంతయు సేకరించుకోవడము యీ అయిదు సంవత్సరాలలో పూర్తి చేసుకుంటే, మనలో మనము నిజముగా అభినందించుకోవచ్చు. ఎందుకంటే మన యొక్క ప్రస్తుత పరిస్థితి ఆమాదిరిగా ఉన్నది.

మనకు రావలసిన fertiliser factory గాని, మనకు కావలసినవి యీ heavy chemicals గాని మనకు రాకుండా పోతున్నవనేమాట కూడ మనకు తెలుసు. National Development Council లో కూడ మాకు యీ reginal development కావాలి, కేవలము అవి ఉన్నచోట్లలోనే, అన్నీ ఏ బొంబాయి చుట్టూనో, ఏ కలకత్తా చుట్టూనో develop చేస్తే ప్రయోజనములేదని పదేపదే చెప్పాము. అని ప్రధాన మంత్రిగారుకూడ ఒప్పుకున్నారు. ఆ విషయములోనే ఈనాడు ప్లానింగు కమిషనువారు ఆలోచించడానికి అప్పుడప్పుడు ప్రయత్నిస్తున్నాను. కాని అది జరిగేటంతవరకూ మనము బొంబాయితో పోల్చుకుని, కలకత్తాతో పోల్చుకుని, అది మనకులేదు అంటె మాత్రము లాభములేదు, కాని

కొంతవరకు వాస్తవమైన విషయము మనము చూచుకోవలసి యున్నది. మనయొక్క ఆర్థికదుస్థితి, మేనేజిమెంటు విషయము. అన్ని దృష్టిలో పెట్టుకుని మనకు deficit లేకుండా చూసుకున్నప్పుడు మనకు అది ఆత్మగౌరవముగా కూడా ఉంటుంది రేపు మనము హైదరాబాదు పోయినప్పుడు క్రిందటిసారి అక్కడి వారు మమ్ములను ఎత్తిపొడిచారు. కూడ ఏమనిఅంటే, "ఏమండీ, మీ ఆర్థిక లోటును అంతా మా తెలంగాణా డబ్బుతో పూడ్చుకోవాలని, విశాలాంధ్ర కోవాలని అంటున్నారా?" అని అడిగారు. అంటె అక్కడ వారికేదో పెద్ద surplus ఉన్నట్లు, మనకేమో యిక్కడ deficit గా ఉన్నట్లు, వారిదంతా తెచ్చుకొని మనము పూడ్చుకుంటామని అనుకుంటున్నట్లు, వారు అభిప్రాయపడి అడిగారు. వారి బడ్జటుగూడచూస్తే, అంతా బోధపడుతుంది. వారి అంకెలు నావద్దనే ఉన్నవి. అదిచూస్తే, వారుకూడ మనకంటె ఎంత deficit లో ఉన్నారోగూడా తెలుస్తున్నది. ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక విషయములో వారుకూడా ధనము తెచ్చించుకోవలసి ఉంటుంది. అందువల్ల యీ విషయా లన్నికూడ మనము కొంత వరకు చూచుకోవలసి ఉంటుంది. ఏదో రోజులు మారినవి అని కొందరు అన్నారే గాని, అవి నిజంగా మారనేలేదు. గత Elections జరిగినప్పటినుంచి, యీనాటి వరకూ మనము మన వయస్సులో ఒక్కొక్కరు ఒక్కొక్క సంవత్సరము పెరిగాము. నేను, రామకృష్ణరాజుగారు, సుందరయ్యగారు, వెంకటేశ్వరుగారు, అందరము ఒక్కొక్క సంవత్సరము పెరిగాము పెరిగామని అంటే, మనము మెంబర్లము 196 మందిమి ఉంటున్నప్పుడు, ఒక్క సంవత్సరములో అందరము 196 man years మనము పెరిగాము అన్నమాట. కాని యిక్కడ ఉపన్యాసాలలో మాత్రము మనము పెరిగినట్లు కన్పించడములేదు. కాబట్టి గడచిన అనుభవాన్ని అంతా ప్రజలందరూ గమనించాల్సి ఉంటుంది. కాబట్టి demands మీద చేయవలసిన ఉపన్యాసాలన్నీ యీ బడ్జటుమీదచేస్తే, ఎట్లా? రామకృష్ణరాజుగారు budget discussion కు నాలుగురోజులు allot చేశారు, యిది చాలదుఅన్నారు. Actual గా budget general discussion వారు ప్రత్యేకంగా ఒక్కొక్క dtmand మీద చేయవలసిన discussion వేరు. సభ్యులు demands మీద మాట్లాడే మాటలు అన్నీ తెచ్చి యీ general discussion లో తెచ్చి, యింకా మాకు time సరిపోలేదు అని అంటే ప్రయోజనములేదు. దేనికి అది వేరుగా మాట్లాడితే తప్పక సరిపోతుందని అంటున్నాను. ఈ నాలుగురోజుల discussion లో financing యీ small averages scheme యీ సంగతులుఅన్నీ యిక్కడ మాట్లాడటానికి ప్రారంభించి యిది ఎట్లాచేయాలి, deficit లేకుండా ఎట్లాచేయాలి, ఈ ఆరుకోట్ల రూపాయలు మనము ఎట్లా సంపాదించాలి, వాటిఅన్నిం

టికి మార్గాలు ఏమిటో ఆలోచించి suggestions వగైరాలు చెప్పారేగాని, డిమాం డ్లమీద మాట్లాడవలసిన విషయాలు యిక్కడ యీ general discussion లో మాట్లాడిన ప్రయోజనము లేదు. ఇప్పుడు నాగేశ్వరరావుగారు విద్యార్థులు, వాళ్ళకు agreement అంతా యీ distussion లో చెప్పారు. అవి అన్నీ education demand మీద మాట్లాడవలసిన సంగతులు గదా. ఇక్కడ యీ discussion లో చెప్పిన లాభమేమి? కాబట్టి ఏ demand మీద సంగతులు ఆ demand వచ్చినప్పుడు చెప్పితే, దానికి సమాధానములు యివ్వటానికి వీలుఅవు తుంది. అంతేగాని అన్నిసంగతులు mix చేసి తెచ్చి యిక్కడ మాట్లాడితే, టైము చాలదు. నాగేశ్వరరావుగారు కొన్ని విషయాలు చెప్పారు. శ్రీరాములు గారు కొన్ని చెప్పారు. G. R. Das గారు కొన్ని చెప్పారు. ఆ సంగతులుఅన్నీ ఆయా demands వచ్చినప్పుడు చెప్పితే, వాటి సమాధానాలు యివ్వటానికి వీలుం టుంది. ఎన్ని విషయాలు చెప్పినప్పటికినీ, యీ ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు కావలసిన modelization of reserves అన్నిటికన్న ప్రధానమైన విషయము దానికిగాను ఎన్ని కోట్లతో మనము బయలుదేర బోతున్నాము, యీ డబ్బు సేక రించేదానికి మార్గాలు ఏమిటి, ఈ ప్రణాళిక క్రిందఉన్న ప్రణాళికలు అన్నీ తీర్చ టానికి మనము ఎంతడబ్బు పోగుచేసుకో గలుగుతాము, యిటువంటి విషయాలను గురించి మాట్లాడవలసి యున్నది. మనకుఉన్న reserves, సౌభాగ్య సంపదలు అన్నీ చూచుకోవలసి ఉన్నది. ఏదో సామెత చెప్పినట్లు వెంట్రుకలుఉన్నఅమ్మ ఏకొప్పుఅయినా పెట్టుతుంది అనేమాదిరిగా మనకు డబ్బుఅనేదిఉంటే. మనము ఏ కార్యక్రమాలుఅయినా నెరవేర్చుకోగలము. కాని ధనము చేకూర్చుకోకుండా అదిఎట్లా, యిదిఎట్లా అని అంటే ప్రయోజనములేదు. డబ్బు చేకూర్చుకొన్న తరు వాత, మనలో మనము ఎంతఅయినా అభినందించుకోవచ్చు. (nterruption)—

మేము ఎంతో తగ్గించటానికి ప్రయత్నించి నప్పటికీ గూడ, అవకాశము లేకుండా పోయింది. నిజముగా నాకుకూడ తెలుసును. కొంతవరకు కష్టము గానే ఉన్నది. ఎన్నో part 2 schemes దాదాపు మూడుకోట్ల రూపాయలకు వస్తే, మేము వాటికిగాను 30 లక్షలో 40 లక్షలో allot చేయటానికి వీలు కలిగింది. అంతకన్న ఎక్కువ allot చేయటానికి ఆమోదించలేక పోయినాము. అదికూడ inevitable and consequential items of expenditure కాబట్టి అంతవరకైనా ఆమోదించామే కాని అంతవరకయినా యివ్వటము ఎంతో కష్టమయింది. అందువల్ల యీ విషయాలు, యిందులోఉండే కష్టములు సభ్యులు కొంతవరకు ఆలోచించవలసి యున్నది. మనము నిజంగా ఈ ఆరుకోట్ల రూపాయల విషయములో, యీ small savings scheme కూడ సమీక్ష చేసుకోవలసి

ఉంటుంది. ఈస్కీము ఆంధ్రదేశములో చాలా వెనుకబడి యున్నది. మొన్ననే National Savings Commission వారు కూడా ఇక్కడకు వచ్చారు. నేను ఇక్కడ లేను. వారు ఇక్కడ ఉన్నవారితో సంప్రతించారు. ఆంధ్రదేశం ఈ small savings విషయం చాలా వెనుకబడియున్నది. Open market loans విషయంలో కూడా వెనుకబడి యున్నది. Capital formation లేకుంటే మనము ఏమి సాధించగలమో యోచించండి. Co-operative Sugar factories ఐదు తీసుకరావాలని వెంకట్రావుగారు అభిలషిస్తున్నారు. చాలా సంతోషం. ప్రజలలో ఉత్సాహం ఉన్నది. కాని ఎక్కడైనా వారు పనులు పూర్తి చేసుకుని, సకాలంలో ఈ factory లు వచ్చేటట్లు చూసుకుంటారా అంటే, దిన దినానికి వాళ్లు చేయగలరా ? అనే భయం నాకు ఏర్పడుతోంది. ఒక్క చుండూరే కాదు, ఒక హిందూపురమే కాదు, ఒక చిత్తూరే కాదు. ఏ చోటులో ఐనా, వారు దానికి కావలసిన మూలధనం సంపాదించుకుని Co-operative Sugar Factory వచ్చేటట్లు చూచుకుంటారా? లేదా? చూచుకోకపోతే మన ఆంధ్రదేశంయొక్క భవిష్యత్తు ఏమిటి? అనే అనుమానం కలుగుతోంది. కేవలం వాళ్లకే కాదు నష్టం వచ్చేది. ఒక foctory ఒకచోట పెట్టినప్పుడు అక్కడ రైతులు బాగుపడడమే కాకుండా, అది ఆంధ్రదేశం యొక్క బడ్జటు పరిస్థితే మెరుగుపరుస్తుంది. అందుచేత ఆ sugar factory లు రావలసిందే. అయితే మూలధనం వస్తుందో లేదో అని కూడా భయంగా యుంది. ఆ విషయంలో మనమందరం కూడా ప్రయత్నం చేస్తే, అన్ని పార్టీలవారూ కూడా ఎందుకు సహాయం చేయకూడదని నేననుకుంటున్నాను. మన సుందరయ్యగారు వారి పలుకుబడి, నైపుణ్యం అంతా కూడా వినియోగించి ఈ capital సమకూర్చడానికి ఎందుకు ప్రయత్నం చేయకూడదు ? ఈ బడ్జటులో ఇది లేదు అని చెప్పడం కంటె కొంత నిర్మాణాత్మకంగా దేశంలో ఎందుకు కృషి చేయకూడదు. ఒక school పెట్టించడానికో, ఒక కాలువ త్రవ్వించడానికో, capital formation విషయానికో లేక ఒక sugar factory పెట్టించడానికో సుందరయ్యగారు ఎందుకు ప్రయత్నం చేయకూడదో నా కర్థంకావడంలేదు.

SRI P. SUNDARAYYA :—ప్రయత్నంచేయడానికి నాకేమీ అభ్యంతరంలేదు. 20,30 ఏళ్లనుంచి చేస్తూనే ఉన్నాం కాని ప్రజలంతా ఉన్నవాళ్ల మీద పన్నులేమీ వెయ్యకుండా మా మీద వచ్చి పడుతున్నారేమిటని అడుగుతూ ఉంటే సమాధానం చెప్పలేకపోతున్నాం. ఆ సమాధానము కనుక మీరు చెబితే పనిచెయ్యడానికి నాకేమీ అభ్యంతరం లేదు.

THE HON. Dr. B. GOPALA REDDI :—మీరు ఉన్నవారు అంటే అటువంటివారు దేశంలో ఐదుమందికూడా లేరు. ఉన్నారని మీరనుకున్నే 5 మందైనా ఉంటారో ఉండరో. అదంతా వట్టి లొట్ట. పైకి డాంబికంగా కనబడుతూ ఉంటారు. కాని వాళ్లని అడిగితే తెలుస్తుంది. ఏ Imperial Bank లోనో వాళ్లకు ఎంత overdraft ఉందో? ఆ విషయం అంతా రహస్యంగా చెబుతూ ఉంటారు. మీరు ఊరికే వారి మీద పన్ను వెయ్యలేదని అనుకోవడం భ్రమ. అటువంటివారు నూటికి ఎంతమంది ఉన్నారో మీరు దీర్ఘంగా ఆలోచించండి. ఇంక భూసంస్కరణల విషయం చెప్పారు. నేను దాన్ని గురించి విపులంగా చెప్పదలుచుకోలేదు. ఎన్ని చేసినప్పటికీ కూడా, ఈ నాడు Planning Commission చెప్పినట్లు చేస్తేకూడా, పోయిన సంవత్సరం తీసిన లెక్కల ప్రకారం నాలుగు లక్షల ఎకరాలు మాత్రం వస్తుందేమో distribution కు. అది మీరు పొరపాటు లెక్క అనవచ్చుగాని, మాదగ్గర ఉన్న లెఖల ప్రకారం చెప్పుచున్నాను. పోయిన సంవత్సరం జరిగిన సర్వే వల్ల planning commission ceiling పెట్టినప్పటికీకూడా నాలుగు లక్షల ఎకరాలకన్న ఎక్కువ రాదు. ఈ సంవత్సరానికీ పై సంవత్సరానికి ఇంకా విభాగాలు అయిపోతూ ఉంటే ఇంకా తగ్గిపోతుంది. కాబట్టి దానివల్ల ఏదో దారిద్ర్యం అంతా పోతుంది. భూమి లేనివారికి భూమి పంచిపెడతాం, అందరూ కూడా సంతృప్తిపడతారు, అందరూ మనకు విప్లవజోహార్లు అర్పిస్తారని అనుకోవడం వట్టి భ్రమ. దానివల్ల జరిగేది ఏమీ లేదు. ఉన్నవారి దగ్గర నుంచి ఏదైనా కొంచెం లాగితే లాగవచ్చు. వాళ్లని ఏడిపిస్తే ఏడిపించవచ్చు. కాని దానివల్ల దేశంలో ఉన్నటువంటి కన్నీళ్ళను తుడిచివేస్తాం అనుకోవడం పొరబాటు. ఈ tenancy విషయంలో, land-lord and tenant కున్న relations చట్టబద్ధం చెయ్యడానికి మేము ప్రయత్నం చేస్తాం. మదరాసులో కూడా చేశారు అప్పుడు రాజగోపాలాచారి గారు ఒక ordinance జారీచేశారు. Tenants కూ, land-lords కూ ఎంతెంత proportion లో produce పంచాలనే విషయంలో కూడా తప్పకుండా ఏదైనా చేసి tenant ను evict చేయకుండా రక్షణ కల్పించడానికి మేము తప్పకుండా ప్రయత్నంచేస్తాం. ఆ విషయంలో ఏలాంటి జాగూ ఉండదని నేను assurance ఇస్తున్నాను.

III form వరకైనా ఉచిత విద్య ఉండాలనే విషయంలో ముఖ్యంగా చెంగల్రాయ నాయుడుగారు తదితరులు చాలా దినాలనుంచి కృషి చేస్తున్నారు. మదరాసులో చేసినారు. తిరువాన్కూరులో చేశారు. మన ఆంధ్ర దేశంలో ఎంత deficit వచ్చినా మీరు చెయ్యాలని అంటున్నారు ? ఐతే సులభంగా ఒక G.O తో

చేయవచ్చు కాని deficit 3 కోట్ల 50 లక్షలయిపోయిందనుకుంటే లాభంలేదు. మనం చేయవచ్చును. ఒక్క చెంగల్రాయ నాయుడుగారే కాదు. బిడ్డలు గల తల్లి దండ్రు లంతా జోహార్లర్పిస్తారు. నాకు తెలుసును. ఐతే ఈ deficit ఎక్కువ చేసుకోవడం కాకుండా ఇంకో విధంగా పై సంవత్సరంలో కొంచం నిదానంగా చూచుకుందాం. మొత్తం మీద దేశంలో ఉన్న ఉత్సాహాన్నిబట్టి చూస్తే అది ఏదో ఒక రకంగా సుందరయ్యగారు చెప్పిన పద్ధతిలోగాని, లేకుంటే ఇంకో పద్ధతిలోగాని, సాధ్యమైనంత త్వరలో చెయ్యడానికి ప్రభుత్వంవారు ప్రయత్నం చేస్తారు. సక్రమంగావస్తే 1950 జులై నాటికి అమలులోకి రావడానికి ప్రయత్నం చేస్తాం (Cheers) అంటే అది final గా, ఖరారుగా చెప్పామని అనుకోవద్దు. (నవ్వు) Assurances Committee వారు మేము పట్టుకుంటూ మనవద్దు. 1956 సంవత్సరం జులై నాటికి అది అమలులోకి రావడానికి ప్రయత్నం చేస్తాం. ఈ సంవత్సరం చాలా పన్నులు భరించారు. అందుకు మనల్ని మనం అభినందించుకోవలసియున్నది. 5,6 Taxation Measures మనం ప్యాసు చేశామంటే అదిచిన్న విషయంకాదు. ఇవి లేకపోతే ఏమై ఉండేది? ఈ సం॥రం కూడా మళ్లీ 5 కోట్లు deficit వచ్చి ఉండేది. దాని మీద మళ్లీ 20 లక్షలు రూపాయిలు వడ్డీయై ఉండేది. ఈ భార మంతా కూడా మన కొడుకుల మీద మన మనమళ్లమీద వేసి ఉండేవాళ్లం. వాళ్లు మనలను నిందించేవారు. కాబట్టి ఎన్ని చెప్పినప్పటికీ కూడా ఇది లేదు, అది లేదనే దానికన్న revenue deficit ఎంత శీఘ్రంగా మనం తగ్గించుకుంటే అంత మనకు మంచిది. మనం హైదరాబాదుకు పోయినప్పుడు, మనల్ని వాళ్లు కొంచెం గౌరవంగా చూడాలంటే "వాళ్ల దగ్గరకు వెళ్లి నప్పుడు మాకు deficit ఏదీ లేదురా నాయనా, మేము deficit లేకుండా మీదగ్గరకు వచ్చాం. అంటే గౌరవంగా ఉంటుంది. కాని మనం ఏ రంగారెడ్డిగారినో, చెన్నారెడ్డిగారినో ఏ reserve bank నో, అడిగి మాకు 3 కోట్ల రూపాయిలు అప్పిప్పించండంటే, వారు మనల్ని "ఇంతేనా ఈ చుట్టాలు, మనల్ని మ్రింగడానికివచ్చిన చుట్టాలు" అనుకుంటారు. ఎవరూ కూడా నేల విడిచి సాము చేస్తే ప్రయోజనంలేదు. అవి లేవు, ఇవి లేవు అనే సంగతి నాకు తెలుసును పది సంవత్సరాలలో కొంత ప్రగతి వచ్చింది. ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఇంకా కొంత progress రాబోతూ ఉంది. ఈ లోపున మనం ఆర్థికంగా సరియైన వ్యవస్థ సృష్టించుకుని, మనకు రావలసిన రాబడంతా వచ్చేటట్లుగా చేసుకున్నప్పుడు మనకు సంతోషంగా యుంటుంది. కొంత మంది పన్నులు వేయ లేదని చాలా అభినందిస్తున్నారు. అది అంత నిజమైనమాట కాదు. ఈనాడు మన పట్టాభి రామారావుగారి అధ్వర్యం క్రింద Taxation Enquiry Committeeవారు

శిఫార్సులు చేయబోతున్నారు. Tax evasion లేకుండా చెయ్యడానికి, ఇంకా రాబడి ఎక్కువ చెయ్యడానికివారు సమాలోచనలు జరిపి, చురుగ్గా పని చేస్తున్నందులకు, ఆ కమిటీలో ఉన్న వారందరకూ అభినందనలు తెలుపుతున్నాను. Sales tax విషయంలో ఎంత న్యాయంగా రావడానికి వీలుంటుంది. అని విచారించి శిఫార్సు చేయబోతున్నారు. మన మంత్రి వెంకట్రాజు గారు 7 కోట్లు, 9 కోట్లు వస్తుందంటారు కాని అది వాస్తవం కాదు. ఒక కోటి రూపాయిలువస్తే కూడా సంతోషమే. వారందరూ చేస్తున్న కృషికి చాలా ధన్య వాదాలు. అది త్వరలో మీరు మీ కావలసిన సమాచారం పంపించండి గవర్నమెంటు ఆ విషయం పరిశీలనచేసి చర్య తీసుకుంటాం. అట్లా చర్య తీసుకున్నప్పుడు మీరందరూ కూడా ఏలాంటి విసుగుదల లేకుండా ఆ proposals ను ఆహ్వానిస్తారని ఆశిస్తున్నాను.

Standardization of Land Revenue ని గురించి, taxation enquiry committee వారు చెప్పారు. అది కూడా మనం చేయవలసియుంటుంది. ఈనాడు ఒక జిల్లాకు, ఇంకొక జిల్లాకు కొంత వ్యత్యాసం ఉంది. అన్యాయమైనటువంటి Burden కొన్ని జిల్లాలమీద ఉన్నది. క్రొత్తగా Settlement యైనటువంటి వాటిమీద ఎక్కువ భారం పడుతోంది. పురాతనంగా settlement యైనటువంటి జిల్లాలమీద తక్కువ భారం ఉన్నది. ఈ In equities తీసివేసి అవి సమానం చేయడం న్యాయం. సమానం చేసినతరువాత ఒక Graded surcharge వేసుకుంటే న్యాయంకాని ఇప్పుడు Surcharge వేయడం inequities మీద Surcharge అవుతోంది. ఈ విషయం ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. మీరు చెప్పిన విషయాలకు నాకు విసుగుదలకాని, ఆగ్రహంకానిలేదు. ఏ జిల్లాకు ఏమి కావలసియుంటుందో మీరు చెప్పినందులకు చాలా సంతోషం. నేను చెప్పిన విషయాలు కాస్తయినా మనస్సులో పెట్టుకోండి. ఈ Deficit అనేదాన్ని మీరు తృణీకరించి ప్రయోజనంలేదు. దానికంతకూ మనం వడ్డీ ఇచ్చుకోవలసియుంటుంది. ఇచ్చేవారికికూడా విసుగుదలగా ఉంటుందని వారు ఇవ్వలేకుండా పోతున్నారని. ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని మనం తెలుసుకుని మనశక్తిని పెంపొందించుకోడానికి మనం చూడాలి అప్పుడందరకూ సంతోషంగా ఉంటుంది. అప్పుడు విశాలాంధ్ర వచ్చినందులకు మనకు ఆనందంగా ఉంటుంది. లేకపోతే మనకు చాలా కష్టమవుతుంది. మీరు ఈవేళ కొంచం ఉద్రేకంగా చెప్పారంటే ఆ విషయాలు నాకు తెలుసును. మేము ఏమీ చేయలేకపోయామంటే మాకు హృదయం లేకకాదు. కనికరంలేకకాదు. ప్రజలు పడుతూయున్న కష్టాలు చూచి సంతోషిస్తున్నారనే భావం ఎవరికీ ఉండనక్కరలేదు. దానికి తగినశక్తి మనదగ్గర లేకుండాఉంది. ఈ శక్తిని పెంపొందించుకోవలసిన అవసరం ఎంతైనాఉంది. ఆ విషయాలు గౌరవ

నీయులైన సభ్యులు అందరూ గమనిస్తారని ఆశిస్తూ మరల ఈనాడు అనేక విషయాలు మాట్లాడిన సభ్యులందరకూ నా హృదయపూర్వక ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

SRI S. VEMAYYA :—Agricultutral debt relief act ఎప్పుడు అమలులోకి తీసుకువస్తారండి.

THE HON. DR. B. GOPALA REDDI :—అదికూడా ఎక్కువ గ్రామాలకు extend చేయాలని ప్రయత్నం చేస్తున్నాం, లచ్చన్నగారు ఆ విషయంలో ఇటీవల ఒక Conference కూడా పెట్టిఉన్నారు. ఆ విషయాలు వారు ఆలోచిస్తున్నారు. గవర్నమెంటు ఆలోచిస్తున్నారు.

SRI R. B. RAMAKRISHNA RAJU :—Deficit ఎంతుంటే అంత పెంచమని నేనుచెప్పినానని మంత్రిగారు చెప్పారు. అదికాదు నా ఉద్దేశ్యం. ఏదైనా 10 రూపాయిలు కావాలంటే చందా అడిగితే ఇవ్వరు. ఒక dance పెడితే ఇస్తారు. ఆ ప్రకారం budget లో ఒక dance చూపిస్తే, మేము పోయి డబ్బు సంపాదించుటకు సౌకర్యంగా ఉంటుంది. ఆ ప్రకారం ఒక dance పెట్టమని అడుగుతున్నాం.

THE HON. DR. B. GOPALA REDDI:—ప్రగడ కోటయ్యగారు చెప్పారు. National welfare lottery పెట్టమని మన Madras ప్రభుత్వం 1937 నుంచి raffles పెట్టడంలేదు. Orissa ప్రభుత్వం హైదరాబాదు ప్రభుత్వం చేస్తున్నారు. మనం ఇంతవరకూ వాటిని encourage చేయలేదు. అప్పుడు ప్రతి వారూ మా స్కూలుకో మా ఆసుపత్రికీ మేము ఒక Raffle పెట్టుకుంటాం, Ticket లు అమ్ముకుంటాం అంటారు. ఇది gambling ను ప్రోత్సహించడం అవుతుంది.

Mr. SPEAKER :—The House will now adjourn and meet at 9 a.m. on Monday, the 12th March, 1956.

(The House then adjourned.)

(*Vide answer to Legislative Assembly Question No.* 406 *by Sri S. Vemayya, M.L.A. Page No.* 8 *supra.*)

The following members constitute the Board of Secondary Education and will hold office for a period of three years with effect from 1—7—1954.

I. Ex-Officio Members.

1. The Director of Public Instruction, Andhra State (Chairman).
2. The Deputy Director of Public Instruction (Secondary Education).
3. The Principal, Government Training College, Rajahmundry.

II. University Representatives.

4. Sri G. Ranga Rao Naidu, B.A., L.T., Deputy Director of Public Instruction (Personal).
5. Sri M. Narasimha Rao, M.A., L.T., Headmaster, Board High School, ~~Gannavaram (Krishna~~ District).
6. Dr. A. L. Narayana, M.A., D.Sc., F.I.P., Principal, Maharajah's College, Vizianagaram.
7. Sri V. Subba Rao, B.A., (Hons.), Principal, Hindu College, Guntur.
8. Sri P. Narasimha Rao B.A., L.T., Headmaster, M.S.N. Charities High School, Satyalingavaram, Jagannaikpur, Kakinada (East Godavari District).
9. Sri M. Maram Reddy, B.A., B.Ed., Headmaster, S. V. High School, Tirupathi.

III. Nominated Members.

Teachers—

10. Sri P. V. Ravi Varma, B.A., B.Ed., Headmaster and Correspondent, A. B. M. High School, Ongole (Guntur District).

11. Sri M. Subbarayudu, B.A., B.Ed., Headmaster, Board High School. Kothapeta, East Godavari District.

12. Sri M. C. Seshachalam, B.A., L.T., Headmaster, Board High School, Chittoor.

Technical Education—

13. Sri T. Suryaprakasam, M.A., L.T., Headmaster, Hindu College High School, Guntur.

14. Sri K. Pullayya, B.A., B.Ed., Headmaster, Board High School, Tanuku (West Godavari District).

Departmental Officers—

15. Srimathi S. Komalavalli Amma, B.A., L.T., Superintendent, Lady Ampthil Government Secondary and Training School for Women, Masulipatam.

Other interests—

16. Sri D. Appa Rao, B.A., L.T., Headmaster, Government Labour High School, Masulipatam (Harijan).